మనం

/manamnews
www.manamnews.com

జనం కోసం అక్షర యజ్ఞం..

తిరుపతి
గురువారం
31-08-2023
వెల. రూ.5
• సంపుటి : 7 • సంచిక : 237
పేజీలు : 8

AMARAVATHI | TIRUPATI | KURNOOL | ELURU | VISHAKAPATNAM | ANANTHAPURAM | KADAPA | HYDERABAD | KARIMNAGAR | NIZAMABAD | NALGONDA | MAHABUBNAGAR | WARANGAL | KHAMMAM

శ్రావణ మాసం, గురువారం, తిథి : పౌర్ణమి ఉ.07.05 వరకు, నక్షత్రం: శతభిష, సా: 05.45 వరకు, వర్జ్యం: సా.11.24-12.48 వరకు, దుర్ముహూర్తం: ఉ.10.13-11.02 వరకు, రాహుకాలం: మ.01.49-03.21 వరకు

టీడీపీని గెలిపించండి..

మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తాం

మీ భవిష్యత్‌కు నాది గ్యారెంటీ

దసరా రోజు టిడిపి మేనిఫెస్టో విడుదల

ఆడబిడ్డలు కష్టపడొద్దని ప్రతి ఇంటికి గ్యాస్ ఇచ్చాం

మూడు కాదు.. ఉచితంగా 4 గ్యాస్ సిలిండర్లు..!

మహిళలను శక్తిమంతులుగా చేస్తా

అండగా టిడిపి ఆత్మగౌరవం.. నా ఆత్మ విశ్వాసం

ఆడబిడ్డ నిధితో మహిళలను ఆదుకుంటాం

మహాశక్తి-రక్షాబంధన్ ఉత్సవాల్లో చంద్రబాబు వెల్లడి

తెలుగు మహిళలను ప్రపంచంలోనే శక్తివంతమైన మహిళగా తీర్చిదిద్దుతాం.. బంధాలు భారతీయ సంస్కృతికున్న ప్రత్యేకత.. విదేశాల్లో కూడా భారతీయ సంస్కృతిని మెచ్చుకుంటున్నారు.. మహిళల అభివృద్ధి కోసం దూరదృష్టితో ఆలోచన చేసి టీడీపీ ఎన్నో కార్యక్రమాలు.. సంస్థలు స్థాపించింది.. మహిళలకు ఎన్టీఆర్ ఆస్తి హక్కు కల్పించారు. పద్మావతి మహిళ కళాశాలను నెలకొల్పింది టీడీపీనే.. బాలికా సంవృద్ధి సంరక్షణా పథకం నేనే ప్రారంభించాను.. చట్ట సభల్లో 33 శాతం రిజర్వేషన్ల కోసం కృషి చేస్తాం.. - చంద్రబాబు

అమరావతి, ఆగస్టు 30 (మనం న్యూస్):

తెలుగుదేశం పార్టీ మేనిఫెస్టోను మహిళల సమక్షంలో విడుదల చేస్తామని టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు ప్రకటించారు. బుధవారం మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో రాఖీ పౌర్ణమి వేడుకలు నిర్వహించారు. టీడీపీ మహిళా నేతలు వంగలపూడి అనిత, పీతల సుజాత తదితరులు చంద్రబాబుకు రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడారు. మహిళా సంక్షేమం కోసం తెలుగుదేశం పార్టీ అనేక కార్యక్రమాలు చేపట్టిందని వివరించారు. మేనిఫెస్టోలో నూ మహిళాభ్యున్నతికే పెద్ద ఎత్తున పథకాలు పెడతామని తెలిపారు. ఆడబిడ్డ పేరతో పెళ్లి కానుక ..మిగతా 2లో

ప్రధానికి రాఖీ కట్టిన చిన్నారులు..!

న్యూఢిల్లీ, ఆగస్టు 30 : అన్నాచెల్లెళ్ల ఆత్మీయానుబంధానికి ప్రతీకగా నిలిచే రాఖీ పండుగ దేశవ్యాప్తంగా ఆనందోత్సాహాలతో జరుగుతోంది. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ కూడా ఈ పండుగను హర్షాతిరేకాలతో జరుపుకున్నారు. ఈ పండుగ సందర్భంగా దేశ ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఆయనకు ఢిల్లీ పాఠశాల విద్యార్థినులు రాఖీలు కట్టారు. కొందరు బాలికలు ఆయన బొమ్మతో తయారు చేసిన రాఖీలను ఆయన చేతికి కట్టారు. మోదీ ఢిల్లీలోని ఓ పాఠశాల విద్యార్థినీ, విద్యార్థులతో కలుపుగోలుగా మాట్లాడారు. విద్యార్థినులు ఆయనకు రాఖీలు కట్టారు. కొందరు మోదీ ఫొటోతో తయారు చేసిన రాఖీలను ఆయనకు కట్టారు. ఆ పాఠశాల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, బాలబాలికలతో కలిసి ఆయన ఫొటో దిగారు. రాఖీ పండుగ సందర్భంగా జమ్మూకశ్మీరు బాలికలు భారత సైనికులకు రాఖీలు కట్టారు. ఓ విద్యార్థిని మాట్లాడుతూ, సైనికులు తమను కాపాడుతున్నారని, అందుకే ఓ తోబుట్టువుగా వారి సేవలను గుర్తించడం మన బాధ్యత అని చెప్పింది. వారికి కట్టిన రాఖీలు వారిని కాపాడతాయనే విశ్వాసం ఉందని తెలిపింది. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము రాఖీ పండుగ సందర్భంగా దేశ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ప్రేమ, ఆత్మీయత, నమ్మకాలకు సంబంధించిన ఈ పండుగ సమాజంలో సామరస్యాన్ని, మహిళలపట్ల గౌరవాన్ని పెంపొందిస్తుందని తెలిపారు.

రాష్ట్రానికి రక్షణ జగనన్న

రాష్ట్రవ్యాప్తంగా స్కూళ్లలో మానవహారం

సీఎం జగన్‌పై సోదర ప్రేమ వ్యక్తం చేసిన విద్యార్థినులు

వివరాలు.. 2లో

ప్రతి అక్క, చెల్లెమ్మలకు రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు

మీరు నాపై చూపుతున్న ప్రేమాభిమానాలకు సదా కృతజ్ఞుతుడిని : సీఎం జగన్

వచ్చే నెల 9 నుంచి జి20 సదస్సు

ఢిల్లీలో భారీగా కట్టుదిట్టమైన భద్రత

అతిథులు బసచేసే హోటళ్ల వద్ద ప్రత్యేక రక్షణ

సదస్సు కోసం సర్వాంగ సుందరంగా దేశరాజధాని

వివరాలు.. 2లో

టీడీపీ ఇసుక సత్యాగ్రహం

దేవినేని ఉమా సహా పలువురు ముఖ్య నేతల అరెస్ట్

టీడీపీ ముఖ్యనేతలను గృహనిర్బంధం చేసిన పోలీసులు

ముందస్తు అరెస్టులు.. నోటీసులు

వైసీపీ నేతలు తాడేపల్లి ప్యాలెస్‌కు కప్పం కట్టారు: దేవినేని

అమరావతి, ఆగస్టు 30 (మనం న్యూస్): వైసీపీ నేతల అక్రమ ఇసుక తవ్వకాలు, రవాణాను నిరసిస్తూ రాష్ట్రవ్యాప్తంగా టీడీపీ శ్రేణులు చేపట్టిన 'ఇసుక సత్యాగ్రహం' మూడో రోజుకు చేరింది. రాష్ట్రవ్యాప్తంగా పలు ప్రాంతాల్లో టీడీపీ ముఖ్యనేతలను పోలీసులు గృహనిర్బంధం చేశారు. నిరసన తెలుపుతున్న మరికొందరు నేతలను అరెస్ట్ చేసి పోలీస్‌స్టేషన్లకు తరలించారు. ఎన్టీఆర్ జిల్లా గొల్లపూడిలో మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావును పోలీసులు అరెస్టు చేశారు. ఇబ్రహీంపట్నంలోని డైరెక్టర్ ఆఫ్ మైన్స్ అండ్ జియాలజీ ప్రధాన కార్యాలయాన్ని(డీఎంజీ) ముట్టడికి టీడీపీ పిలుపునిచ్చింది. దీనిలో భాగంగా వైసీపీ ఇసుక దోపిడీ గురించి టీడీపీ సేకరించిన ఆధారాలను డీఎంజీ డైరెక్టర్‌కు సమర్పించి, వాటిపై తగిన చర్యలు తీసుకోవాలని వినతి పత్రం అందజేయాలని నిర్ణయించారు. ఈ క్రమంలో నిరసన కార్యక్రమానికి వెళ్లేందుకు యత్నించిన దేవినేని ఉమ, టీడీపీ నేతలను పోలీసులు అడ్డుకున్నారు. ఆయన్ను హౌస్ అరెస్ట్ చేయడంతో గొల్లపూడిలోని ఇంటి వద్దే దేవినేని నిరసన తెలిపారు. అనంతరం పోలీసులు ఆయన్ను అరెస్టు చేసి పీఎస్‌కు తరలించారు.

ఈ సందర్భంగా దేవినేని ఉమా మాట్లాడుతూ.. ఆనాడు బ్రిటిష్ పాలనలో గాంధీజీ ఉప్పు సత్యాగ్రహం చేస్తే ఈరోజు జగన్మోహన్ రెడ్డి రాక్షస పాలనలో టీడీపీ ఇసుక సత్యాగ్రహం చేయాల్సిన పరిస్థితి ..మిగతా 2లో

కౌలు రైతులకు రైతు భరోసా

కౌలు రైతులకు కౌలు కార్డులు..

కౌలు రైతులకు నూరు శాతం పంట రుణాలు

నిధులు జమ చేయనున్న సీఎం జగన్

అర్హులైన రైతుల ఖాతాల్లోకి నేరుగా నగదును జమ

ప్రతి కౌలు రైతుకు రుణంతోపాటు ప్రభుత్వ సంక్షేమ ఫలాలు

ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి

అమరావతి, ఆగస్టు 30 (మనం న్యూస్): ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి నేడు కౌలు రైతులకు రైతు భరోసా అందించనున్నారు. ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయం నుంచి సీఎం జగన్ బటన్ నొక్కి నగదు జమ చేయనున్నారు. వివరాల ప్రకారం.. సీఎం జగన్ కౌలు రైతులకు రైతు భరోసా అందించనున్నారు. అర్హులైన రైతుల ఖాతాల్లో నేరుగా నగదును సీఎం జగన్ జమ చేయనున్నారు. కౌలు రైతులతో పాటుగా దేవాదాయ భూమి సాగుదారులకు కూడా సాయం అందనుంది. క్యాంపు కార్యాలయంలో సీఎం జగన్ బటన్ నొక్కి రైతుల ఖాతాల్లో నగదు జమ చేయనున్నారు. ఇదిలా ఉండగా.. కౌలు రైతులకు పెద్దఎత్తున కౌలు కార్డులు జారీ చేసే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక సీసీఆర్సీ (క్రాప్ కల్టివేషన్ రైట్స్ కార్డ్స్) మేళాలు ..మిగతా 2లో



స్మైల్ ప్లీజ్..

ల్యాండర్‌ను క్లిక్‌మనిపించిన రోవర్

ఆదిత్య ప్రయోగం కోసం భారీగా సన్నాహాలు

జాబిల్లిపై దిగిన ల్యాండర్, రోవర్ తమ పనిలో నిమగ్నమయ్యాయి. మధ్యలో కాస్త విశ్రాంతి తీసుకున్నట్టున్నాయి..!

2

సెప్టెంబర్ 18 నుంచి శ్రీవారి బ్రహ్మోత్సవాలు

తిరుమల బ్రహ్మోత్సవాల బుక్ లెట్లను ఆవిష్కరించిన టీటీడీ చైర్మన్, ఈవో

బ్రహ్మోత్సవాల సమయంలో వీఐపీ దర్శనం రద్దు

సామాన్య భక్తులకు పెద్దపీట వేస్తాం

సెప్టెంబరు 22న శ్రీవారికి గరుడసేవ

బ్రహ్మోత్సవాలకు భక్తుల సంఖ్య పెరిగే అవకాశం

టీటీడీ ఛైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి

వివరాలు.. 4లో

అలాంటి ఉద్యమం చేసే

పరిస్థితి రానివ్వొద్దు

రేపు చలో విజయవాడ

ఉపాధ్యాయ సంఘాలకు మా మద్దతు ఉంటుంది

యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు వెంకటేశ్వర్లు

ప్రభుత్వంపై పోరాటమేగానీ.. ఉద్యోగ సంఘాలతో కాదు

మమ్మల్ని మభ్యపెట్టాలని చూస్తే సహించం

ఉపాధ్యాయ సంఘాల హెచ్చరిక

వివరాలు.. 2లో

ఒంటరి ఏనుగు

బీభత్సం

పొలంలో పనిచేస్తున్న దంపతులను తొక్కుతూ దాడి చేసిన గున్న

దంపతులు మృతి.. యువకుడికి తీవ్ర గాయాలు

ఏనుగు దాడి మృతులకు పరిహారంపై డీఎఫ్ఓ ప్రకటన

ఒక్కొక్కరికి రూ.5 లక్షల పరిహారం

గాయపడ్డ వారికి వైద్య ఖర్చులు

చిత్తూరు డీఎఫ్ఓ

వివరాలు.. 4లో

మంచిమాట

పరువు నలుగురిలో వుండాలి, కష్టం గడప లోపల ఉండాలి, దుఃఖం మనసులో ఉండాలి. చిరునవ్వు పెదవులపై ఉండాలి.

శుభోదయం

మీ భవిష్యత్‌కు నాదీ గ్యారెంటీ

(మొదటిపేజీ తరువాయి)

ఇచ్చింది తెలుగుదేశం పార్టీనేనని చంద్రబాబు గుర్తు చేశారు. ఆనాడు ఆడబిడ్డలు కష్టపడకూడదనే దీపం పథకం కింద సిలిండర్లు ఇచ్చామన్నారు. ఆడబిడ్డల భవిష్యత్‌కు మహాశక్తి పథకం తోడ్పుతుందన్నా రు. మహిళలను ఆర్థికంగా స్థిరపరిచేందుకు టీడీపీ అన్ని వేళలా కృషి చేస్తుందని స్పష్టం చేశారు. మహిళలను శక్తిమంతులుగా తయారు చేయడమే టీడీపీ లక్ష్యం. ఆత్మగౌరవం ఇస్తే నేను ఆత్మవిశ్వాసం ఇచ్చాను. టీడీపీ గెలుస్తుందని సంకల్పం చేసుకుని ప్రయత్నించండి. మీ భవిష్యత్ గారంటీ నాది. భవిష్యత్‌లో టీడీపీ కరెంట్ చార్జీలు పెంచదని స్పష్టం చేశారు. అధికారంలోకి వచ్చిన వెంటనే మేనిఫెస్టోలో హామీల అమలు చేస్తామన్నారు. టీడీపీ అధికారంలోకి రాగానే తల్లికి వందనం పేరుతో పిల్లలందరి చదువుకు ఆర్థిక చేస్తాం. ఇంట్లో ఎంత మంది పిల్లలు ఉంటే అందరికీ ఏటా రూ.15వేలు ఇస్తామని చంద్రబాబు తెలిపారు. మహిళల కోసం మహాశక్తి కార్యక్రమం ప్రకటించామన్నారు. పేద కుటుంబాలకు ఏటా 3 గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తామని.. అవసరమైతే మరో సిలిండర్ కూడా ఉచితంగా ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. పీ4 పేరుతో ప్రత్యేక కార్యక్రమం తీసుకొస్తాం. ప్రభుత్వం, ప్రైవేటు, ప్రజల భాగస్వామ్యం తో అన్నీ చేయవచ్చన్నారు. ప్రస్తుత విధానాల వల్ల ధనికుడు మరింత ధనికుడు అవుతున్నా డని.. పేదవాడు మరింత పేదవానిగా మిగిలిపోతున్నారని అన్నారు. పేదవారికి అండగా ఉండేందుకు అనేక కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. మహిళలను శక్తిమంతులుగా తయారు చేయడమే టీడీపీ లక్ష్యం అని చంద్రబాబు ప్రకటించారు. టిడిపి ఆత్మగౌరవం ఇస్తే నేను ఆత్మవిశ్వాసం ఇచ్చానని అన్నారు. టీడీపీ గెలుస్తుందని సంకల్పం చేసుకుని ప్రయత్నించండని మహిళా నేతలకు సూచించారు. మీ భవిష్యత్ గారంటీ నాది. భవిష్యత్‌లో టీడీపీ కరెంట్ చార్జీలు పెంచదు. తల్లికి వందనం పేరుతో పిల్లల చదువుకు ఆర్థికసాయం చేస్తామన్నారు. విజయదశమి రోజున మహిళల సమక్షంలో తెలుగు దేశం పార్టీ పూర్తిస్థాయి మేనిఫెస్టో విడుదల చేస్తామని ప్రకటించారు. మహిళలకు టీడీపీ హయాంలో చేపట్టిన కార్యక్రమాలను చంద్రబాబు వివరించారు. మహాశక్తి కార్యక్రమాన్ని వివరించారు. మహిళలకు మూడు గాస్ సిలెండర్‌లు గాకుండా అవసరమైతే మరో సిలెండర్ ఉచితంగా ఇస్తామని కూడా ప్రకటించారు. కార్యక్రమంలో తెలుగుమహిళ రాష్ట్ర అధ్యక్షురాలు వంగలపూడి అనిత మాట్లాడుతూ ఏపీ సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిపై విమర్శలు గుప్పించారు. మహిళా శక్తి, చైతన్యం, ఆర్థికాభివృద్ధితో పాటు, మహిళల ఉనికి, రక్షణ.. వారి గౌరవ మర్యాదల కోసం పాటుపడే ఏకైక వ్యక్తి చంద్రబాబునాయుడు. జగన్ రెడ్డి దుర్మార్గపు పాలనకు సర్వం కోల్పోయిన మహిళలకు నేనున్నానని భరోసా కల్పించిన మా నాయకుడికి రక్షాబంధన్ శుభాకాంక్షలు. తెలుగుమహిళల భద్రత, భరోసా కల్పిస్తూ, వారి భవిష్యత్‌కు నాది గ్యారెంటీ అంటున్న ఏకైక నాయకుడు చంద్రబాబే. ఎవరెన్ని అన్నా.. ఎన్ని అవమానాలు.. అడ్డంకులు ఎదురైనా చంద్రబాబు ఎప్పటికీ మహిళా పక్షపాతే. చంద్రబాబుని ముఖ్యమంత్రిని చేయడంకోసం ప్రతి మహిళ తన వంతు కర్తవ్యం నిర్వహించాలి. చంద్రబాబుకి విద్యాదీవెన ఇవ్వడానికి జగన్ రెడ్డి ఆస్తులు సరిపోవని తెలుసుకోండి. జగన్ రెడ్డితో ముందు ప్రైవేట్ డిగ్రీ కట్టించాక, చంద్రబాబు గురించి మాట్లాడితే మంచిదని వైసీపీ మహిళా నేతలకు సూచిస్తున్నాం. కన్న తల్లిని, సొంత చెల్లిని కాపాడలేని వ్యక్తి మనలాంటి వారికి న్యాయం చేస్తాడనుకోవడం మూర్ఖత్వమే. ఆడబిడ్డలు బోరున ఏడుస్తున్నా, వారి తాళి బొట్లు తెగుతున్నా, వారి

మానప్రాణాలు బలైపోతున్నా జగన్ రెడ్డికి కల్తీ మద్యం, గంజాయి, మాదకద్రవ్యాల అమ్మకాలే ముఖ్యమయ్యాయి. రక్షా బంధన్ సాక్షిగా జగన్ రెడ్డి పతనానికి తెలుగుమహిళలు నాంది పలకాలి. జగన్ పని అయిపోయింది. 2047 విజన్ ద్వారా తన ఆలోచనలు, దూరదృష్టితో చంద్రబాబు మన పిల్లలు, వారి భవిష్యత్‌కు కూడా భరోసా, భద్రత కల్పిస్తారని చెప్పగానికి గర్వపడుతున్నానని అనిత అన్నారు.

టిడిపి మారణాయుధాలతో దాడి దారుణం: చంద్రబాబు

పల్నాడు జిల్లా వెల్దుర్తి మండలం గొట్టిపాళ్ల గ్రామంలో టీడీపీ కార్యకర్తలపై విచక్షణారహితంగా, మారుణాయుధాలతో జరిగిన దాడిని టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు ఖండించారు. ప్రస్తుతం మాచర్ల ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితుల ఆరోగ్య పరిస్థితిపై జిల్లా నేతలను అడిగి సమాచారం తెలుసుకున్నారు. దాడుల్లో గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందేలా చూడాలని పార్టీ నేతలకు చంద్రబాబు సూచించారు. గ్రామంలో వైసీపీ గూండాలు ఇళ్లపై పడి గంటల తరబడి మారణహోమం సృష్టిస్తుంటే నివారించలేక పోవడం పోలీసుల వైఫల్యం కాదా అని బాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్లలెల్లో హింసా రాజకీయాలు చేస్తున్న వైసీపీ నేతలకు పోలీసుల మద్దతే ఈ తరహా ఘటనలకు కారణం అని చంద్రబాబు నాయుడు ఆరోపించారు.

వచ్చే నెల 9 నుంచి జి20 సదస్సు

న్యూఢిల్లీ, ఆగస్టు 30 : జి20 సదస్సు సందర్భంగా ఢిల్లీలో భారీ భద్రతా ఏర్పాట్లు చేపట్టారు. ఇప్పటి నఉంచే తనిఖీలు ముమ్మరం చేస్తున్నారు. అపరిచితులను గుర్తించే పనిలో పడ్డారు. అలాగే సదస్సుకు విదేశీ ప్రముఖులు రానుండడంతో వారికి కేటాయించిన హోటళ్ల వద్ద కూడా భద్రత పెంచారు. విదేశీ అతిథుల రక్షణ బాధ్యతలను సెంట్రల్ పారామిలటరీ, ఎన్ఎస్‌జీ కమాండో, ఢిల్లీ పోలీస్ బృందాలు చూసుకొంటు న్నాయి. వీటిల్లో ఒక్కో బృందానికి ప్రత్యేక బాధ్యతలను అప్పగించారు. అలాగే అమెరికా అధ్యక్షుడు బైడన్ రానుండటంతో ఆ దేశానికి చెందిన సీక్రెట్ సర్వీస్ బృందాలు కూడా మూడు రోజుల ముందు నుంచే ఏర్పాట్లు చేయనున్నాయి. ఇప్పటికే హౌంశాఖ జి20 సదస్సు భద్రతపై పలు సమీక్షా సమావేశాలు నిర్వహించింది. అతిథుల రక్షణ బాధ్యతలను చూసుకోవడంపై సీఆర్‌పీఎఫ్‌లోని 1,000 మంది సిబ్బందికి ఇప్పటికే శిక్షణ ఇచ్చారు. మరోవైపు రాజధాని ఢిల్లీ నగరం సర్వాంగ సుందరంగా ముస్తాబు అయ్యింది. సెప్టెంబర్ 9వ తేదీ నుంచి రెండు రోజులపాటు దేశరాజధాని ఢిల్లీలో జరగనున్న జీ 20 శిఖరాగ్ర సమావేశంలో పాల్గొనే అతిథుల కోసం అధికారులు భారీగా ఏర్పాట్లు చేస్తున్నారు. ఇప్పటికే దేశరాజ, దాని ప్రాంతం పరిధిలోని దాదాపు 30 హోటళ్లను వీరి ఆతిథ్యం కోసం బుక్ చేశారు. ఢిల్లీలోని ఐటీసీ మౌర్యా, తాజ్ మాన్‌సింగ్, తాజ్ ప్యాలెస్, హౌటల్ ఒబెరారు, హౌటల్ లలిత్, ది లోధీ, మెరిడీయన్, హయత్ రీజెన్సీ, షంగ్రి లా, లీలా ప్యాలెస్, హౌటల్ అశోక, ఎరోస్ హౌటల్, ది సూర్యా, రాడిసన్ బ్లూ ఎలాజా, జేడబ్ల్యూ మారియట్, ది లీలా యాంబియన్స్ కన్వెన్షన్, ది ఇంపీరియల్ తదితర హౌటళ్లు ఉన్నాయి. ఇక ఎన్‌సీఆర్ పరిధిలోని వివంత, ఐటీసీ గ్రాండ్, తాజ్ సిటీ సెంటర్ హయత్ రీజెన్సీ (గురుగ్రామ్) ది ఒబెరారు తదితర హౌటళ్లున్నాయి. ప్రభుత్వ అధికారుల సమాచారం ప్రకారం ఐటీసీ మౌర్యాలో అమెరికా అధ్యక్షుడు జోబైడెన్ బస చేయనున్నారు. ఇక్కడ అన్ని ఎలోర్లు అమెరికా సీక్రెట్ సర్వీస్ కమాండోల ఆధీనంలోకి వెళ్లనున్నాయి. ఈ హౌటల్ 14 వ అంతస్తులో బైడెన్ బస చేసే గది ఉంది. ఆ ఎలోర్ చేరడానికి ప్రత్యేకంగా లిఫ్ట్ కూడా ఏర్పాటు చేస్తున్నారు. మొత్తం ఈ హౌటల్లో 400 గదులను అతిథుల కోసం బుక్ చేశారు. ఇక హౌటల్ షంగ్రిలాలో బ్రిటన్ ప్రధాని రిషి సునాక్, క్లారిజడెస్‌లో ఫ్రాన్స్ అధ్యక్షుడు మేక్రాన్, ఇంపీరియల్ హౌటల్‌లో ఆస్ట్రేలియా ప్రధాని ఆంటోనీ అల్బనీస్ ఆతిథ్యం స్వీకరించనున్నారు. చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ సదస్సుకు హాజరైతే తాజ్ ప్యాలెస్‌లో ఆయనకు విడిది ఏర్పాటు చేశారు. ఇదే హౌటల్‌లో బ్రెజిల్ నుంచి వచ్చే అతిథులు కూడా ఉంటారు. ఒబెరాయ్ హౌటల్లో తుర్కియే దౌత్య బృందాలు బసచేయనున్నాయి. మారిషస్, నెదర్లాండ్స్, నైజీరియా, స్పెయిన్ బృందాలు లా మెరీడియన్ హౌటల్‌లో ఉండనున్నాయి. ఇప్పటికే యూకే, అమెరికా, చైనా నుంచి లైజనింగ్ బృందాల భారత్‌కు చేరుకొన్నాయి.

ల్యాండర్‌ను క్లిక్‌మనిపించిన రోవర్

బెంగళూరు, ఆగస్టు 30 : సూర్యుడి అధ్యయనం కోసం చేపట్టే ఆదిత్యఎల్ మిషన్ ప్రయోగం కోసం సన్నాహాలు జోరుగా సాగుతున్నాయి. పీఎస్ఎల్వీ సీ 57 రాకెట్ ద్వారా ఆదిత్యను నింగిలోకి పంపనున్నారు. అయితే ఆ మిషన్ లాంచింగ్‌కు ముందు చేపట్టే రిహార్సిల్స్ అన్నీ పూర్తి అయినట్లు ఇస్రో తన ట్వీట్‌లో తెలిపింది. ఆదిత్యఎల్1 మిషన్‌కు చెందిన అన్ని వెహికల్ ఇంటర్నల్ చెక్స్‌ను పూర్తి చేసినట్లు కూడా ఇస్రో చెప్పింది. ఆదిత్యఎల్1 స్పేస్‌క్రాఫ్ట్‌కు చెందిన కొన్ని ఫోటోలను ఇస్రో తన సోషల్ మీడియా అకౌంట్‌లో పబ్లిష్ చేసింది. ఇదిలావుంటే చంద్రయాన్ 3కి సంబంధించి మరో ఇంట్రెస్టింగ్ అప్‌డేట్ ఇచ్చింది ఇస్రో. చంద్రుడి సౌత్‌పోల్‌పై ల్యాండ్ అయ్యి అక్కడి నుంచి డేటాని పంపిస్తున్న ప్రజ్ఞాన్ రోవర్ ల్యాండర్ విక్రమ్‌ని ఫొటో తీసి పంపింది. నావిగేషన్ కెమెరాతో ఈ ఫొటో క్లిక్ చేసింది. చంద్రుడిపై ల్యాండ్ అయిన తరవాత ప్రజ్ఞాన్ రోవర్ తీసిన తొలి ఫొటో ఇదే. ఇప్పటి వరకూ అక్కడి నుంచి వచ్చిన ఫొటోలు, వీడియోలు అన్నీ ల్యాండర్ విక్రమ్ తీసినవే. ఇదే విషయాన్ని ఇస్రో అధికారికంగా వెల్లడించింది. ట్విటర్‌లో విక్రమ్ ల్యాండర్ ఫొటోని షేర్ చేసింది. రోవర్‌పై ఉన్న నావిగేషన్ కెమెరాని బెంగళూరుకి చెందిన కంపెనీ తయారు చేసింది. ఇప్పటికే చంద్రుడిపై ఉన్న వాతావరణ పరిస్థితులకు సంబంధించి కీలక వివరాలు అందిస్తోంది చంద్రయాన్ 3. ప్రపంచ దేశాల్లో ఎవరి వద్దా లేని అత్యంత అరుదైన ఫొటోలు తమ వద్ద ఉన్నాయని ఇటీవలే ఇస్రో చీఫ్ ఎస్ సోమనాథ్ వెల్లడించారు.

నేడు, రేపు ముంబైలో 'ఇండియా' భేటీ

ముంబై, ఆగస్టు 30 : ప్రతిపక్షాల ఐక్యకూటమి ఇండియా రెండు రోజుల కీలక సదస్సు గురు, శుక్రవారాలలో ముంబైలో జరుగుతుంది. లోక్‌సభ ఎన్నికల దశలో బిజెపికి ఉమ్మడిగా ప్రత్యామ్నాయ పోటీ వేదికగా మారేందుకు కూటమి ఏర్పడింది. ప్రత్యేకించి సంయుక్త ప్రచార వ్యూహం ఖరారు, సీట్ల సర్దుబాట్లు, ఉమ్మడి చిహ్నం వంటివి కీలక విషయాలుగా చర్చనీయాంశాలుగా ఉంటాయని వెల్లడైంది. సీట్ల సర్దుబాటు ఇండియా కూటమి పురోగతికి, ఉనికికి కీలక పరీక్ష అవుతుందని రాజకీయ విశ్లేషకులు తెలిపారు. ముందుగా ఓ సమన్వయ కమిటీ ఏర్పాటు జరుగుతుంది. దీనికి కన్వీనర్ ఎంపిక విషయంలో స్పష్టత రాలేదు. ముందుగా కమిటీని ఎంచుకుని అన్ని పార్టీలు కలిసికట్టుగా ముందుకు సాగే విషయంలో నిర్ధిష్టతను సాధిస్తాయని వెల్లడైంది. ఎన్డిఎను ఎదిరించేందుకు ముందుగా తమ మధ్య సమన్వయం, లుకలుకల సర్దుబాట్లు కీలకమని పార్టీల నేతలు భావిస్తున్నారు. ప్రతిపక్ష ఐక్యవేదిక భేటీ జరగడం ఇది మూడోది అవుతుంది. తొలి భేటీ పాట్నాలో జరిగింది. తరువాతి భేటీ బెంగళూరులో జరిగింది. ఇక్కడనే ఇండియా కూటమి ఏర్పాటు అయింది. తరువాత పలు దఫాలు వివిధ కారణాలతో వాయిదా పడుతూ వచ్చి ఇప్పుడు ముంబైలో మూడో భేటీకి సిద్ధం అయింది. ఉద్ధవ్ థాక్రే శివసేన ఇండియా కూటమి భేటీకి ముంబైలో ఆతిథ్యం ఇస్తోంది. ఈ సమావేశాలు వకోలాలోని గ్రాండ్ హయత్ హోటల్లో జరుగుతాయి. సదస్సుకు ఐదుగురు సిఎంలు, 26 వేర్వేరు పార్టీలకు చెందిన దాదాపు 80 మంది వరకూ హాజరు కానున్నారు. వీరికోసం ఇప్పటికే 150 గదులను బుక్ చేశారు. సమావేశానికి ఖర్గే, రాహుల్, మమత బెనర్జీ, డాక్టర్ ఫరూక్ అబ్దుల్లా, మెహబూబ్ ముఫ్తీ, అఖిలేష్, లాలూ ప్రసాద్ యాదవ్ వంటి పలువురు ప్రముఖులు హాజరు కానున్నారు.

టీడీపీ ఇసుక సత్యాగ్రహం

(మొదటిపేజీ తరువాయి)

వచ్చిందని విమర్శించారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పాలసీ తీసుకొస్తామని జగన్ చెబితే ప్రజలంతా నమ్మారన్నారు. వైసీపీ నాయకులు గనులశాఖను అడ్డం పెట్టుకుని ఇసుక దోపిడీ చేసి ఆ డబ్బంతా తాడేపల్లి ప్యాలెస్‌కు కప్పంకట్టారని ఉమా ఆరోపించారు.

ముందస్తు అరెస్టులు.. నోటీసులు

'ఇసుక సత్యాగ్రహం' కార్యక్రమానికి అనుమతి లేదంటూ ఉమ్మడి గుంటూరు జిల్లాలోనూ పలువురు నేతలను పోలీసులు అడ్డుకున్నారు. మాజీ మంత్రులు నక్కా ఆనంద బాబు, ఆలపాటి రాజా, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కనపర్తి శ్రీనివాస్ ఇళ్ల వద్ద పోలీసులు భారీగా మోహరించారు. పలువురి టీడీపీ నేతలను గృహనిర్బంధం చేయగా మరికొంత మందికి నోటీసులు ఇచ్చారు.

విజయవాడకు వెళ్లేందుకు ప్రయత్నించిన అద్దంకి మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మన్ నాగినేని రామకృష్ణను అద్దంకి పోలీసులు అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు. నందిగామలో మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య, అవనిగడ్డలో మాజీ ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్, తిరువూరులో నియోజకవర్గ టీడీపీ ఇనాన్‌చార్జి దేవదత్‌కు హౌస్ అరెస్టు చేశారు.

అలాంటి ఉద్యమం చేసే పరిస్థితి రానివ్వొద్దు

విజయవాడ, ఆగస్టు 30 (మనం న్యూస్): జీపీఎస్‌కు వ్యతిరేకంగా ఉపాధ్యాయ సంఘాలు ఏకమవుతున్నాయి. విజయవాడ యూటీఎఫ్ కార్యాలయంలో యూటీఎఫ్, ఎస్టీయూ, ఏపీటీఎఫ్ నేతలు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా జీపీఎస్‌ను తీవ్రంగా వ్యతిరేకించారు. కార్పొరేట్ శక్తుల కోసమే దాన్ని తెరపైకి తెచ్చారని ఆరోపించారు. పాత పెన్షన్ విధానం తప్ప మరేదీ ఒప్పుకోబోమని తేల్చి చెప్పారు. వారం రోజుల్లో కలిసి వచ్చే అన్ని ఉద్యోగ సంఘాలతో ఐక్య ఉద్యమం చేపడతామని నేతలు ప్రకటించారు. సెప్టెంబర్ 1న చలో విజయవాడకు ఉపాధ్యాయ సంఘాలకు తమ మద్దతు ఉంటుందని యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు వెంకటేశ్వర్లు చెప్పారు. 'అన్ని జిల్లా కేంద్రాల్లో ధర్నాలకు మా మద్దతు ఉంటుంది. ప్రభుత్వంపై పోరాటమేగానీ.. ఉద్యోగ సంఘాలతో కాదు. మమ్మల్ని మభ్యపెట్టాలని చూస్తే సహించం. బీఆర్టీఎస్ రోడ్డు వద్ద చేపట్టిన తరహాలో మరో ఉద్యమం చేసే పరిస్థితి రానివ్వొద్దు' అని వెంకటేశ్వర్లు హెచ్చరించారు. ఉద్యోగుల ఆశలు ప్రభుత్వం తుడిచేసిందని యూటీఎఫ్ ప్రధాన కార్యదర్శి ప్రసాద్ మండిపడ్డారు. 'పాత పింఛన్ ఇస్తామని ఎన్నికల ముందు జగన్ హామీ ఇచ్చారు. సీపీఎస్ రద్దు చేస్తామని తర్వాత జీపీఎస్ పెడతామని చెబుతున్నారు. జీపీఎస్ విధివిధానాలేంటో చర్చకు పెట్టట్లేదు' అని ప్రసాద్ తెలిపారు. జీపీఎస్ పేరుతో ప్రభుత్వం ఉద్యోగులను మోసం చేస్తోందని ఎస్టీయూ రాష్ట్ర అధ్యక్షుడు సాయి శ్రీనివాస్ విమర్శించారు. 'డ్రాఫ్ట్ రూల్స్ ఇప్పటివరకు ప్రకటించలేదు. జీపీఎస్‌ను ఆమోదించలేదు. విశ్వసనీయతను కోల్పోయేలా చేయవద్దని కోరుతున్నాను' అని సాయి శ్రీనివాస్ అన్నారు.

చలో విజయవాడ, 'వై నాట్ ఓపీఎస్'కు మద్దతు ఇవ్వాలని ఏపీటీఎఫ్ ప్రధాన కార్యదర్శి చిరంజీవి పిలుపునిచ్చారు. 'పాత పింఛన్ సాధనకు సెప్టెంబర్ 1న వేలాదిగా విజయవాడ రండి. జీతాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని అడగాల్సి వస్తోంది. ఓపీఎస్ అమలు చేసేవరకు పోరాడతాం' అని చిరంజీవి అన్నారు.

మహిళలకు ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నాం

- ఎన్నికల హామీలను అమలు చేస్తున్న కర్నాటక
- మహిళలకు కర్ణాటక సర్కారు రక్షాబంధన్ కానుక
- గృహలక్ష్మి పథకం ప్రారంభించిన రాహుల్
- 'శక్తి' పథకాన్ని ప్రారంభిస్తామని హామీ

మైసూర్, ఆగస్టు 30 : ఈ ఏడాది కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన వాగ్దానాన్ని కర్ణాటక కాంగ్రెస్ ప్రభుత్వంనిలబెట్టుకుంది. ఎన్నికల సమయంలో మహిళా ఓటర్లకు ఇచ్చిన హామీలను వరుసగా సిద్ధరామయ్య ప్రభుత్వం అమలుపరుస్తోంది. తాజాగా బుధవారం 'గృహలక్ష్మి' పథకాన్ని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, కాంగ్రెస్ నేత రాహుల్‌గాంధీ మైసూర్‌లో ప్రారంభించారు. ఈ సందర్భంగా రాహుల్‌గాంధీ మట్లాడుతూ.. రాఖీ పౌర్ణమి సందర్భంగా తన సోదరి ప్రియాంక గాంధీ ఈరోజు రాఖీ కట్టిందని, ఇదే రోజు తన చేతుల మీదుగా 'గృహలక్ష్మి' పథకం ప్రారంభం కావడం చాలా సంతోషంగా ఉందని చెప్పారు. ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ ఏవైతే హామీలు ఇచ్చిందో ఆ హామీలను నెరవేర్చేందుకు పార్టీ నాయకత్వం కట్టుబడి ఉందన్నారు. ఈరోజు ఈ బటన్ నొక్కిన వెంటనే కోట్లాది మంది మహిళల బ్యాంకు అకౌంట్లలో నేరుగా రూ.2000 చొప్పున జమ అవుతాయని చెప్పారు. ప్రతినెలా రూ.2000 చొప్పున మహిళల బ్యాంకు అకౌంట్లలో సొమ్ము జమ అవుతుందని తెలిపారు. కర్ణాటకలోని మహిళలందిరికి శక్తి పథకం ద్వారా ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తామని హామీ ఇచ్చి నెరవేర్చామన్నారు. మహిళా సాధికారతే తమ పథకాల ప్రధాన ఉద్దేశమని స్పష్టం చేశారు. 'ఎన్నికల సమయంలో కాంగ్రెస్ నేతలు ఇచ్చిన ఐదు హామీల్లో ఒకటైన 'గృహలక్ష్మి' పథకాన్ని ఈరోజు ప్రారంభించాం. ఈ పథకం కింద బిపిఎల్ కుటుంబాల్లోని మహిళా పెద్దలకు నెలకు రెండు వేల రూపాయల్ని ప్రభుత్వం అందిస్తుంది. ఈ పథకం ద్వారా రాష్ట్రంలోని కోట్లాది మహిళలకు తమ బ్యాంక్ అకౌంట్లలో రెండువేల రూపాయల్ని ప్రభుత్వం జమ చేసింది. ట్యాబ్‌పై ఒక్క క్లిక్‌తోనే కోట్లాది మంది మహిళల ఖాతాల్లోకి డబ్బులు జమ అయ్యాయి. ప్రతినెలా మహిళల ఖాతాల్లోకి రెండు వేల రూపాయలు జమ అవుతాయని రాహుల్ అన్నారు. ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ గానీ, నేతలు గానీ ఏదైనా చెబితే.. కచ్చితంగా వాటిని అమలు చేస్తాం అని అన్నారు. అలాగే ఎన్నికల క్యాంపెయిన్‌లో మహిళలు బస్సు ప్రయాణానికి ఎలాంటి చెల్లింపులు లేకుండా..'శక్తి' పథకాన్ని ప్రారంభిస్తామని చెప్పాం. ఆ హామీని కూడా నెరవేర్చాం అని రాహుల్ అన్నారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన ఐదు వాగ్దానాల్లో నాలుగు హామీలు మహిళలకు సంబంధించినవే. ఎంతో లోతైన ఆలోచనతోనే ఈ హామీల్ని ఇచ్చాం అని రాహుల్ అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కె.సి వేణుగోపాల్ మాట్లాడుతూ.. ప్రపంచంలోనే అతిపెద్ద మహిళా సంక్షేమ పథకం ఇది. 1.28 కోట్ల కుటుంబ మహిళా పెద్దలకు ఈ పథకం ద్వారా నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లో నగదు జమ అవుతుందన్నారు. కర్ణాటకలో అధికార కాంగ్రెస్ ఇచ్చిన ఐదు హామీలు కేవలం పథకాలే కాదని, సమర్థవంతమైన పాలనకు నమూనా అని రాహుల్ గాంధీ అన్నారు. ఐదు హామీల్లో ఒక్కటి మినహా నాలుగు హామీలు మహిళా సాధికారతకు ఉద్దేశించినవేనని చెప్పారు. గృహలక్ష్మి పథకం ద్వారా 1.28 కోట్ల మంది మహిళలకు లబ్ది చేకూరుతుందని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ తెలిపారు. ముఖ్యమంత్రి సిద్ధరామయ్య మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను తూచ తప్పకుండా అమలు చేయాలనే రాజకీయ సంకల్పం తమ ప్రభుత్వానికి ఉందన్నారు. తాము ఇచ్చిన ఐదు హామీల అమలుకు రూ.50,000 కోట్లు ఖర్చవుతాయని తెలిపారు.

రాష్ట్రానికి రక్షణ జగనన్న

అమరావతి, ఆగస్టు 30 (మనం న్యూస్): రక్షాబంధన్.. సోదర సోదరీమణులు అత్యంత పవిత్రంగా వారి బాంధవ్యం కలకాలం నిలవాలని జరుపుకునే పండుగ. అన్నకు చెల్లి అండగా, చెల్లికి అన్న తోడుగా జీవితాంతం ఉంటామని భరోసా ఇచ్చే పండుగ. రక్షాబంధన్ పండుగను రాఖీ పండుగ అని, రాఖీ పౌర్ణమి అని కూడా అంటారు. రాష్ట్రవ్యాప్తంగా రక్షాబంధన్ వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. ఆంధ్రప్రదేశ్ పిల్లలు ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి పట్ల సోదర ప్రేమ, కృతజ్ఞతను తెలియజేస్తూ ప్రత్యేక అభిమానాన్ని ప్రదర్శించారు. రాష్ట్రానికి రక్షణ మన జగనన్నే అని నినదిస్తూ విద్యార్థులు రాఖీ ఆకారంలో రాష్ట్రవ్యాప్తంగా పలు స్కూళ్లలో మానవహారంగా ఏర్పడి తమ ప్రియతమ నాయకులు సీఎం వైయస్ జగన్‌పై సోదర ప్రేమ వ్యక్త పరిచారు. ఈ అందమైన రాఖీ ఆకారాలు రాష్ట్రంలో పిల్లలకు ఒక నాయకుడికి మధ్య ఉన్న బంధాన్ని వివరిస్తుంది.

ప్రతి అక్క, చెల్లెమ్మలకు రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు: సీఎం

రాఖీ పౌర్ణమి సందర్భంగా మహిళలకు ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. 'ప్రతి అక్కకు, ప్రతి చెల్లెమ్మకు రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు. మీరు నాపై చూపుతున్న ప్రేమాభిమానాలకు సదా కృతజ్ఞతుడిని. మీ సంక్షేమమే లక్ష్యంగా.. మీ రక్షణే ధ్యేయంగా పాలన సాగిస్తున్నందుకు సంతోషిస్తూ మీకు ఒక అన్నగా, ఒక తమ్ముడిగా ఎప్పుడూ అండగా ఉంటానని మాట ఇస్తున్నాను!' అని సీఎం వైయస్ జగన్ బుధవారం ఉదయం ట్విటర్‌లో పోస్ట్ చేశారు.

తాడేపల్లిలో మంత్రి విడదల రజని సీఎం వైయస్ జగన్‌కు రాఖీ కట్టి ఆశీర్వాదం తీసుకున్నారు. జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు కుమార్తె వివాహ వేడుకకు హాజరైన ముఖ్యమంత్రి వైయస్ జగన్‌కు మంత్రి తానేటి వనిత, ఎంపీలు వంగా గీతా, చింతా అనురాధ, ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి, ఎస్సీ కార్పొరేషన్ చైర్పర్సన్ అమ్మాజీ, మహిళా నాయకురాళ్లు షర్మిల, తదితరులు రాఖీ కట్టి ఆశీర్వాదం పొందారు.

నూతన వధువరులకు సీఎం జగన్ ఆశీర్వాదం

జగ్గంపేట నియోజకవర్గంలో బుధవారం ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి పర్యటించారు. వైయస్ఆర్సీపీ ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు కుమార్తె వివాహ వేడుకలో ముఖ్యమంత్రి పాల్గొన్నారు. ఇర్రిపాకలోని ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు నివాసానికి వెళ్లిన సీఎం వైయస్ జగన్.. నూతన వధూవరులు అన్నపూర్ణ, సాయి ఆదర్శ్‌లను ఆశీర్వదించారు. అంతకు ముందు ఇర్రిపాకలో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ వద్ద మంత్రులు, ఎమ్మెల్యేలు సీఎం వైయస్ జగన్‌కు సాదర స్వాగతం పలికారు.

కౌలు రైతులకు రైతు భరోసా

(మొదటిపేజీ తరువాయి)

నిర్వహిస్తోంది. ఆర్బీకే స్థాయిలో మేళాలు నిర్వహించేలా వ్యవసాయ, రెవెన్యూ శాఖలు చర్యలు చేపట్టాయి. కౌలు రైతులకు నూరు శాతం పంట రుణాలు ఇవ్వాలన్న సంకల్పంతో ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాల (పీఏసీఎస్‌ల)ను ప్రభుత్వం ఇప్పటికే ఆర్బీకేలతో అనుసంధానించింది. ప్రతి కౌలు రైతుకు రుణంతోపాటు ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందించాలన్న భావనతో కౌలుదారులందరికీ పంట సాగు హక్కు పత్రాలు (కౌలు కార్డులు) జారీ చేయాలని లక్ష్యంగా నిర్దేశించింది.

హెరిటేజ్ పార్లర్ ప్రారంభించిన..

- హెరిటేజ్ సంస్థ వైస్ చైర్మన్ నారా భువనేశ్వరి

చంద్రగిరి, ఆగస్టు 30, మనం న్యూస్ : పూతలపట్టు నాయుడు పేట జాతీయ రహదారిలో చంద్రగిరి మండల పరిధి. కాశిపెంట్లగోకుల హెరిటేజ్ పార్లర్ హెరిటేజ్ సంస్థ వైస్ చైర్మన్ నారా భువనేశ్వరి బుధ వారం ప్రారంభించారు. ఇందులో భాగంగా ఆమె మాట్లాడుతూ విని యోగదారులకు తాజా పాలపదార్థాలు అందించడమే హెరిటేజ్ సంస్థ ముఖ్య ఉద్దేశమన్నారు. హెరిటేజ్ పదార్థాలు అంటే ప్రజలకు మమేక మైన ప్రేమ. స్వచ్ఛమైన పాలు, పదార్థాలు రుచికి మారుపేరని, ఉత్తమ నాణ్యత ప్రమాణాలు పాటించడంలో సంస్థ వినియోగదారుల నమ్మక మే ధ్యేయంగా హెరిటేజ్ సంస్థ ముందుంటుందని ఆమె తెలిపారు. అదేవిధంగా హెరిటేజ్ పార్లర్ ఆవరణలో నారా భువనేశ్వరి మొక్కలు నాటారు.

ఆస్తి కోసం తల్లిపై తనయుడు దాడి

మదనపల్లి క్రైమ్, ఆగష్టు 30, మనం న్యూస్: ఆస్తి కోసం తల్లిపై తనయుడు బండ రాయితో దాడిచేసి తలపగులగొట్టిన సంఘటన మ దనపల్లె రూరల్‌లో బుధవారంజరిగింది. బాధితురాలి కథనం మేరకు. మదనపల్లె రూరల్ సీటీఎం గ్రామానికి చెందిన సత్యనారాయణ ఏడా ది క్రితం అనారోగ్యంతో మృతి చెందాడు. ఇతనికి భార్యఇద్దరు కుమా ర్తెలు, ఇద్దరు కుమారులు ఉన్నారు. సత్యనారాయణ పేరుతో 4 ఎకరా లు, ఇతని భార్య రాజమ్మ పేరుతో 2.75 ఎకరాల భూమి ఉంది. తండ్రి పేరుతోఉన్న భూమి భాగపరిష్కారం చేసి తన పేరుతో రాయా లని రాజమ్మ పెద్దకుమారుడు వి. బాలాజి కోరాడు. భాగపరి ష్కారం చేసేందుకు అవసరమైన పేపర్లు వచ్చేవరకు చేయలేనని తల్లి రాజమ్మ (60) చెప్పడంతో ఆగ్రహించిన కుమారుడు కుర్చితో తలపై కొట్టాడు. అంతటితో ఆగకుండా బండరాయితో దాడి చేయడంతో ఆమె తలప గిలి తీవ్రంగా గాయపడింది. కుటుంబ సభ్యులుఆమెను మదనపల్లె ప్రభుత్వాసుపత్రికి తరలించారు. రూరల్ పోలీసులు కేసు విచారణ చేస్తున్నారు.

ప్రతి ఉపాధ్యాయుడు తాను బోధించే పాఠంపై పూర్తి అవగాహన కలిగి ఉండాలి

- ఎంఇఓ బాబ్జి

పాకాల, ఆగస్ట్ 30, మనం న్యూస్: ప్రతి ఉపాధ్యాయుడు తాను చెప్పే పాఠం పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండాలని తిరుపతి జిల్లా పాకాల మండల యమ్.ఈ.ఓ. బాబ్జి అన్నారు.బుధవారం ఆయన దా మల చెరువు ఉన్నత పాఠశాల నందు జరిగిన ప్రాథమిక, ప్రాథమికో న్నత మరియు ఉన్నత పాఠశాలల ఉపాధ్యాయుల సమావేశంలోపాల్గొ న్నారు. ఆయన మాట్లాడుతూ టీచర్ తరగతి గదిలో పాఠం చెప్పే ముందు తాను ప్రిపేర్ కావాలని అన్నారు.పాఠం చెప్పిన వెంటనే దాని కి సంబంధించిన వర్క్‌బుక్ విద్యార్థుల చేత రాయించాలి. అదే విధ ముగా పాఠశాలల్లో ఉండే గ్రంధాలయ పుస్తకాలు విద్యార్థులకు రీడింగ్ పీరియడ్ లో ఇచ్చి చదివించాలని అన్నారు.దీని వల్ల పిల్లల్లో విలువలు పెరుగుతాయని పేర్కొన్నారు. ప్రతి నెల తల్లిదండ్రుల సమావేశం నిర్వ హించి విద్యార్థులకు నిర్వహించిన పరీక్షల ఫలితాలను ప్రకటించాలని అన్నారు. యమ్.ఈ.ఓ.2 లింగయ్య మాట్లాడుతూ రోజుకు ఒక్క ఆంగ్ల పదం బోర్డ్ నందు రాసి దానికి అర్థం తెలిపి విద్యార్థులకు తెలియచే యాలని అన్నారు. సిలబస్ ప్రకారం పాఠాలు చెప్పి ఎప్పటికప్పుడు నోట్స్ రాయించాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు ,సి.ఆర్.పి.లు పాల్గొన్నారు.

జిల్లా కలెక్టర్‌ను కలిసి కృతజ్ఞతలు తెలిపిన రేణిగుంట విమానాశ్రయ అధికారులు

తిరుపతిటౌన్, ఆగస్ట్ 30, మనం న్యూస్: రేణిగుంట విమానాశ్ర యానికి సంబంధించి చాలా కాలం నుండి పెండింగ్‌లో ఉన్న 3.40 ఎకరాల భూమిని జిల్లా యంత్రాంగం ఏర్పోర్ట్ అథారిటీకి తిరుపతి ఇం టర్నేషనల్ విమానాశ్రయ విస్తరణకు అప్పగించిన నేపథ్యంలో రేణిగుం ట విమానాశ్రయ అధికారులు ఎయిర్పోర్ట్ డైరెక్టర్ బసవరాజు, చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్ రాజశేఖర్, డిజిఎం ఏర్పోర్ట్ వెంకటరమణ సంయు క్తంగా నేటి బుధవారం జిల్లా కలెక్టర్ కె వెంకట రమణా రెడ్డి, జెసి డీకే బాలాజీ గారిని కలిసి వారి సేవలను, కృషిని అభినందిస్తూ పుష్ప గు చ్చాలు అందచేసి కృతజ్ఞతలు తెలిపారు.

నిష్పక్షపాత పారదర్శక ఓటర్ల జాబితా లక్ష్యంగా అధికారులు పని చేయాలి

- జిల్లా కలెక్టర్

తిరుపతిటౌన్, ఆగష్టు 30, మనం న్యూస్: పత్యేక ఓటర్ల జాబితా సవరణ -2024 ఇంటింటి సర్వే కార్యక్రమం పూర్తిచేసామని, పోలింగ్ స్టే షన్ల రేషనలైజేషన్ కొనసాగుతోందని సెప్టెంబర్ 29 నాటికి పూర్తి అవు తుందని జిల్లా కలెక్టర్ కె. వెంకటరమణా రెడ్డి తెలిపారు. బుధవారం ఉదయం స్థానిక కలెక్టరేట్‌లో ఎస్.ఎస్.ఆర్ -2024పై రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఏడవ సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగింది.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పారదర్శక ఓటర్ల జాబితా త యారు లక్ష్యంగా అందరూ సహకరించాలని, క్లెమ్స్ మొత్తం 1,78,988 అందాయని తొలగింపుల విషయంలో నోటీసులు ఇచ్చి నిర్ధారణ అనం తరం రికార్డు పైల్ చేసి అనంతరం ఇఆర్ఓ తొలగింపులు చేపట్టనున్నార ని అన్నారు. భారత ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు గత ఎస్ ఎస్ ఆర్ నుండి నేటి వరకు తొలగించిన ఓటర్ల జాబితాలో నియోజకవర్గం లో 100% వెరిఫికేషన్ దిశగా బిఎల్ఓలు చేపట్టారని, ఈఆర్ఓలు, ఏఈ ఆర్వోలు 1000, స్పెషల్ ఆఫీసర్లు 500, జిల్లా ఎన్నికల అధికారిగా తాను నియోజకవర్గానికి 100 గృహాలను సంబంధిత పోలింగ్ స్టేషన్ పరిధిలో ర్యాండంగా పరిశీలన చేపట్టామని, ఇందులో పిర్యాదులు అందిన వాటి పై తప్పనిసరి పరిశీలన ఉంటుందని, ప్రతి బి.ఎల్.ఓ. రిజిస్టర్ నిర్వహిం చాలని పారదర్శక ఓటర్ల జాబితా లక్ష్యంగా అధికారులు పనిచేయాలని, సహకరించాలని సూచించారు. క్లెమ్స్ అండ్ అబ్జెక్షన్స్‌పై పూర్తి బాధ్యత ఏ ఈ ఆర్వోలదే అని గుర్తెరిగి జాగ్రత్తగా పరిశీలించి చర్యలు చేపట్టాలని అన్నారు. ఎన్నికల కమిషన్ ప్రతివారం రాజకీయ పార్టీల సమావేశం ఏర్పాటు చేయాలని ఆదేశించారని ఆ మేరకు ఎస్ఎస్ఆర్ -2024 షెడ్యు ల్ పూర్తి అయ్యేవరకు సమావేశాల నిర్వహణ ఉంటుందని, పారదర్శక ఓటర్ల జాబితా తయారే లక్ష్యం అన్నారు. పోలింగ్ కేంద్రాల రేషనలైజేష న్ ప్రక్రియ రానున్న సెప్టెంబర్ 29వరకు ఉంటుందని 2 కిమీ పరిధి, 1400 ఓటర్ల కన్నా ఎక్కువ వుంటే మరో పోలింగ్ కేంద్రం ఏర్పాటు వం టి ప్రక్రియ జరగనున్నదని వివరించారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు కోరిన సమాచారాన్ని ఎ ఇ ఆర్ఓలు అందించేలా వుండాలని అన్నారు. అలాగే ప్రతి పిర్యాదు సమగ్రంగా పరిశీలించి తగు చర్యలు చేపట్టనున్నా మని అన్నారు. ముసాయిదా ఓటర్ జాబితా ప్రచురితం అయ్యే నాటికి సున్నా ఓటర్లు, ఒకే ఇంటి నంబర్ పై పదిమందికి పైన ఓటర్ లాంటివి ఉండరాదని, ఎలాంటి పొరపాట్లు లేకుండా ముసాయిదా ఓటర్ జాబితా తయారవ్వాలి అని సూచించారు. సమావేశంలో వివిధ పార్టీల ప్రతినిధు లు లేవనెత్తిన అంశాలపై కలెక్టర్ వివరిస్తూ ఈ సమావేశంలో రాజకీయ పార్టీల ప్రతినిధులు చేసిన సూచనలు, వారి రిప్రజెంటేషన్ లపై నిబంధ నల ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ సమీక్షలో రాజకీ య పార్టీల ప్రతినిధులు కాంగ్రెస్ - రవి, వై ఎస్ ఆర్‌సిపి - చంద్రమౌళి రెడ్డి, తెలుగుదేశం -సుధా రెడ్డి, మనోహరాచారి, ఇ ఆర్ఓలు కిరణ్ కుమార్, కనక నరసారెడ్డి, శ్రీనివాసులు, ఏ ఈ ఆర్ఓలు శిరీషా, వెంక టరమణ, ఎన్నికల తహశీల్దార్ సురేష్ , డి.టిలు కిరణ్మయి, జీవన్ తది తరులు పాల్గొన్నారు.

జూనియర్ కాలేజీలో గ్రేట్ స్వచ్ఛంద సేవ అవగాహన సదస్సు

బంగారుపాళ్యం, ఆగస్టు 30, మనం న్యూస్ : బంగారుపాళ్యంలోని విజ్ఞాన్ జూనియర్ కాలేజీ నందు బంగారుపాళ్యం గ్రేడ్స్ స్వచ్ఛంద సేవ సంస్థ. ఆధ్వర్యంలో మానవ అక్రమ రవాణా అను అంశంపై మూమెంట్ ఇండియా మరియు గ్రామ జ్యోతి సహకారంతో విద్యార్థిని విద్యార్థులకు అవగాహన సదస్సు. గ్రేడ్స్ సంస్థ అధ్యక్షులు శేషాద్రి మాట్లాడుతూ మాన వ అక్రమ రావాణాను ప్రతి ఒక్కరు కండించి మహిళలు, బాలలను మ త్తు పదార్థాలు వాడకుండా, బాల్య వివాహాలు జరగకుండా చూసు కోవా లన్నారు. ఈ సదస్సులో ముఖ్య అతిధిగా విచ్చేసిన చిత్తూరు డిఎంహెచ్ ఓ ఆఫీస్ హెల్త్ ఎడ్యుకేటర్ గుణ శేఖర్ మాట్లాడుతూ ఈ యొక్క మానవ అక్రమ రవాణా ఇప్పటికీ జరుగుతుండడం చాలా బాధాకరం ఖచ్చితము గా ఇలాంటి దుర్ఘటనలను మనమందరం ఎదుర్కొనవలసిన అవసరం ఉన్నది దీని వలన చాలామంది పిల్లలు మహిళలు నరకయాతన అవలం బిస్తున్నారు తద్వారా వారి కుటుంబాలు కూడా క్షోభకు గురవుతుందన్నా రు. అనంతరం రెండో సమస్య ఐసిడిఎస్ బంగారుపాళ్యం క్లస్టర్ భవాని సూపర్ వైసర్ మాట్లాడుతూ ఇప్పటివరకు ప్రపంచవ్యాప్తంగా అనేక చిన్నారులు మరియు మహిళలు చోబకు గురువుతూనే ఉన్నారు. రవాణా కు గురి అయిన బాల బాలికలను చాలా చోట్ల హోటల్స్ లో బంగ్లాలలో ఫ్యాక్టరీలలో బాల కార్మికులుగా మార్చడమే కాకుండా అనేక చిత్రహింసల కు గురి చేయడం అనేది చాలా బాధాకరమైన విషయం. చాలా సందర్భా లలో ఇలాంటి చిన్నారులను దొంగతనాలకు మరియు ఇతరత్రా అసాంఘి క కార్యక్రమాలకు ఉపయోగించుకోవడం చాలా శోచనీయమన్నారు ఈ యొక్క మానవ అక్రమ నివారణలో భారీ స్థాయిలో అవగాహన కార్యక్ర మాలు చేయవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు మీ యొక్క కార్యక్ర మంలో కళాశాల లెక్చరర్స్, చిట్టి బాబు, నవీన్ కుమార్, ప్రమీల, ఐసిడి ఎస్ సిబ్బంది జయశ్రీ సూపర్ వైసర్, అంగవాడి టీచర్స్ భారతి, సుజా త, గ్రేడ్స్ సేవా సంస్థ సిబ్బంది ముజాహిద్ 80 మంది విద్యార్థినీ విద్యా ర్థులు పాల్గొన్నారు.

సెప్టెంబరు 1న డయల్ యువర్ ఈవో

తిరుమల, ఆగస్ట్ 30, మనం న్యూస్: డయల్ యువర్ ఈ వో కార్యక్రమం సెప్టెంబరు ఒకటో తేదీ శుక్రవారం ఉదయం 9 నుండి 10 గంటల వరకు తిరుమల అన్నమయ్య భవనంలో జరుగనుంది. ఈ కార్యక్రమాన్ని శ్రీ వేంకటేశ్వర భక్తి ఛానల్ ప్ర త్యక్ష ప్రసారం చేస్తుంది. ఈ కార్యక్రమంలో భక్తులు తమ సందే హాలను, సూచనలను టీటీడీ ఈవో ఎవి.ధర్మారెడ్డి గారికి ఫోన్ ద్వారా నేరుగా మాట్లాడి తెలుపవచ్చు. ఇందుకు భక్తులు సంప్ర దించవలసిన నెంబరు 0877-2263261.

గంజాయి కేసులో ముగ్గురు నిందితుల అరెస్ట్

- పట్టు బడ్డ వారిలో మరో నిందితుడు పరార్
- నాలుగున్నర కేజీల గంజాయి స్వాధీనం

మదనపల్లి క్రైమ్, ఆగష్టు 30, మనం న్యూస్: మదనపల్లె మండలంలోని సిటిఎం రైల్వేస్టేషన్‌లో అక్రమంగా గంజాయిని విక్రయిస్తున్న ముగ్గురు నిందితులను బుధవారం పోలీసులు అరె స్టుచేసి వారి నుంచి నాలుగున్నర కేజీల గంజాయిని స్వాధీనం చేసుకుని సీజ్ చేశారు. నిందితుల అరెస్టుకు సంబంధించి డిఎస్పీ కేశప్ప, సీఐలు సత్యనారాయణ, మహబూబ్ బాషా తెలిపిన వివ రాల మేరకు. మదనపల్లి మండలంలోని సిటిఎం రైల్వేస్టేషన్లో బుధవారం నలుగురు వ్యక్తులు గంజాయిని అక్రమంగా విక్రయి స్తుండగా అందిన సమాచారం మేరకు రూరల్ పోలీసులు దాడు లు నిర్వహించి ఉమాశంకర్, ఉదయ్ కిరణ్, హరినాథ్‌లను అదు పులోకి తీసుకుని వారి నుంచి నాలుగు కిలోల గంజాయిని స్వాధీ నం చేసుకున్నట్లు తెలిపారు. నిందితుల్లో ఒకరైన ప్రకాష్ పరారీ లో ఉన్నాడని తెలిపారు. కాగా విశాఖపట్నం జిల్లా మన్యం అడ వుల నుంచి గంజాయిని రైల్లో తీసుకొచ్చి మదనపల్లెలో విక్ర యించి సొమ్ము చేసుకుంటున్నట్లు దర్యాప్తులో తేలిందన్నారు. కే సుదర్యాప్తు కొనసాగుతున్నట్లు చెప్పారు. పట్టుబడిన గంజాయి విలువ రూ.30 వేలు ఉంటుదన్నారు. ఈ కార్యక్రమంలో తాలూ కా సిఐ సత్యనారాయణ,మహబూబ్‌బాషాసిబ్బంది పాల్గొన్నారు.

ఓటర్ల నమోదు మార్పులు చేర్పులు నిరంతర ప్రక్రియ

- ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ ప్రారంభానికి పది రోజుల వరకు మార్పులు చేర్పులకు అవకాశం ఉంటుంది
- ఓటర్ల నమోదు ప్రక్రియలో భాగంగా రీ - వెరిఫికేషన్ ప్రక్రియ జరుగుతుంది సహకరించాలి
- జాయింట్ కలెక్టర్

చిత్తూరు, ఆగస్టు 30. మనం న్యూస్: ఓటర్ల నమోదు మార్పులు చేర్పులకు సంబంధించి నామినేషన్ల ప్రక్రియ ప్రారంభానికి ముందు వర కు అవకాశం ఉంటుందని ఎటువంటి అపోహలు అవసరం లేదని జా యింట్ కలెక్టర్ పి. శ్రీనివాసులు అన్నారు.బుధవారం ఉదయం జాయిం ట్ కలెక్టర్ కార్యాలయంలోని సమావేశపు మందిరంలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో డిఆర్ఓఎన్ .రాజశేఖర్‌తో కలిసి సమా వేశం నిర్వహించా రు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ఓటర్ల నమోదు మార్పులు చేర్పులు ప్రక్రియ అత్యంతపారదర్శకంగా జరుగుతోందని ఏ స్థాయిలోఅభ్యంతరాలు ఉన్న తిరిగి విచారణ చేయడం జరుగుతుందన న్నారు. ప్రస్తుతం ఓటర్ల నమోదుకుసంబంధించి రీ-వెరిఫికేషన్ ప్రక్రియ జరుగు తోందని, ఏ స్థాయిలో అనుమానాలు ఉన్న వ్యక్తం చేయ వచ్చు నన్నారు. ఫైనల్ నోటిఫికేషన్ జనవరి 6నవిడుదల చేయడం జరుగు తుం దని, ఈసందర్భంగా రాజకీయ పార్టీల ప్రతినిధులకు జాయింట్ కలెక్టర్ తెలిపారు. ప్రస్తుతం ఎన్నికల కమిషన్ 2018 కన్నాముందు ఉన్న ఈవీ ఎంలను వెనక్కు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమం లో సిపిఐ నుంచి నాగరాజన్, కాంగ్రెస్ నుంచి పరదేశి, బిజెపి నుంచి చిట్టిబాబు,వైఎస్ఆర్సిపి నుంచి ఉదయ్ కుమార్ లు పాల్గొన్నారు.

ప్రజల మనసు దోచుకున్న భీమ దుర్యోధన వధ

- శ్రీ ద్రౌపతి సమేత ధర్మరాజులను దర్శించిన.
- తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి

చంద్రగిరి, ఆగస్టు 30, మనం న్యూస్ : చంద్రగిరిలో మహాభారత ఉత్సవాలు ఆలయ ధర్మకర్త విరూపాక్షి శంకర్ రెడ్డి అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. బుధవారం తుడా చైర్మన్ వైకాపా ఎమ్మెల్యే అభ్యర్థి చెవి రెడ్డి మోహిత్ రెడ్డి శ్రీ ద్రౌపది సమేత ధర్మరాజులను దర్శించుకున్నారు. అదేవిధంగా బీమ దుర్యోధన వధ ప్రదర్శనను ఆయన తిలకించారు. ప్రజల మనసును దోచుకున్న భీమ దుర్యోధనుల వధ అందరిని ఆకటు కుంది. శ్రీకృష్ణుని రాయబారం ఫలించకపోవడంతో, కురుపాండవుల మ ధ్య కురుక్షేత్ర యుద్ధం తప్పలేదు. 18 రోజులు సాగింది అందులో కౌరవు లకు చెందిన 11 అక్షౌహిణిల సైన్యం, భీష్మ. ద్రోణ ,కృప ఆచార్యులు అం గ రాజైన కర్ణుడు, శల్యుడు వంటి యోదాన యోధులు,99 మంది కౌర వులు యుద్ధంలో మృతి చెందారు అదేవిధంగా పాండవుల ఏడు అక్షౌహి ణిల సైన్యం,ఇలా వంతుడు, అభిమన్యుడు, ఉప పాండవులు వంటి వా రు అసువులు బాశారు. దుర్యోధనుడు ఒంటరివాడై ప్రాణభయంతో కా లంగిమడుగులో జలస్తంభన విద్యతో దాగినాడు. శ్రీకృష్ణ భగవానుడు త న దివ్య దృష్టితో దుర్యోధనుని సమాచారం తెలుసుకొని, పాండవులను పిలిపించి దుర్యోధనుని భీముని ద్వారా వెలుపలికి రప్పించి ముష్టి యు ద్ధం చేయించాడు. మామూలుగా దుర్యోధనుని సంహరించలేమని తెలు సుకున్న శ్రీకృష్ణుడుదుర్యోధనుని తొడపైన గధతో కొట్టమని భీమునికి సైగ చేసి చెప్పాడు. దుర్యోధనుడు ఆహా సవాలు చేస్తూ కుప్పకూలి పో యాడు. దుర్యోధనుడి రక్తాన్ని తీసి, ద్రౌపతి కురులకు రాసి భీముడు ము డివేశాడు. దుర్యోధనుడుగా పీలేరుకు చెందిన చిన్నయ్య నాయుడు, భీ ముడుగా చెరువు ముందరపల్లికి చెందిన హేమాద్రి ద్రౌపతిగా రాయచోటి చెందిన ఆనంద్ కళ్ళకు కట్టినట్లుగా ప్రదర్శించి అందరినీ ఆకట్టుకున్నారు. హరికథ భాగవతారిని రెడ్డి కుమారి స్వర్గారోహణ పర్వం, ధనం రాజుల పట్టాభిషేకం హరికథగా ఆలాపించారు. ఈ కార్యక్రమానికి మొక్కల చం ద్రశేఖర్ రెడ్డి ఉభయ దాతలుగా వ్యవహరించారు. పలువురు ప్రజాప్ర తినిధులు పాల్గొన్నారు. మహాభారత ఉత్సవ ధర్మకర్త విరూపాక్షి శంకర్ రెడ్డి, గ్రామ పెద్దలు మరియు పోలీసుల సహకారంతో ఎలాంటి అవాంఛ నీయ సంఘటనలు చోటు చేసుకోకుండా చర్యలు తీసుకున్నారు. రాత్రి గోవింద నామాలతో పలువురు అగ్నిగుండ ప్రవేశం నిర్వహించారు.

ఎస్టీ కమిషన్ చైర్మన్‌గా డి.వి.జి శంకర్‌రావు

- శుభాకాంక్షలు తెలిపిన ఎస్టీ రాష్ట్ర అధ్యక్షులు మూడే హరిచౌహాన్

తిరుపతి, ఆగస్టు 30, మనం న్యూస్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ గా నూతనంగా ఎన్నికైన డివిజి శంకరరావు ను గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు మూడే హరి చౌహాన్ నాయక్ ఆధ్వర్యంలో బాణావత్ ప్రవీణ్ కుమార్ నాయక్ , మరి యు గిరిజనులు పెద్ద సంఖ్యలో పాల్గొని చైర్మన్‌కి శుభాకాంక్షలు తెలిపారు. బుధవారం విజయవాడలో ఎస్టీ కమిషన్ చైర్మన్ నూ తనంగా నియమించబడినటువంటి డి.వి.జి శంకర్రావుని మర్యా దపూర్వకంగా కలిసి వారికి పుష్పగుచ్చం ఇచ్చి ఘనంగా వారికి శుభాకాంక్షలు తెలియజేసి అలాగే కమిషన్‌తో రాష్ట్రంలో ఉన్న ముఖ్యంగా రాయలసీమ ప్రాంతంలో ఉన్న గిరిజనుల సమస్యల గురించి మరియు దశాబ్దం నుంచి అన్ని విభాగాల్లో ఉన్నటు వం టి బ్యాక్లాగ్ పోస్టులు, ఉద్యోగుల సమస్యలుగానీ, ఔట్సోర్సిం గ్ ఉద్యోగుల యొక్క జీతాలు గురించి కానీ ,మరియు రెవిన్యూ సంబంధించి మరియు గిరిజనులు ఎదుర్కొన్నటువంటి భూ ముల సమస్యల గురించి ముఖ్యంగా గిరిజన యువతలపైన జరుగుతున్న దాడుల గురించి చర్చించడంజరిగిందని తెలిపారు.

ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రాఖీ పండుగ

శ్రీకాళహస్తి, ఆగస్టు 30, మనం న్యూస్ : శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బియ్య పు మధుసూధన్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో బుధవారం రాఖీ పండుగ ఘనంగా నిర్వహించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి చిత్రపటానికి రాఖీ కట్టి వేడుకలు నిర్వహించుకున్నారు. తొట్టంబేడు మం డల ఇన్చార్జ్ పవిత్ర రెడ్డి రాఖీ కట్టిన మహిళలకు లకు స్వీట్లు,చీరలను బహుమతిగా అందజేశారు.రాఖీ పండుగ సందర్భంగా ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి చిత్రపటానికి రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలి పారు. రామరాజ్యం లాంటి జగనన్న పరిపాలనలో మహిళలకు అనేక సం క్షేమ పథకాలతో మహి ళలను అభివృద్ధి పరు స్తూ మహిళ సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పరిపా లన చేస్తున్నారనిఅన్నా రు. కార్యక్రమంలో శ్రీకాళహస్తి నియోజకవర్గ వైఎస్ఆర్సీపీ మహిళలు పాల్గొన్నారు.

ఒంటరి ఏనుగు బీభత్సం.. భార్యాభర్తలిద్దరిని తొక్కి చంపిన వైనం

గుడిపాల, ఆగస్టు 30, మనం న్యూస్: గుడిపాల మండలంలో బుధవారం ఒంటరి ఏనుగు తీవ్ర బీభత్సం సృష్టించింది వివరాల్లోకి వెళితే బుధవారం తెల్లవారుజామున మండలంలోని బసవ పల్లి గ్రామపంచాయతీలో రైతు మామిడి తోటలో ఒంటరి ఏనుగును అదే గ్రామానికి చెందిన కార్తీక్(30) చూశాడు. వెనువెంటనే మరుకొందరు యువకులతో ఏనుగును చూడటానికి వెళ్లగా అదే సమయంలో ఒంటరి ఏనుగు కార్తీక్ పై విరుచుకుపడి దాడి చేసింది.ఈ దాడిలో కార్తీకు తీవ్ర గాయాలు కావడంతో వెంటనే సీఎంసీ ఆసుపత్రికి తరలించారు. ఏనుగు వచ్చిన సమాచారం మండలమంతా వ్యాపించడంతో మండల అధికారులు అప్రమత్తమయ్యారు వెంటనే ఫారెస్ట్ అధికారులకు సమాచారం అందించడంతో

ఫారెస్ట్ అధికారులు సిబ్బంది అక్కడికి చేరుకునే లోగా ఒంటరి ఏనుగు అక్కడి నుండి పరారై కట్టకిందపల్లి మీదుగా వెళ్తుండగా వెంటనే ఫారెస్టు సిబ్బంది, పోలీసులు ఏనుగును దారిమలించి అడవికి తరిమి ప్రయత్నం చేశారు అయితే ఇదే సమయంలో 190 రామాపురం దళితవాడకు చెందిన భార్యాభర్తల అయిన వెంకటేష్ (52) సెల్వి (48) ఇద్దరూ తమ పొలంలో వ్యవసాయ పనులు చేసుకుంటుండగా అటువైపుగా వెళ్లిన ఒంటరి ఏనుగు తీవ్ర కోపంతో ఇద్దరినీ అతికిరాతకంగా తొక్కి చంపేసింది. ఈ సంఘటనతో మరోసారి మండలం ఉలిక్కి పడింది అంతేకాకుండా ఏనుగు దాడిలో రెండు ఆవులు కూడా మరణించినట్లు అధికారులు తెలి పారు. పంట పొలాలపై విరిచిపడుతూ నాశనం చేసింది అనంతరం 50 మంది ఫారెస్ట్ సిబ్బంది, పోలీసులు సంయుక్తంగా కలిసి ఏనుగును దారి మళ్లించే ప్రయత్నం కొనసాగిస్తున్నారు మృతదే హాలతో జాతీయ రహదారిపై ధర్నా. ఒంటరి ఏనుగు దాడిలో మృతి చెందిన వెంకటేష్ సెల్వి బంధువులు వారి మృతదేహాలతో చిత్తూరు వేలూరు జాతీయ రహదారి



చీలాపల్లి క్రాస్ సమీపంలో ధర్నా నిర్వహించారు అనంతరం సంఘటనా స్థలానికి చిత్తూరు ఎమ్మెల్యే ఆరని శ్రీనివాసులు,ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ విజయానంద రెడ్డి డి.ఎఫ్.ఓ చైతన్యకుమార్ రెడ్డి సిసిఎఫ్ నాగేశ్వరరావు ఎంపీపీ ప్రసాద్ రెడ్డి అక్కడికి చేరుకుని మృతిచెందిన వారి కుమారులు బంధువులతో మాట్లాడి ప్రభుత్వం నుండి ఎక్స్గ్రేషియా వచ్చే విధంగా చర్యలు చేపడతామని వారి కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు. దీనితో ధర్నాను విరమించారు.అనంతరం ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ విజయానంద రెడ్డి తన సొంత నిధులతో రెండు లక్షలు నష్ట పరిహారాన్ని ప్రకటించారు. అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ మేర కు ఫారెస్ట్ సిబ్బంది వీలైనంత త్వరలో ఒంటరి ఏనుగును మళ్లించే చలన చేపట్టాలని వారు సూచించారు కార్యక్రమంలో వెస్ట్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రవి శంకర్ రెడ్డి, గుడిపాల తహసిల్దార్ బాబు రాజేంద్రప్రసాద్, ఎంపీడీవో రాజశేఖర్, వెస్ట్ రేంజ్ ఆఫీసర్ బాలకృష్ణారెడ్డి,ఇతర మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు

అరిగిలవారిపల్లెలో చెవిరెడ్డి పెళ్లి కానుక పంపిణీ

చంద్రగిరి, ఆగస్టు 30, మనం న్యూస్: చంద్రగిరి నియోజకవర్గ శాసనస భ్యులు, డాక్టర్ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి,తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి,లు పంపిన పెళ్లి కానుకను అరిగిలవారిపల్లెలో వదువ రుల కుటుంబ సభ్యులకు వైఎస్ యంపిపి వెంకటరత్నం, జూపార్కు డైరెక్టర్ మణియాదవ్,పంచాయతి అధ్యక్షులు పానేటి చెంగల్రాయులు, అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ చంద్రగిరి నియోజక వర్గంలోని పేద,బడుగు,బలహీన వర్గాలప్రజల పెళ్లిళ్లకు సొంత నిధులతో పెళ్లి కానుకను అందిస్తున్నారు అన్నారు. అందులో భాగంగా బుధవారం చంద్రగిరి మండలం పనపాకం పంచాయతీ, అరిగిలవారిపల్లె గ్రామంలో నివాసం ఉంటున్న దలవాయి దేవేంద్ర, కలమ్మ, దంపతుల కుమారుడు వరుడు, ప్రేమకుమార్, ఆవుల నాగేశ్వరరావు, లక్ష్మి, దంపతుల కుమార్తె వధువు దీపల పెళ్లి సంద ర్భంగా, బంగారు తాళిబొట్టు, బాసికలు, వెండి మెట్టెలు, వరుడు, వ ధూవరులకు బట్టలు, స్వీట్ బాక్స్, గ్రీటింగ్ కార్డ్, ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి పంపించారన్నారు. వైఎస్సార్ సిపి నాయకులు, కార్య కర్తలు చేతులమీదుగా వదు, వరుల తల్లి తండ్రులకు అందజేశారు. ఈకార్యక్రమంలో వైఎస్సార్ సిపి నాయకులు కసాగోపాల్, నాగభూ షణం, చెంగల్రాయులు, ఆవులవెంకటరత్నం, ఎపిఆర్ఓ గిరి బాబు, తదితరులు పాల్గొన్నారు.

సెప్టెంబర్ 18 నుండి శ్రీవారి బ్రహ్మోత్సవాలు

తిరుమల, అగస్ట్ 30, మనం న్యూస్: శ్రీవారి సాలకట్ల, నవరాత్రి బ్రహ్మోత్సవాల బుక్ లెట్లను టీటీడీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు భూమన కరుణాకర్ రెడ్డి బుధవారం ఈవో ఎవి. ధర్మారెడ్డితో కలిసి శ్రీవారి ఆలయం ఎదుట ఆవిష్కరించారు. అనంతరం ఛైర్మన్ మీడియాతో మాట్లాడుతూ ఈ ఏడాది అధిక మాసం కారణంగా సెప్టెంబరు 18 నుండి 26వ తేదీ వరకు శ్రీ వారిసాలకట్ల బ్రహ్మోత్సవాలు, అక్టోబరు 15 నుండి 23వ తేదీ వరకు నవరాత్రి బ్రహ్మోత్సవాలు జరుగనున్నాయని చెప్పారు. సెప్టెంబర్ 18న ధ్వజారోహణం సందర్భంగా ముఖ్యమంత్రివర్యులు వైఎస్. జగన్మోహన్ రెడ్డి రాష్ట్రప్రభుత్వం తరపున శ్రీ వేంకటేశ్వర స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పిస్తారని తెలిపారు. సామాన్య భక్తులకు సంతృప్తికరంగా వాహన సేవలతో పాటు మూలమూర్తి దర్శనం కల్పిస్తామన్నారు. బ్రేక్ దర్శనాల కోసం సిఫారసు లేఖలు స్వీకరించబోమన్నారు. రెండు బ్రహ్మోత్సవాలకు విచ్చేసే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని విభాగాల అధికారులు విస్తృత ఏర్పాట్లు చేపడుతున్నారని వివరించారు. ముఖ్యంగా సెప్టెంబరు 22న గరుడ సేవ, 23న స్వర్ణరథం, 25న రథోత్సవం, 26న చక్రస్నానం, ధ్వజావరోహణం నిర్వహిస్తామని తెలిపారు. భక్తులు పెద్ద సంఖ్యలో విచ్చేసి స్వామివారి వాహన సేవలను దర్శించాలని ఈ సందర్భంగా ఛైర్మన్ కోరారు. ఈ కార్యక్రమంలో జెఈవో వీరబ్రహ్మం, శ్రీవారి ఆలయ ప్రధానార్చకులు వేణుగోపాల దీక్షితులు,కృష్ణ శేషాచల దీక్షితులు, ఆలయ డెప్యూటీ ఈవో లోకనాథం పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు విజయానంద రెడ్డి ఆర్థిక సాయం

సాయంచిత్తూరు, ఆగస్టు 30, మనం న్యూస్: గుడిపాలలో ఏనుగు తొక్కిసలాటలో మృతి చెందిన దంపతుల కుటుంబాన్ని పరామర్శించి వారి కుటుంబానికి ఏపీఎస్ఆర్టీసీ రాష్ట్ర వైస్ చైర్మన్ విజయానందరెడ్డి తన సొంత నిధులతో ఆర్థిక సాయం ప్రకటించారు. ఘటనా స్థలంలో అలాగే ప్రభుత్వం తరపున రూ.10 లక్షలు ఆర్థిక సాయం అందిస్తుందన్నారు. మృతుల కుటుంబంలో ఒకరికి ఒప్పంద ఉద్యోగ సైతం కల్పిస్తామని తెలిపారు. అనంతరం మృతుల కుటుంబ సభ్యులు నిరసన విరమించారు.

టీటీడీ ధర్మకర్తల మండలి సభ్యులుగా ఆరుగురు ప్రమాణ స్వీకారం

తిరుమల, అగస్ట్ 30, మనం న్యూస్: టీటీడీ ధర్మకర్తల మండలి సభ్యులుగా బుధవారం ఆరుగురు తిరుమల శ్రీవారి ఆలయంలో ప్రమాణ స్వీకారం చేశారు. రాష్ట్ర దేవదాయ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కరికాల వలవన్ ఎక్స్అఫీషియో సభ్యులుగా, వై.సీతారామిరెడ్డి, బాలసుబ్రమణియన్ పళనిస్వామి, ఆర్. వెంకటసుబ్బారెడ్డి, సిద్దవటం యానాదయ్య,సిద్ధా వీరవెంకట సుధీర్ కుమార్ ధర్మకర్తల మండలి సభ్యులుగా ప్రమాణ స్వీకారం చేశారు. శ్రీవారి ఆలయంలో స్వామివారి సన్నిధిలో టీటీడీ జేఈవో వీరబ్రహ్మం వీరి చేత ప్రమాణ స్వీకారం చేయించారు. స్వామివారి దర్శనానంతరం రంగనాయకుల మండపంలో వేద పండితులు వేదాశీర్వచనం చేశారు. అనంతరం శ్రీవారి తీర్థ ప్రసాదాలు, చిత్రపటాన్ని జేఈవో అందజేశారు. ఈ కార్యక్రమంలో డెప్యూటీ ఈవోలు లోకనాథం, గోవిందరాజన్, హరీంద్రనాథ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రపంచవ్యాప్తంగా అత్యంత ప్రజాదరణ పొందిన నాయకుడు నరేంద్ర మోడీ

- మాజీ సీఎం కిరణ్ కుమార్ రెడ్డి

పీలేరు, ఆగస్టు 30, మనం న్యూస్: చిత్తూరు జిల్లాకు టిడిపి వైసిపి పార్టీలు త్రాగు సాగునీరు అందించడంలో రెండు మోసం చేశాయని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ సీఎం కిరణ్ కుమార్ రెడ్డి బుధవారం కలికిరిలో విలేకరుల సమావేశంలో అన్నారు. చిత్తూరు జిల్లాకు 1,40,000 కోట్ల రూపాయలుతో 80,000 ఎకరాల సాగుకు అడవి పల్లి రిజర్వాయర్ నుండి మంజూరుచేయడం జరిగింది కానీ 80 వేల ఎకరాలకు సాగుకు ప్రాజెక్టులు పూర్తి చేసాము ఆ నీరు రైతులు కందకపోవడంతో రైతులకు చాలా ఇబ్బందికరమైన పరిస్థితులని అప్పట్లో శాశ్వత పరిష్కారాల కోసం ప్రయత్నం చేశామని ఇప్పుడు రాజకీయంగా లబ్ధి పొందాలని ఆలోచనలతో ప్రభుత్వాలు ఉన్నాయని ఇది మంచి పద్ధతులు కాదని అన్నారు ఎన్ఎండిసికి 8 నుండి 10,000 ఎకరాలు మొదటిగా మంజూరు చేయించామని ఇప్పుడు అవి మరుగున పడ్డాయనిఅన్నారు హంద్రీనీవా ద్వారా మన జిల్లాకుత్రాగు సాగు నీటి పథకానికి 7400 కోట్లు మంజూరు చేసాము మొదటి దశ ప్రాజెక్టుకు 3400 కోట్లు భూసేకరణ చేసి కండలేరు నుండి క్లియరెన్స్ రావాల్సి ఉండగా సీఎం అవ్వగానే చంద్రబాబు నాయుడు దాన్ని రద్దు చేశారు దాన్ని ఎందుకు రద్దు చేశారని ప్రస్తుత ప్రభుత్వం వైసీపీ వారు అడగలేదు చిత్తూరు జిల్లాలో ప్రతి వేసవి కాలంలో 6.6 టిఎంసిలు నీటి సౌకర్యాన్ని చిత్తూరు జిల్లాకు మంజూరు చేయడం జరిగిందని దీనివల్ల

నెల్లూరు జిల్లాకు ఎటువంటి నష్టం లేదని 11 టీఎంసీల నీరు డెడ్ స్టోరేజ్ కు కింద ఉంటుంది అన్నారు. భారతదేశంలో బిజెపి పార్టీ విస్తరిస్తుందని స్థానిక ప్రభుత్వాలు నిధులను మంజూరు చేసుకోవాలని ఆలోచనలో లేదు వచ్చే ఎన్నికలలో బిజెపి అధిక సంఖ్యలో ప్రజాప్రతినిధులను ఎన్నుకోవడానికి ప్రణాళిక రూపొందిస్తామని అభివృద్ధి సంక్షేమానికి పెద్దపీట వేస్తున్న ప్రభుత్వం బిజెపిప్రపంచవ్యాప్తంగా ప్రజాదరణ కలిగిన నాయకుడుగా ప్రధాని నరేంద్ర మోడీ ఉన్నారని దేశ అభివృద్ధిలో ప్రజలను భాగస్వాములు చేశారని దేశ అభివృద్ధి సంక్షేమానికి పెద్ద పీట వేసిన ప్రభుత్వం బిజెపి అని అన్నారుఈ కార్యక్రమంలో రాజంపేట పార్లమెంట్ జిల్లా అధ్యక్షుడు ఏవి సుబ్బారెడ్డి రాయచోటి అసెంబ్లీ కన్వీనర్ పీలేరు నియోజకవర్గ బాధ్యుడు పులి నరేందర్ రెడ్డి నిమ్మనపల్లి పురుషోత్తం బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

రాష్ట్రంలో ఇసుక దోపిడిని అరికట్టాలంటే బాబుని గెలిపించండి

- టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సోమిశెట్టి పిలుపు

కర్నూలు ప్రతినిధి, ఆగస్టు 30. మనం న్యూస్ : రాష్ట్ర ముఖ్యమంత్రి వై.యస్. జగన్మోహన్రెడ్డి తాను అధికారంలోకి వస్తే ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా సామాన్యులకు అందుబాటులో ఉండేలా ఇసుకను అందించేందుకు కషిచేస్తాననీ గొప్పలు చెప్పిన జగన్ రెడ్డి 2019లో రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన తర్వాత బంగారం రేటును మరిపించేలా ఇసుక రేట్లు ఆకాశాన్నంటాయనీ దీనికి కారణం ముఖ్యమంత్రి అనుసరించిన ఇసుక పాలసీ విధానమేననీ తెలుగుదేశంపార్టీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి సోమిశెట్టి వెంకటేశ్వర్లు ఆరోపించారు. బుధవారం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పాత్రికేయుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా సోమిశెట్టి మాట్లాడుతూ గత తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో సామాన్యులకు అందుబాటులో ఉండేలా ఇసుకను నామినల్ రేటు కేవలం రూ. 1000లు నుండి రూ. 1200లకే ట్రాక్టర్ ఇసుక లభించేదనీ, ప్రస్తుతం 5 నుండి 6 వేల వరకు రేటు పెంచేశారనీ ఆరోపించారు. ఇసుక మన రాష్ట్రంలో విక్రయిస్తే తక్కువ ధరకు ఇవ్వాల్సి వస్తుందనీ నెల్లూరు నుండి తమిళనాడు, కర్నూలు జిల్లా తుంగభద్రనది నుండి తెలంగాణ, కర్నాటక రాష్ట్రాలకు ఇసుక తరళించి టిప్పర్ ఇసుక 50 వేల నుండి ఆపైనే రేటుకు విక్రయిస్తు సొమ్ము చేసుకుంటూ వై.సి.పి. నాయకులు ఇసుక దోపిడిని అడ్డు అదుపులేకుండా ఇతర రాష్ట్రాలకు రవాణాచేసి, మన రాష్ట్రంలో కత్రికమ కొరతకు కారకులయ్యారనీ వై.సి.పి. నాయకులను, ముఖ్యమంత్రి జగన్రెడ్డిపై విమర్శనాస్త్రాలు సందించారు.తెలుగుదేశంపార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఆదేశము మేరకు ఈ నెల 28వ తేదీ నుండి జరుగుతున్న ఇసుక దీక్షలలో భాగంగా నిన్నటి దినం కౌతాలం, సి.బెల్లగల్ మండలాల పరిధిలోని తుంగభద్ర నది ఇసుక రీచ్ల దీక్షలను సందర్శించిన సందర్భంలో పలు అంశాలు వెలుగులోకి వచ్చాయనీ, తుంగభద్ర నదీ నీటిలో నుండి స్టీంబర్ల సహాయంతో ఇసుకను ఒడ్డుకు తరలించి కొండలను తలపించే విధంగా ఇసుక గుట్టలు వేశారనీ, వాటిని టిప్పర్ల ద్వారా పక్క రాష్ట్రాలకు తరలించి సోమ్ము చేసుకుంటున్నారనీ, అయితే ఇంత దారుణంగా నదీ ప్రహాహం నుండి ఇసుకను తరలిస్తుంటే మైనింగ్ అధికారులు సోద్యం చూస్తున్నారనీ తెలిపారు. అక్కడి నుండి తిరిగి కర్నూలుకు వస్తున్న సందర్భంగా తెలుగుదేశం వారు అడ్డుకుంటరన్న ఉద్దేశంతో 50 నుండి 60 టిప్పర్లు సుంకేసుల పరిసరాలలో పెట్టుకొన్న దష్యాన్ని చూడటం జరిగిందనీ అన్నారు. ఇలా నదిలోని నీటి నుండి ఇసుకను తోడటంతో నదిలో గుంతలు ఏర్పడి సుంకేసుల డ్యామ్ కే ప్రమాదం వాటిల్లే పరిస్థితి ఉన్నదనీ వివరించారు. జగన్ అనుసరిస్తున్న ఇసుక పాలసీ కారణంగా రాష్ట్రంలోని ఎంతో మంది భవన కార్మికులు, బిల్డర్స్, ఎలెక్ట్రిషన్లు, కార్పెంటర్లు, ఇతర వత్తుల వారు రోడ్డునపడ్డారనీ,మీ సమస్యల పరిష్కారం కావాలంటే రాష్ట్రంలో జగన్మోహన్రెడ్డికి బుద్ధిచెప్పి, రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని అధికారంలోకి తీసుకొని వస్తే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారు ఈ సమస్యలన్నింటికి పరిష్కారం ఉంటుంది. మీ పిల్లల భవిష్యత్తు దృష్టిలో ఉంచుకొని రాష్ట్రంలోని జగన్మోహన్రెడ్డి ఇసుక బకాసుర హస్తం నుండి విముక్తి కలుగాలంటే తప్పక అధికారం నుండి దూరం చేయాలనీ పిలుపునిచ్చారు.

నిత్యవసరాల వస్తువుల ధరలు తగ్గించలేని ప్రభుత్వాలను సాగనంపండి

- ప్రజలకు సిపిఎం పిలుపు

కర్నూలు, ఆగస్టు 30, మనం న్యూస్ : కేంద్రంలోని బిజెపి, రాష్ట్రంలోని, వైసీపీ ప్రభుత్వం ప్రజల మీద మోయలేని, భారాలు, వేస్తున్నాయని ఒకరికొకరు పోటీపడి మరి, ధరలు పెంచుతా ఉన్నారని, సిపిఎం పార్టీ నగర కార్యదర్శి, ఎం రాజశేఖర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు డి. పార్వతయ్య అధ్యక్షతన స్థానిక గడియారం హాస్పిటల్ ఎదురుగా, ప్రజలతో సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా సిపిఎం నగర కార్యదర్శి, ఎం రాజశేఖర్, సిపిఎం నగర కార్యదర్శి వర్గ సభ్యులు, మొహమ్మద్ షరీఫ్లు మాట్లాడుతూ, ప్రజలకు నిత్యం అవసరమయ్యే కూరగాయల ధరలను, బియ్యం, బ్యాళ్లు, చింతపండు తదితర వస్తువుల, ధరల రేట్లను 100 శాతానికి పైగా పెంచి పేద, మధ్యతరగతి, ప్రజలపై మోయలేని భారాలు మోపుతున్నాయని, వారు కేంద్ర, రాష్ట్ర, ప్రభుత్వాలపై నిప్పులు చెరిగారు. ఆదాని, అంబానీ లాంటి బడా కార్పొరేట్లకు, రాయితీలు కల్పించడం కోసం 11 లక్షల కోట్ల రూపాయలు, కేంద్ర ప్రభుత్వం మాఫీ చేసిందని, ఎక్కువ శాతం పన్నుల రూపంలో ప్రభుత్వాలకు పేద, మధ్య తరగతి ప్రజలు ఆదాయం చేకూరుస్తున్నటువంటి, వారిపైన భారాల మీద భారాలు వేస్తా ఉన్నారని, నులిగే నక్కపైన తాటికాయ పడ్డ చందంగా, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఖరి ఉందని వారు దుయ్యబట్టారు. కంటి తుడుపు చర్యగా, గ్యాస్ ధరను 200 రూపాయలు తగ్గించినామని జబ్బాలు కొట్టుకుంటున్న కేంద్ర ప్రభుత్వంపై వారు ధ్వజమెత్తారు .2014లో గ్యాస్ సిలిండర్ 450 రూపాయలు ఉంటే దేశభక్తుల పాలనలో మెజార్టీగా ఉన్న హిందూ సోదరులకు ఏకంగా సిలిండర్ 1200 రూపాయలకు ఇచ్చి దేశభక్తిని చాటుకున్న ప్రభుత్వం ఏదైనా ఉందంటే అది బిజెపి అని వెంగంగా ఆగ్రహం వ్యక్తం వేశారు .రాబోయే కాలంలో ఐదు రాష్ట్రాలలో, ఎన్నికలు ఉన్నాయని, రాజకీయాల లబ్ధి పొందడం కోసం, బిజెపి గ్యాస్ ధర తగ్గించిందని వారు వివరించారు. నిజంగా బిజెపి ప్రభుత్వానికి పేద, మధ్యతరగతి ప్రజలపై ,ప్రేమ, చిత్తశుద్ధి ఉంటే 450కె సిలిండర్ ఎందుకు ఇవ్వకూడదని వారు బిజెపి ప్రభుత్వాన్ని ప్రశ్నించారు?రాష్ట్రంలో ఉన్న జగనన్న నేనేం తక్కువ కాదని

అనేక మార్లు, బస్సు చార్జీలు ,నాలుగుసార్లు కరెంట్ చార్జీలు, పెంచి 2014 లో కట్టాల్సిన విద్యుత్తు బిల్లులు జగనన్న కాలం లో 2019 2024లో కట్టాలని, ఆ రకంగా ప్రజల ముక్కు పిండి మరి వసూలు చేస్తున్న జగనన్నకు ఏ మాత్రం సిగ్గు శరం లేదని వారు విమర్శించారువిమర్శించారు.గతంలో 2014లో జగనన్న ప్రభుత్వానికి ఏం సంబంధం అని ట్రూప్ ఆఫ్ చార్జీలు వసూలు చేస్తున్నారని, వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. రాబోవు ఎన్నికలలను దష్టిలో ఉంచుకొని ఇప్పటికైనా జగనన్న ప్రభుత్వం, మోడీ ప్రభుత్వం ప్రజల పైన వేసిన, బారాలను తగ్గించి ప్రజలకు ఉపశమనం కల్పించాలని, వారు డిమాండ్ చేశారు. లేకపోతే ప్రజలు, సమీకరించి పెద్ద ఎత్తున సిపిఎం పార్టీ చేపట్టబోయే ఆందోళన పోరాటాలకు మద్దతు ఇచ్చి భాగస్వాములై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల మెడలు వంచడానికి సిద్ధం కావాలని వారు పిలుపునిచ్చారు. కాబట్టి ప్రజలందరూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల విధానాలపై ఆలోచించాలని ఈ ప్రభుత్వ పాలక విధానాలపై ప్రజలు చైతన్యవంతులై కేంద్రంలోని బిజెపిని రాష్ట్రంలోని వైసిపిని రాజకీయంగా సమాధి కట్టాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నగర నాయకులు శాలి భాషా బాబు నూర్ వలి జావేద్ మున్నా శిక్షావలి బాబులి మద్దిలేటి ఇస్మాయిల్ షబ్బీర్ భాష రాజు అబ్దుల్లా గౌస్ బాషా మహబూబ్ బాషా రాజు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

పీడీఎస్యూ రాష్ట్ర రాజకీయ తరగతులను జయప్రదం చేయాలి

- పీడీఎస్యూ జిల్లా ప్రధాన కార్యదర్శి బి.మహేంద్ర బాబు

కర్నూలు ఆగస్టు 30. మనం న్యూస్ : సెప్టెంబర్ 8,9,10 తేదీలలో తిరుపతి నగరంలో జరుగు రాష్ట్ర విద్యా వైజ్ఞానిక రాజకీయ తరగతులను విజయవంతం చేయాలని పీడీఎస్యూ జిల్లా ప్రధాన కార్యదర్శి బి. మహేంద్ర బాబు పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక కర్నూల్ నగరంలో పి.డి.ఎస్.యు కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి బి. మహేంద్ర బాబు మాట్లాడుతూ పీడీఎస్యూ నిర్మాత కామ్రేడ్ జార్జిరెడ్డి జన్మించిన చిత్తూరు జిల్లా కేంద్రంలో తిరుపతి నగరంలో రాష్ట్ర విద్య వైజ్ఞానిక తరగతులు జరుగుతున్నాయని అన్నారు. మొదటిరోజు జార్జిరెడ్డి స్వగ్రామమైన చల్లవారిపల్లె నుండి ఎస్వీ యూనివర్సిటీ వరకు జార్జి రెడ్డి స్మారక బైక్ ర్యాలీ నిర్వహిస్తున్నామని ఈ ర్యాలీకి ముఖ్య అతిథులుగా జార్జిరెడ్డి సహచరులు ప్రదీప్ గారు, జార్జిరెడ్డి మూవీ హీరో డైరెక్టర్ హాజరైతారని అన్నారు. అదేవిధంగా 9,10 తేదీలలో తిరుపతి నగరంలో రాజకీయ క్లాసులో నిర్వహిస్తున్నామని అన్నారు. కేంద్రంలో మోడీ ప్రభుత్వం విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేయడానికి జాతీయ విద్యా విధానాన్ని ప్రవేశపెట్టిందని ఈ విద్యా విధానం ద్వారా విద్య కాసాయికరణ ప్రైవేటీకరణ చేస్తూ విద్య వ్యవస్థను నాశనం చేయడానికి పూనుకున్నాడని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ విద్యా విధానాన్ని అమలు చేస్తూ 3,4,5 తరగతులను విలీనం చేయడం ద్వారా 4200 ప్రాథమిక పాఠశాలలో మూసివేశారని అన్నారు. రాష్ట్రంలో ఏకోపాధ్యాయ ఉన్న పాఠశాలలు 9602 ఉన్నాయని అన్నారు. విశ్వ విద్యాలయంలో ప్రొఫెసర్లేక విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. మెడికల్ విద్యను వ్యాపారంగా చేస్తున్నటు వంటి జీవో నెంబర్ 107,108 రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న విద్య వ్యతిరేక విధానాలపై చర్చించి భవిష్యత్ కార్యచరణ రూపొందించుకోవడం కోసం రాష్ట్ర విద్య వైజ్ఞానిక తరగతులు జరుగుతున్నాయని ఈ తరగతులను జయ ప్రదంచేయాలని కోరుచున్నాము. ఈ కార్యక్రమంలో పీడీఎస్యూ జిల్లా ఉపాధ్యక్షులు రమణ కుమార్, జిల్లా కార్యవర్గ సభ్యులు నర సింహ రెడ్డి, గోవర్ధన్, శంకర్, ధన శేఖర్ మొదలైన వారు పాల్గొన్నారు.

కూరగాయల మార్కెట్ వేలం రూ.56 లక్షలు

- పాటను దక్కించుకున్న వైసిపి మద్దతుదారుడు అంజినేయులు

అస్పరి, ఆగస్టు 30. మనం న్యూస్: మండల కేంద్రంలోని స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణంలో బుధవారం నిర్వహించిన కూరగాయల మార్కెట్ వేలం పాట రారేగా సాగింది. జిల్లా పంచాయతీ అధికారుల ఆదేశాల మేరకు పత్తికొండ డి.ఎల్.పి.ఓ ప్రకాష్ నాయుడు ఆధ్వర్యంలో సర్పంచ్ మూలింటి రాధమ్మ అధ్యక్షతన ఈ కూరగాయల మార్కెట్ వేలం పాటను నిర్వహించారు. ఈ వేలం పాటలో మొత్తం 5 మంది పాటదారులు పాల్గొనగా వైయస్సార్సీపి మద్దతుదారుడు బొల్లూరు ఆంజినేయులు రూ.56,01,000 లక్షలకు పాట పాడి దక్కించుకున్నారు. ఈ సందర్భంగా డి.ఎల్.పి.ఓ ప్రకాష్ నాయుడు, జిల్లా కేడిసిసి డైరెక్టర్ మూలింటి రాఘవేంద్రలు మాట్లాడుతూ మేజర్ గ్రామ పంచాయతీ తీర్మానం మేరకు కూరగాయల మార్కెట్ వేలం పాటలో వచ్చిన నగదులో 25% రామాభివద్ధి కోసం రూ.14 లక్షలు కేటాయిస్తున్నామని తెలిపారు. మిగిలిన నగదు రూ.42,01,000 లక్షలు పంచాయతీకి జమ చేస్తామన్నారు. గతంలో కంటే ఈ సంవత్సరం గ్రామపంచాయతీకి 91వేలు అదనంగా ఆదాయం సమకూరినట్లు వారు తెలిపారు. గ్రామ పంచాయతీ నిబంధనల మేరకే వేలం పాటను దక్కించుకున్న కాంట్రాక్టర్ నడుచుకోవాలన్నారు. ఈ వేలంపాటలో జడ్పిటిసి దొరబాబు, సొసైటీ చైర్మన్ కట్టెల గోవర్ధన్, సీఈఓ అశోక్ నాయుడు, మాజీ ఎంపీపీ రత్నమ్మ భర్త మాజీ డైరెక్టర్ కష్ణ యాదవ్, టిడిపి మాజీ మండల కన్వీనర్ తిమ్మన్న, ఎమ్మార్పీఎస్ జిల్లాకో కన్వీనర్ సంజన్న, జనసేన నాయకులు అరవింద్, వైసీపీ రెబల్ కట్టెల లక్ష్మీనారాయణ, సిపిఎం నాయకులు రామాంజనేయులు, ఉప సర్పంచ్ వెంకటేశ్వరమ్మ, పంచాయితీ వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, ప్రజలు, యువకులు పాల్గొన్నారు. ఈ వేలం పాటలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సీఐ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఆస్పరి, చిప్పగిరి ఎస్సైలు వరప్రసాద్, రమేష్ బాబు స్పెషల్ బ్రాంచ్ హెడ్ కానిస్టేబుల్ అక్బర్ బాషా, ఇంటెలిజెన్స్ పోలీస్ దినేష్ కుమార్లు గట్టి పోలీసు బందోబస్తును ఏర్పాటు చేశారు.

అవార్డు గ్రహీతలకు సన్మానం

హిందూపురం రూరల్, ఆగస్టు 30, మనంన్యూస్ : మండలం లోని ఎంఆర్‌సిలో పనిచేస్తున్న డేటా ఎంట్రీ ఆపరేటర్ తౌషిఫ్ ఖాన్, సిఆర్‌పి ఫై రోజా, భవిత కేంద్రం ఆర్‌పి లలిత, పిటిఐ వెంకటేష్‌లు ఆగస్టు 15న జి ల్లా స్థాయిలో ఉత్తమ ఎస్ఎస్ఏ సిబ్బందిగా అవార్డు పొందారు. ఈ సంద ర్భంగా వార్డు కౌన్సిలర్ డిఈ రమేష్ కుమార్, ఎల్ఎఫ్ఎం ప్రధానోపాధ్యాయులు రమాదేవిల అధ్వర్యంలో బుధ వారం దుర్గాబాయి దేస్ముఖ్ పాఠ శాల నందు అవార్డు గ్రహీతలకు ఘనంగా సన్మానం చేశారు. ముఖ్య అతిథిగా మండల విద్యాధికారి గంగప్ప విచ్చేసి అవార్డు గ్రహీతలకు దుశ్శాలు వాలు వేసి పూలమాల తో అభినందించి జ్ఞాపికను బహకరించి సత్కరించా రు. అవార్డు గ్రహీతల సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మం డల విద్యాదికారి-2 ప్రసన్నలక్ష్మీ, ఉపాధ్యాయులు విజయలక్ష్మి, ప్రసన్న కు మారి, శంకర్, సుమతి, లలితమ్మ, శ్రావణి విధ్యార్థులు ఉన్నారు.

కళ్యాణ్ ఫౌండేషన్ సొసైటీ ఆధ్వర్యంలో ఘనంగా రక్షా బంధన్ వేడుకలు

కుప్పం, ఆగస్టు 30, మనం న్యూస్ : కళ్యాణ్ ఫౌండేషన్ సొసైటీ ఆ.ద్వర్యంలో గుడుపల్లి మండలంలోని కేజీబీవీ పాఠశాలలో రక్షా బంధన్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సం స్థ చైర్మన్ డా.ఎం.పవన్ కళ్యాణ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ రాఖీ పండుగ అనేది అక్క చెల్లులు అన్న తమ్ముళ్లకు రాఖీ కడతారు. ఈ సందర్భంగా కేజీబీవీ వసతి గృహం విద్యార్థులు కళ్యాణ్ ఫౌండేషన్ సొసైటీ అధినేత కి రాఖీలు కట్టి రక్షా బంధన్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం విద్యార్థులకు చాక్లెట్లు పంచి పెట్టారు.ఈ కార్యక్రమం లో సంస్థ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సుబ్రహ్మణ్యం, పాఠశాల ఎస్ఓ మాధవి, ఉపాధ్యా యులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

ఎం. బండపల్లి విలేజ్ హెల్త్ సెంటర్ తనిఖీ చేసిన స్టాటిస్టికల్ ఆఫీసర్

పూతలపట్టు, ఆగస్టు 30, మనం న్యూస్: పూతలపట్టు ప్రాథమిక ఆ రోగ్య కేంద్రం పరిధిలో ఉన్న ఎం. బండ పల్లి విలేజ్ హెల్త్ సెంటర్ నందు బుధవారం జరిగిన ఏ ఎన్ క్లినిక్‌ను జిల్లా స్టాటిస్టికల్ ఆఫీసర్ జార్జ్ ఆక స్మికంగా తనిఖీ చేశారు. ఆయన వెంట పూతలపట్టు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కమ్యూనిటీ పబ్లిక్ హెల్త్ ఆఫీసర్ శ్రీనివాస్ మూర్తి పాల్గొన్నారు. సెంటర్ లోని అన్ని రిజిస్టర్ లను క్షున్నంగా తనిఖీ చేశారు. గర్భవతులు రిజిస్ట్రేషన్‌ను తొందరగా చెయ్యాలని చెప్పారు. రిజిస్టర్ లను పరిశీలించ డం తర్వత సంతృప్తి వ్యక్తం చేశారు.ఎంఎల్ హెచ్ పి దయాకర్ రెడ్డి, ఏఎ న్ఎం అంజలి, ఆశా కార్యకర్తలు రెడ్డెమ్మ, నిత్యా తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి సమస్యతో బాధపడుతున్న స్థానిక ప్రజల దాహాన్ని తీర్చిన బొజ్జల సుధీర్ రెడ్డి

రేణిగుంట, ఆగస్టు 30, మనం న్యూస్: రేణిగుంట పట్టణంలో బుగ్గ వీది నందు గత పది రోజులుగా తాగునీటి కష్టాలతో అల్లాడుతున్న ప్రజ లు నీళ్లు రాక కష్టపడుతున్నారు. ఈ విషయాన్ని పలువురు స్థానిక మహిళ లు శ్రీకాళహస్తి నియోజకవర్గ తెలుగు దేశం పార్టీ ఇన్చార్జ్ బొజ్జల సుధీర్ రెడ్డికి దృష్టికి తీసుకెళ్లడంతో వెంటనే స్థానిక రేణిగుంట టిడిపి నాయకుల కు నీటితో కష్టపడుతున్న మహిళలకు ట్యాంకర్ ద్వారా నీళ్లు అందించాలని బొజ్జల సుధీర్ రెడ్డి ఆదేశించడంతో ప్రజలకు ట్యాంకర్ ద్వారా నీటిని స రఫరా చేసిన రేణిగుంట తెలుగు తమ్ముళ్లు ఈ కార్యక్రమంలో రేణిగుంట పట్టణ టిడిపి నాయకులు పట్టణ అధ్యక్షుడు మహబూబ్ ,బాషా, కన్నా రెడ్డీ, రవి, హమిదా, నాగేశ్వరావు, ధనంజయ పరలువురు నాయకులు పాల్గొన్నారు.

గుడిపల్లి మండల అభివృద్ధి అధికారిగా తాజ్ మస్రుర్

కుప్పం, ఆగస్టు 30, మనం న్యూస్ : గుడిపల్లిమండల పరిషత్ అభివృద్ధి అధికారిగా ఎస్.తాజ్ మస్రుర్ బాధ్యతలను స్వీకరించారు. వీరు గతంలో గంగవరం ఎంపీడీవో గా బాధ్యతలను నిర్వహిస్తూ బదిలీపై గుడుపల్లె ఎంపీడీవోగా భాద్యతలు తీసుకొన్నారు.

రైతు నేస్తం ఫుడ్ ప్రాసెసింగ్ సెంటర్‌ను సందర్శించిన జిల్లా కలెక్టర్ గౌతమి

కూడేరు, ఆగస్టు 30, మనం న్యూస్ : కూడేరు మండలం స్థానిక మండల పరిధిలోని ముద్దులాపురం రైతు నేస్తం ఫుడ్ ప్రాసెసింగ్ ప్రైమరీ సెంటర్ ను బుధవారం రోజున జిల్లా కలెక్టర్ గౌతమి సందర్శించారు. రైతు నేస్తం ఫుడ్ ప్రాసెసింగ్ సందర్శనలో భాగంగా రైతు నేస్తం ఫుడ్ ప్రాసెసింగ్ లో 6000 మంది మహిళా వాటా దారులతో నిర్వహిస్తున్న రైతు నేస్తం ఫుడ్ ప్రాసెసింగ్ సెంటర్‌కు రైతులు ఎటువంటి రసాయనిక ఏరువులు రసాయనక ముందులు వాడకుండా కేవలం ఆర్గానిక్స్ తో రై తులు ప్రకతి సిద్ధంగా పండించినటువంటి చిరుధాన్యాలు ఉత్పత్తులను సెకండ్ ప్రాసస్ యూనిట్‌గా తీసుకొని ఆర్గానిక్ తో పండించినటువం టి చిరుధాన్యాల పంటల ఉత్పత్తిలతో తయారు చేసిన ఆహారాన్ని అందించ డం వల్ల మనిషి యొక్క జీవన ప్రమాణాలు పెరుగుతాయని మనిషి యొక్క ఆయుస్సు పెరుగుతుందని అందులో భాగంగా రెడీ టు ఈట్, రెడీటుకుక్‌గా తయారుచేసి అందించడం జరుగుతుంది. రైతు నేస్తం ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ లో రైతుల పండించిన వంటి చిరుధాన్యాల పంట లను పౌష్టికాహారంగా ప్రాసెస్ చేసి (తయారుచేసి) ప్రజలకు నాణ్యతతో కూడిన ఆహారాన్ని అందించడమే , రైతు నేస్తం ఫుడ్ పాసింగ్ యూనిట్ యొక్క ముఖ్య ఉద్దేశం ఈ రైతు నేస్తం ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ కి వా ల్మార్ట్ ఫౌండేషన్ వారు పండింగ్ ను ఏర్పాటు చేయడం జరుగుతుంది. ఈ ఫండింగ్ తో రైతు నేస్తం ఫుడ్ ప్రాసెసింగ్ వారు ఫ్లిప్కార్ట్ లాంటి మార్కెటింగ్‌కు కేవలం రైతుల ఆర్గానిక్స్ పండించినటువంటి చిరుధా న్యాల పంటలను సెకండ్ ప్రాసెస్ యూనిట్ గా కొనుగోలు చేసి ప్యూరి ఫైడ్‌గా తయారుచేసి రైతుల పండించినటువంటి చిరుధాన్యాల పంటల ను ఆహార ఉత్పత్తులుగా ప్రజలను విక్రయించడం జరుగుతుంది. రైతు లకు మధ్య దళారీ వ్యవస్థ లేకుండా డైరెక్ట్ గా అమ్ముకునే వెసులుబాటు రైతు నేస్తం ఫుడ్ ప్రాసెసింగ్ కల్పిస్తుంది. అలాగే వర్షాలు సరిగా కురువక పోవడం వల్ల పెట్టకు గురై ఎండిపోయినటువంటి పంటలను జిల్లా కలెక్ట ర్ పరిశీలించి చిరుధాన్యాల పంటలకు రక్షకతడును అందించాలని అం దులో భాగంగా ఏ ఎఫ్ ఎకాలజీ సెంటర్ వారు కూడా చిరుధాన్యాల పంటలను పరిశీలించారు. రైతులు వేసినటువంటి చిరుధాన్యాలు పంట లకు బెట్టకు గురైనప్పుడు ఆ పంటలకు రక్షకతడుగా నీటి ట్యాంకర్లతో డ్రిప్ ద్వారా పంటలకు నీరు అందించడం జరుగుతుందని ఏఎఫ్ ఎకాల జీ సెంటర్ వారు తెలియజేశారు, ఈ కార్యక్రమంలో భాగంగా మండలం ఎంపీపీ నారాయణరెడ్డి, ఆర్డీవో మధుసూదన్,తహశీల్దార్ పి. శేషారెడ్డి, ఎస్ఐ సత్యనారాయణ ముద్దులాపురం సర్పంచ్ ధనుంజయ, వైస్ ఎం పీపీ సుబ్బమ్మ, అగ్రికల్చర్ ఏవో విజయ్ కుమార్, సచివాలయ సిబ్బంది , ఏ ఎఫ్ ఎకాలజీ వారు సీఈవో మురళీకష్ణ రైతులు పాల్గొన్నారు.

మోడీజీ ఉపాధి కల్పన వట్టిదే

అనంతపురం, ఆగస్టు 30, మనం న్యూస్: నరేంద్ర మోడీ 2014కు ముందిచ్చిన రెండు కోట్ల మందికి నిరుద్యోగులకు ఉపాధి కల్పన వట్టిదేనని సిపిఎం పార్టీ ఘాటుగా విమర్శించింది. కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధా నాల పట్ల ప్రజలను చైతన్య పరచడంలో భాగంగా బుధవారం సమరభేరి కా ర్యక్రమాన్ని నగరంలోని వివిధ ప్రాంతాలలో నిర్వహించారు. పార్టీ నేతలు కేం ద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై విరుచుకుప డ్డారు. ఇప్పటికైనా ప్రజలు ప్రభుత్వాల లోపాయి కారి విధానాలను గుర్తించి తగు రీతిలో బుద్ధి చెప్పాలని కోరారు. అధికారంలోకి వచ్చిన తర్వాత ఏ ఒక్క రికి కూడా ప్రభుత్వ రంగంలో ఉద్యోగ అవకాశాలు లేకుండా చేసారని సిపిఎం పార్టీ ఒకటవ నగర కార్యదర్శి రామిరెడ్డి విమర్శించారు. సిపిఎం పార్టీ ఆధ్వ ర్యంలో పాతూరు ఐదు లైట్ల సర్కిల్, బ్రహ్మంగారి గుడి, మార్కెట్ యార్డ్ దా కా అలాగే తపోవనం సర్కిల్, నారాయణపురం లో సమరభేరి కార్యక్రమం లో నగర కార్యదర్శి మాట్లాడారు. ధరల పెరుగుదలను అరికట్టడంలో, నిరుద్యో గ సమస్యల పరిష్కరించడంలో, కరెంట్ చార్జీలను తగ్గించడంలోనూ పూర్తిగా కేంద్ర ప్రభుత్వం విఫలమైందని తెలిపారు. ఎన్నికలు దగ్గరకు వస్తున్నాయని చెప్పి ప్రజల్లో వ్యతిరేకత ఉందని తెలిసి గ్యాస్ ధరను 1170 నుండి 200 రూ పాయలు తగ్గించి అది కూడా వారి ఘన కార్యంగా చెప్పుకోవడం బిజెపికి సిగ్గు చేటని విమర్శించారు. ఏ నిత్యవసర సరుకు ధరలను చూసిన ఆకాశాన్ని అం దుతున్నాయని, వీరు ప్రజల పట్ల కాకుండా కార్పొరేట్ కంపెనీలకు ఊడిగం చేసేందుకు ఉన్నారని విమర్శించారు. తొమ్మిదేళ్ళలో 18 కోట్ల మంది ఉద్యో గాలు ఇస్తామని ఆశ చూపి ఇంత దాకా ఒక్క ఉద్యోగం కూడా ఇవ్వకపోవడం నిరుద్యోగులను మోసం చేసిన వ్యక్తిగా ప్రధాని నరేంద్ర మోడీ చరిత్రలో నిలి చి పోతాడన్నారు. అదే విధంగా కేంద్ర ప్రభుత్వం తీసుకు వచ్చిన సంస్కరణ లను రాష్ట్రంలో ఉన్నటువంటి జగన్ మోహన్ రెడ్డి అమలు చేస్తూ విద్యుత్ చార్జీల అమాంతంగా పెంచుకుంటూ పోతున్నాడ ని వీరిద్దరికీ ప్రజల గుణపా ఠం చెప్పే రోజులు దగ్గరలోనే ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపి ఎం పార్టీ నగర నాయకులు ప్రకాష్ మసూద్, బాబు, ఎర్రి స్వామి, నాగభూ షణం లక్ష్మీనారాయణ, బాలకష్ణ, రాజు, గఫూర్, జీవ, ఎన్టీఆర్ సీన, తపో వ నం రాజు, నవయుగ కాలనీ వన్నూరప్ప ,రవి, నారాయణ, ఫెన్న ఓబులేసు, ఫీర, శివ రుద్ర, షరీఫ్, ఆటో విశ్వ తదితరులు పాల్గొన్నారు.

అక్రమ తవ్వకాలను పరిశీలిస్తున్న నియోజకవర్గ ఇంచార్జి పిఎస్ మునిరత్నం

కుప్పం, ఆగస్టు 30, మనం న్యూస్ : కుప్పం మండలం కం గుంది ఫారెస్ట్‌లో అక్రమ ఇసుక తవ్వకాలను పరిశీలించ డమైనది. ఈకార్యక్రమంలో కుప్పం ఇన్చార్జి మునిరత్నం మరి యు మండ లపార్టి అధ్యక్షులు ప్రేమకుమార్ మాట్లాడుతూ... వైసిపి నాయకుల ఇసుక దాహానికి,ఎంతో ఆహ్లాదకరమైనఅటవీ ప్రాంతంలో, విలువైన వృక్షసంపదను నేలకూల్చి, పర్యావరణ ప్రమాదంనకు, పాల్పడు తున్నారు, అంటూ ఈ వైసిపి ప్రభుత్వంలో ప్రకృతి ప్రసాదించిన ఇసుకను సామాన్యుడికి ఉచితంగా ఇవ్వాల్సింది పోయి, కొనేపరిస్థితి లేకుండా చేస్తు న్నారు అన్నారు, ఇసుకను బ్లాక్ మార్కెట్ ద్వారా ప్రక్క రాష్ట్రాల కు విచ్చలవిడిగా తరలించి, వైసిపి క్రింద స్థాయి నా యకుల దగ్గర నుండి మండల, నియోజకవర్గ, జిల్లా, రాష్ట్ర నాయ కుల వరకు, ఎమ్మెల్యే ,ఎమ్మెల్సీ మంత్రులు, ఆఖరుకు ముఖ్యమం త్రి వరకు ఇసుకలో వేలాది కోట్లరూపాయలు, చేతులు మారు తున్నాయి, అవినీతికి పాల్పడుతున్నారు. రానున్న రోజుల్లో ఈ వైసిపి నాయకులు ప్రజలకు, ఇసుకను అందని ద్రాక్ష లా చేస్తారేమో,,ఈ ప్రభుత్వం ఏమాత్రం చిత్తశుద్ధి వున్న వెంటనే ఇసుకనుఉచితంగా రాష్ట్ర ప్రజలకు ఇవ్వాలని,ఇప్పుడున్న ఇసుక పాలసీని రద్దు చేయా లనిడిమాండ్ చేస్తున్నాము.అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండ ల పార్టీ అధ్యక్షులు ప్రేమకుమార్ క్లస్టర్ ఇంచార్జి ఏవి.రవి, గోపి, షరీఫ్, చిన్నతంభి,తిరుపతి. మొదలైన పాల్గొన్నారూ

అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలు

- ప్రతి ఇంటా సంక్షేమ కాంతులు
- ఎమ్మెల్యే మాలాగుండ్ల శంకర్ నారాయణ

గోరంట్ల, ఆగస్టు 30, మనంన్యూస్ : వైయస్ జగన్మోహన్ రెడ్డి పాలనలో అర్హతే ప్రామాణికంగా ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు, అందచేస్తున్నట్లు ఎ మ్మెల్యే మాల గుండ్ల శంకర్నారాయణ పేర్కొన్నారు. మండల పరిధిలోని గిరిజ న తండా పంచాయితీ అయిన ముత్తరాయన తాండ, వానవోలు తండా, గుం టుపల్లి తండా గ్రామాలలో స్థానిక సర్పంచ్ పార్వతి రమణ నాయక్, ఉపస ర్పంచ్ సునీత భాయ్, ఎంపిటిసి గాయత్రి భాయి, వానవోలు సర్పంచ్ శ్రీరా ములు, ఉపసర్పంచ్ బుల్లెట్ బాబు, ఎంపీటీసీ హరినాథ్ ఆధ్వర్యంలో శ్రీ స త్యసాయి జిల్లా వైఎస్ ఆర్సిపి అధ్యక్షులు పెనుగొండ అసెంబ్లీ నియోజకవర్గం ఎమ్మెల్యే మాల కొండ శంకర్ నారాయణ మండల వైఎస్సార్సీపీ నాయకులతో కలసి బుధ వారం గడపగడపకు మనప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గిరిజన తండా ప్రజలు ప్రజాప్రతినిధులు డప్పు వాయి ద్యాలతో పూల వర్షంతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పూలమా లలతో సత్కరిస్తూ ఎడ్లబండి పై ఎమ్మెల్యే శంకర్నారాయణ గ్రామ వీధుల్లో ఊరేగింపు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే గిరిజన తాండ గ్రామాలలో ప్రతి గడపను సందర్శించారు. నాలుగేళ్ల వైసిపి ప్రభుత్వ పాల నలో అమలు చేసిన సంక్షేమ పథకాల కరపత్రాలను లబ్ధిదారులు అందించి, ఏమేరకు లబ్ది చూకురిందో ప్రజలకు వివరించారు. ప్రజల నుండి వ చ్చిన సమ్యలను అధికా రుల దష్టికి తీసుకువెళ్లి పరిష్కారమార్గం చూపారు. వ చ్చే సార్వత్రిక ఎన్నికల్లో ముఖ్య మంత్రి వైఎస్ జగన్మోహ న్రెడ్డిని సిఎం పీఠం లో కూర్చోబెట్టాలని ప్రజలను అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంక ర్ నారాయణ వానవోలు తండాలో సచివాలయంలోని రికార్డులను పరిశీలిం చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకర్నారాయణ మాట్లాడుతూ.. ఇప్పటి వర కూ ఏ ప్రభుత్వాలు చేయలేని విధంగా వైయస్ జగన్మోహన్ రెడ్డి పాలనలో క నివిని ఎరుగని రీతిలో, కులమత, పార్టీలకు అతీతంగా అర్హత ఉన్న ప్రతి ఒక్క రి సంక్షేమ పథకాలు అమలు చేసి చరిత్ర సష్టించారని, ఏ గడప ను సంద ర్శించినా జగనన్న సంక్షేమ పథకాలు విరాజిల్లుతున్నాయని, ప్రజలు చూపుతు న్న ఆదర అభిమానాలు చూస్తుం టే జగనన్న పాలన పట్ల ప్రజలలో అపార విశ్వాసం వ్యక్తం అవుతోందని, జగనన్న ప్రవేశపెట్టి అమలు చేస్తున్న సంక్షేమ, అభివద్ధి పథకాలే వైఎస్ఆర్సిపి విజయానికి దోహదపడతాయని ఎమ్మెల్యే శంకర్నారాయణ తెలిపారు. ఈ కార్యక్రమం లో ఎంపీపీ ప్రమీల మూర్తి, మండ ల కన్వీనర్ లక్ష్మీ నరసప్ప, సెంట్రల్ బ్యాంక్ డైరెక్టర్ పాటూరి శంకర్ రెడ్డి, జి ల్లా కోఆప్షన్ సభ్యులు డాక్టర్ భాష, సర్పంచులు సరోజా నాగేనాయక్, ప్రభాక ర్ స్వామి, సచివాలయ కన్వీనర్ నరసింహారెడ్డి (సమర) తదితర మండల వైఎస్సార్సీపీ ప్రజా ప్రతినిధులు, స్థానిక తాసిల్దార్ రంగనాయకులు ఎంపీడీవో రఘునాథ్ గుప్తా, స్థానిక వార్డు మెంబర్లు వెంకటరమణ, గోపీనాయక్, బాలా జీ నాయక్, రామచంద్రనాయక్, సీనా నాయక్, సోమ్లా నాయక్, సేవే నాయ క్, రవి నాయక్, జయరాం నాయక్, కష్ణా నాయక్, బాలునాయక్, బాలు నా యక్ తదితర వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

వైయస్ఆర్‌సీపీలో చేరిన జనసేన నేత ప్రసాద్

జగ్గంపేట, ఆగస్టు 30, (మనం న్యూస్): జనసేన పార్టీ నేత రాయపురెడ్డి ప్రసాద్ (చిన్నా) వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. జగ్గంపేట మండలం ఇర్రిపాకలో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి చేతుల మీదుగా రాయ పురెడ్డి ప్రసాద్ వైయస్ఆర్ సీపీ కండువా కప్పుకున్నారు. 2019 సార్వత్రిక ఎన్నికల్లో రాజానగరం అసెంబ్లీ నియోజకవర్గ జనసేన అభ్యర్థిగా ప్రసాద్ పోటీచేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ, సమాచార శాఖ మంత్రి చెల్లు బోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ, రాజానగరం ఎమ్మె ల్యే జక్కంపూడి రాజా, వైయస్ఆర్సీపీ యువజన నేత జక్కంపూడి గణేష్ ఉన్నారు.

విద్య వైజ్ఞానిక శిక్షణ తరగతులను విజయవంతం చేయండి

- పిడిఎస్‌యు జిల్లా ఉపాధ్యక్షులు మల్లెల ప్రసాద్ పిలుపు
- ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులతో కలిసి పిడిఎస్‌యు కరపత్రాలు విడుదల

కనేకల్, ఆగస్టు 30, మనం న్యూస్: సెప్టెంబర్ 8, 9, 10 తేదీలలో తిరుప తిలో జరిగే పిడిఎస్‌యు రాష్ట్ర విద్య వైజ్ఞానిక శిక్షణ తరగతులను విజయవం తం చేయాలని కనేకల్ మండలం ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులతో కలిసి బుధవారం పిడిఎస్‌యు జిల్లా ఉపాధ్యక్షులు మల్లెల ప్రసాద్ కోరారు. ఈ సందర్భంగా మల్లెల ప్రసాద్ మాట్లాడు తూ.. ప్రస్తుతం మోడీ ప్రభుత్వం నూతన జాతీయ విద్యా విధానం తెచ్చిన 10+2+3కి బదులుగా 5+3+3+4 తీసుకు వస్తున్నది. ప్రైవేటీక రణ, కార్పొరేటీకరణ, కాసాయికరణ చేసి కుట్ర పన్నుతున్నది. కాబట్టి విద్యార్థులకు సామాజిక స్పూర్తినిచ్చే పోలే భగత్ సింగ్, అంబేద్కర్, పెరియర్,వంటి వారి జీవిత చరిత్రలను అలాగే డార్విన్ సిద్ధాం తాలను పాఠ్యాంశాల నుండి తొలగిస్తున్నది. మరోవైపు బ్రిటిష్ వారికి తొత్తుగా వ్యవహరించి సావర్కర్ జీవిత చరిత్రను చేర్చి దేశ చరిత్రను వక్రీకరిస్తు న్నది. ఈ నేపథ్యంలో బాల్యం నుంచి విద్యార్థుల మెదడులోకి మతతత్వ భావజాలం నింపుతోంది. జ్యోతిష్యం వాస్తు కోర్సుల పేర్లతో విద్యార్థులు మూఢనమ్మకాలను పెంచి పోషిస్తున్నది. విశ్వవిద్యాలయం ప్రతిపత్తిని దెబ్బ తీయడానికి యూజీసీ చేసిన ముసాయిధిని తిరస్కరించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఖాళీగా ఉన్న 2 లక్షల 37 వేల ఉ ద్యోగాలను భర్తీ చేయడానికి ప్రతి ఏటా జనవరిలో జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని చెప్పింది. కానీ నిరుద్యోగులను నట్టేట ముంచినది.3,4,5 తరగతు లను హైస్కూల్లో విలీనం చేసి ప్రాథమిక పాఠశాలలను మూసివేశారు. బస్సు సౌకర్యాలు లేక విద్యార్థులు పెద్ద సంఖ్యలో చదువులు మానేశారు. కామన్ ఎం ట్రె గీన్స్ నిర్వహించి రాష్ట్రవ్యాప్తంగా విశ్వవిద్యాలయాలలో 50 శాతం పీజీ సీ ట్లు కూడా భర్తీ కావడం లేదు. జీవో నెంబర్ 77ని తీసుకొచ్చి పీజీ విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ పథకాన్ని రద్దు చేశారు.ఆయా మండలాలలో కొ త్తగా ప్రారంభించిన ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అధ్యాపకులు లేక సత మతమవుతున్నారు. రాష్ట్రంలో విద్యారంగ సమస్యలపై కార్యచరణను రూపొం దించుకునే దశల వారికి ఉద్యమాలు చేస్తామని వైసిపి ప్రభుత్వాన్ని హెచ్చరిం చారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్‌యు నాయకులు సాయితేజ, వర్ధన్, కైసర్, నవాజ్, ముద్దస్సర్, వాసిన్, మహమ్మద్ భాష, నవీద్, నరసింహ, అబ్బాస్ పాల్గొన్నారు.

నేడు శ్రీ విఖనసాచార్యుల సన్నిధికి శ్రీ మలయప్పస్వామి

- పౌర్ణమి గరుడ సేవ రద్దు

తిరుమల, అగస్ట్ 30, మనం న్యూస్: ఆగస్టు 31న గాయత్రి జపాన్ని పురస్కరించుకుని శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ మలయప్ప స్వామివారు గురువారం సాయంత్రం సహస్ర దీపాలంకార సేవ అ నంతరం ఉత్తర మాడ వీధిలో గల శ్రీ విఖనసాచార్యుల సన్నిధికి వేంచేపు చేయనున్నారు. బుధవారం విఖనస మహర్షి జయంతి జరిగింది. ఆ మరుసటి రోజు స్వామి, అమ్మవార్లు విఖనసాచార్యుల సన్నిధికి వేంచేపు చేయ డం ఆనవాయితీగా వస్తోంది. ఈ సందర్భంగా అక్కడ ఆస్థానం నిర్వహించి నివేదన చేపడతారు. శ్రీవారి ఆలయంలో వైఖానస ఆగమం ప్రకారం నిత్యకైంకర్యాలు, సేవలు, ఉ త్సవాలు జరుగుతాయి. ఈ వైఖానస ఆగమశాస్త్రాన్ని విఖనస మ హర్షి రచించారు. ఈ ఉత్సవం కారణంగా ఆగస్టు 31న గురువా రం జరగాల్సిన పౌర్ణమి గరుడ సేవను టీటీడీ రద్దు చేసింది. భ క్తులు ఈ విషయాన్ని గమనించాల్సిందిగా కోరడమైనది.

ఇళ్ల నిర్మాణాల వారాంతపు పురోగతిపై ప్రత్యేక దృష్టి సారించండి

- జిల్లా ఇంఛార్జి కలెక్టర్ నారపురెడ్డి మౌర్య

కర్నూలు, ఆగస్టు, 30, మనం న్యూస్ : ఇళ్ల నిర్మాణాలలో వారాంతపు పురోగతిపై ప్రత్యేక దష్టి సారించాలని జిల్లా ఇంఛార్జి కలెక్టర్ నారపురెడ్డి మౌర్య హౌసింగ్ అధికారులను ఆదేశించారు.కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాలులో నవరత్నాలు-పేదలందరికీ ఇళ్ల నిర్మాణాల పురోగతిపై హౌసింగ్ అధికారులతో జిల్లా ఇంఛార్జి కలెక్టర్ నారపురెడ్డి మౌర్య సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా ఇంఛార్జి కలెక్టర్ మాట్లాడుతూ హౌసింగ్ అధికారులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు సమన్వయంతో ఇళ్ల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఆప్షన్-3 ఇళ్ల నిర్మాణాలను కూడా సంబంధిత కాంట్రాక్టర్లచే వేగవంతంగా పూర్తి చేసేలా చూడాలన్నారు. కౌతాళం మండలంలో ఇళ్ల నిర్మాణాలను పెంచే దిశగా చర్యలు చేపట్టాలన్నారు. ఇళ్ల నిర్మాణాలు పూర్తి అయిన వాటికి త్వరితగతిన విద్యుత్ సరఫరా అందజేయాలన్నారు. ఇళ్ల నిర్మాణాలు త్వరితగతిన పూర్తి చేసేందుకు గాను స్వయం సహాయక సంఘాల మహిళల ద్వారా బ్రిక్ ప్లాంట్స్ ఏర్పాటు చేసేలా సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకోవాలని జిల్లా ఇంఛార్జి కలెక్టర్ సూచించారు. ఆదోని లేఅవుట్ పరిసరాల్లో విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణం జరుగుతున్నందున పనులలో కొంత మేరకు జాప్యం జరిగింది హౌసింగ్ అధికారులు జిల్లా ఇంఛార్జి కలెక్టర్‌కు తెలుపగా ప్రత్యామ్నాయంగా వేరొక చోట నుండి లైన్ ఏర్పాటు చేసుకొని పనులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఆలూరు, చిప్పగిరి మండలాల నందు బేస్మెంట్ లెవెల్‌లో ఉన్న నిర్మాణాలను రూఫ్ లెవెల్‌కు వచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఓర్వకల్లు లేఅవుట్ నందు పూర్తి అయిన ఇళ్ల నిర్మాణాలకు అన్ని రకాల మౌలిక సదుపాయాలు అందజేయడంతో పాటు రూఫ్ లెవెల్ స్థాయిలో ఉన్న నిర్మాణాలను పూర్తి చేయడంతో పాటు ఆర్సి నిర్మాణాన్ని కూడా త్వరితగతిన పూర్తి చేయాలని పంచాయతీ రాజ్ ఎస్ఈ ని జిల్లా ఇంఛార్జి కలెక్టర్ ఆదేశించారు. ఇళ్ల నిర్మాణాలకు అవసరమైన ఇసుక సరఫరాలో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని జిల్లా ఇంఛార్జి కలెక్టర్ అడుగగా, ఇసుకకు సంబంధించి ఎటువంటి ఇబ్బంది లేదని హౌసింగ్ అధికారులు తెలిపారు. సమావేశంలో హౌసింగ్ స్పెషల్ ఆఫీసర్ మల్లిఖార్జునుడు, పంచాయతీ రాజ్ ఎస్ఈ సుబ్రమణ్యం, హౌసింగ్ ఇంఛార్జి పిడి సిద్ధలింగ మూర్తి, ఈఈ నాగరాజు, ఆదోని, ఎమ్మిగనూరు మండలాల హౌసింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

వర్షాభావ పరిస్థితులు వల్ల నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

- ఏపీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి తిమ్మయ్య డిమాండ్

హోళగుంద, ఆగస్టు 30, మనం న్యూస్: వర్షభావ పరిస్థితుల వల్ల నష్టపోయిన రైతులను ఆదుకోవాలని ఆంధ్రప్రదేశ్ రైతుసంఘం జిల్లా కార్యదర్శి తిమ్మయ్య, సిపిఐ మండల కార్యదర్శి మారెప్ప, రైతు సంఘం మండల కార్యదర్శి కష్ణయ్య, మౌలా సాబ్ డిమాండ్ చేశారు. వర్షాలు కురవక నష్టపోయిన పంట పొలాలను బుధవారం నాడు సిపిఐ మండల సమితి ఆధ్వర్యంలో పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జూన్, జులై మాసాలలో అరకొర వర్షాలు కురవడం తో పంటలులి పెరగలేదని, ఆగస్టు మాసంలో అసలే వర్షాలు లేక పత్తి, వేరుశెగ, సజ్జ, జొన్న, కంది, ఆముదం పంటలు ఏమాత్రం ఎదుగుదల లేక,పూత,కాయలు లేక ఏ మాత్రం పంట దిగుబడి వచ్చే పరిస్థితి లేదని అన్నారు.పత్తి వేరుశెగ, జొన్న, సజ్జ, ఆముదం పంటలను సాగుచేయడానికి సుమారుగా ఎకరానికి ముప్పై వేల నుండి యాభై వేలు వరకు ఖర్చు అవుతుంది అని అన్నారు. గత మూడు సంవత్సరాల నుండి పంటలు పండక పెట్టుబడులుకు వడ్డీలేక రైతు సుంకమ్మ అనే మహిళ తన కొడుకులు పెట్టుబడి పెట్టలేక అప్పులపాలై పురుగులు మందు తాగే పరిస్థితి వచ్చిందిని ఆమె బాధతో ఆవేదన వ్యక్తం చేశారు. వ్యాపారుల దగ్గర అప్పులు చేసిన అప్పులకు వడ్డీ చెల్లించే పరిస్థితి లేదని అన్నారులిఅందుకనే పంటలు సాగుచేసి నష్టపోయిన రైతులను ఆదుకోవాలని అలాగే 60 సంవత్సరాల పైబడిన కౌలు రైతులకు నెలకు 5000 పింఛన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు ఇబ్రహీం, సలాం సాబ్, ఇనాయత్, మల్లికార్జున, రుద్ర గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థినులను తోబుట్టుల్లాగా చూసుకుంటున్న జగనన్న

- కంగాటి శ్రీదేవి

వెల్దుర్తి, ఆగష్టు 30, (మనంన్యూస్):విద్యార్థినులను సొంత తోబుట్టుల్లాగా చూసుకుంటున్న ముఖ్యమంత్రి జగనన్న పట్ల రాష్ట్రంలోని విద్యార్థినులు చూపిస్తున్న ఆదరణ వెలకట్టలేని అభిమానమని పత్తికొండ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి అన్నారు. బుధవారం అన్నా. చెల్లెలు అనుబంధానికి ప్రతీకగా నిలుస్తున్న రక్షాబంధన్ సందర్భంగా వెల్దుర్తి పాఠశాలల విద్యార్థినిలు ఎమ్మెల్యే శ్రీదేవి ఆధ్వర్యంలో జగనన్నకు వినూత్న రీతిలో శుభాకాంక్షలు తెలిపారు. క్రీడా మైదానంలో రక్షాబంధన్ ఆకారంలో విద్యార్థులు ఏర్పడి రాష్ట్రానికి రక్ష జగనన్న అంటూ నినాదాలు చేశారు. పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థినుల భవిష్యత్తును దష్టిలో ఉంచుకుని యోగక్షేమాలుతెలుసుకుంటూ అనేక కార్యక్రమాలు చేపడుతున్న ముఖ్యమంత్రి జగనన్న ప్రభుత్వంలో ఎమ్మెల్యేగా ఉంటూ సేవలందించే భాగ్యం కలిగినందుకు గర్వంగా ఉందని తెలుపుతూ రాఖీ పౌర్ణమి సందర్భంగా జగనన్నకు ఎమ్మెల్యే శ్రీదేవి ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం మండల కేంద్రమైన వెల్దుర్తి మహిళ సమాఖ్య ఆఫీస్ ప్రాంగణంలో లబ్ధిదారులకు పెరటి కోళ్ల పంపిణీ కార్యక్రమంలో పత్తికొండ శాసనసభ్యురాలు కంగాటి శ్రీదేవి పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో మహిళలకు జీవనోపాధులలో భాగంగా వెల్దుర్తి మండలానికి100 యూనిట్లను, లబ్ధిదారులకు పంపిణీ చేయడం చేశారు.ప్రతి మహిళ జీవనోపాధులలో భాగంగా ప్రతి యూనిట్ ద్వారా గుడ్లు,మాంసం విక్రయించుకొని సంవత్సరానికి సుమారుగా రూ 50000/- ఆదాయం పొందవచ్చునని ఈ అవకాశాన్ని బాలింతలు, రెండు సంవత్సరాల లోపు పిల్లల తల్లులు, మహిళలు తప్పకుండ వినియోగించుకోవలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసిదాదిపోగు సుంకన్న,వైఎస్సార్ పార్టీ నాయకులు, అధికారులు, సిబ్బంది, ఎపియం, సిసిలు, వివోఏలు లబ్ధిదారులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

నాణ్యత లోపంతో ఎస్ఎస్ ట్యాంక్ కుంగుబాటు

- గతంలో పని చేసిన కాంట్రాక్టర్‌పై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలి
- కెపాసిటీ తగ్గ నిర్మాణం జరగలేదు

ఆదోని, ఆగస్టు 30, మనం న్యూస్: రెండవ ముంబాయిగా పేరుగాంచిన ఆదోని పట్టణంలోహౌ ప్రజలు ఎదుర్కొంటున్న తాగునీటి ఎద్దడిని పరిష్కరించేందుకు దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి 2004లో 104 బసాపురం ఎస్ఎస్ ట్యాంకును రూ,,20 కోట్ల వ్యయంతో నిర్మాణం చేపట్టడం జరిగిందని,గతంలో పనిచేసిన శాఖా పరమైన అధికారులు, పాలకులు, కాంట్రాక్టర్ తో కుమ్మక్కై నాసిరకమైన పనులు చేపట్టడంతో ఎస్ఎస్ ట్యాంక్ రివిట్మెంట్ వాల్ కుంగబాటకు గురైందని ఆర్సిసి రాష్ట్ర అధ్యక్షుడు రాజన్న,ఆర్సిసి రాష్ట్ర కార్యనిర్వాక అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి అన్నారు. బుధవారం కుంగబాటకు గురైన ఎస్ఎస్ స్టాక్ నిర్మాణాన్ని ఆర్సీసీ ఆధ్వర్యంలో సందర్శించారు. ఈ సందర్భంగా విలేకరులతో వారు మాట్లాడుతూ నేటి వసతి కెపాసిటీ తగ్గట్టు కట్ట నిర్మాణం జరగలేదని, కట్ట నిర్మాణం సందర్భంలో రోలింగ్ జరపకుండా ఏవిధంగా నిర్మాణం చేపడతారని నిలదీశారు.కట్ట నడిబొడ్డున బీట్లు ఏర్పడి కుంగిపోయేందుకు సిద్ధంగా ఉందని, ఫ్లోటింగ్ వైపు కట్ట కుంగిపోయి నెలరోజులు గడుస్తున్నా ఎందుకు పాలకులు అధికారులు మౌనం పాటిస్తున్నారని ప్రశ్నిస్తున్నారు. కట్ట నిర్మాణంలోపంతో తరచుగా సమస్యలు ఎదురవుతున్నాయని, పట్టణ ప్రజల దాహార్తిని ఏ విధంగా తీరుస్తారని ప్రశ్నించారు. అధికారులు పాలకుల, పర్సెంటేజీలతోనే నాసిరకమైన పనులు చోటు చేసుకుంటున్నాయని వ్యాఖ్యానించారు. పాలకులు, శాఖాపరమైన అధికారులు చేసిన తప్పిదాలకు మునిసిపల్ కమిషనర్‌పై మాత్రమే ఎందుకో రాద్ధాంతం చేస్తారని, (కలగుల్ల ఎలుకలు)అన్నట్టు వైఖరిని చాటుకోవడం సరైనది కాదని సామెత రూపంలో తెలియజేశారు. ప్రస్తుత జనాభా పెరుగుదలకు అనుగుణంగా ఒక టీఎంసీ నీటిని నిలుపుకునే విధంగా కట్ట నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు. పక్కనే ఎల్ఎల్సీ కాలువ ప్రవహిస్తున్న పట్టణ ప్రజలకు సంపూర్ణమైన త్రాగునీరు అందించడంలో పాలకులు విఫలం చెందారన్నారు. పట్టణ సరిహద్దున ఉన్న కాలనీలకు వారానికి ఒక్కోసారి కూడా త్రాగునీరు అందించడం కఠినమైన చర్యగా భావిస్తామన్నారు. జరిగిన అవినీతిపై మునిసిపల్ అధికారులు విచారణ చేపట్టి శ్వేత పత్రం విడుదల చేయాలని కోరారు.సీఎం జగన్ మోహన్ రెడ్డి గతంలో పనిచేసిన కాంట్రాక్టర్‌పై రికవరీ చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. పట్టణ ప్రజలు ఆయా కాలనీలలో అధికారులపై పాలకులపై తిరగబడితే తప్ప తాగునీటి సమస్య పరిష్కారం అయ్యే ప్రసక్తి లేదని చెప్పుకొచ్చారు.104 బసాపురం గ్రామానికి పొంచి ఉన్న ప్రమాదంబీ గతంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి నేతత్వంలో 104 బసాపురం గ్రామ రైతుల పంట పొలాలను కొనుగోలు చేసి పట్టణ దాహార్తి తీర్చేందుకు 150 ఎకరాల విస్తీర్ణంలో ఎస్ ఎస్ ట్యాంకును నిర్మాణం చేపట్టడం జరిగిందని శ్రీకాంత్ రెడ్డి అన్నారు.పొలాలను త్యాగం చేసిన గ్రామానికి త్రాగునీరు అందించలేని దౌర్భాగ్య పరిస్థితిలో పాలకులు ఉన్నారన్నారు.ప్రస్తుతం ఎస్ ఎస్ ట్యాంకు కంగిపోవడంతో 104 బసాపురం గ్రామానికి, ట్యాంకు చుట్టుపక్కల ఉన్న పంట పొలాలకు ప్రమాదం పొంచి ఉందని చెప్పుకొచ్చారు.మునిసిపల్ అధికారులు, పాలకులు మేల్కొని సంక్షోభం నెలకొనక ముందే సమస్యను సరిదిద్దే విధంగా ముందస్తు జాగ్రత్తలతో ఎస్ఎస్ ట్యాంక్ మరమ్మత్తులను చేపట్టాలని డిమాండ్ చేశారు. ఎస్ఎస్ ట్యాంక్ సందర్శనలో రాజ్ కుమార్,షేక్ షావలి, బద్రి స్వామి, మంజు స్వామి, జగదీష్, బసాపురం గ్రామ రైతులు శేఖర్, వీరేష్ తదితరులు ఉన్నారు.

శ్రీ రాఘవుని సన్నిధిలో ఆధ్యాత్మిక పరిమళం

- మూల రఘుపతికి సంస్థాన పూజలు
- నేడు పూర్వరాధన
- ముఖ్య అతిథిగా గవర్నర్ రాక

మంత్రాలయం,ఆగస్టు 30, (మనం న్యూస్) : ప్రసిద్ధ పావన క్షేత్రం మంత్రాలయం శ్రీ రాఘవేంద్ర స్వామి సన్నిధిలో నిత్యం వేద మంత్రాలతో ఆధ్యాత్మిక పరిమళాలు వెదజల్లుతోంది. రాఘవేంద్రుని సప్తరాత్రోత్సవాలను పురస్కరించుకొని, రెండవ రోజు బుధవారం పీఠాధిపతి సుభుదేంద్ర తీర్థులు ఆధ్వర్యంలో, సంస్థాన పూజల్లో భాగంగా మూల రఘుపతి దేవునికి విశేష పంచామతాభి షేకం, నిర్మల్య అభిషేకం, వేద వ్యాసుల పూజలు చేశారు. అంతకు ముందు రాఘవేంద్రుడి మూల బందావనానికి నిత్య, విశేష అభిషేక పూజలు నిర్వహించారు. బందావనానికి పట్టు వస్త్రాలు, స్వర్ణ కవచాలు, ప్రత్యేక పుష్పాలతో అలంకరించి ప్రత్యేక హారతి ఇచ్చారు. మత్తిక బందావనాన్ని, స్వర్ణ పల్లకిలో ఉంచి మఠం ప్రాకారంలో ఘనంగా ఊరేగించారు. భక్తులు ముందుగా గ్రామ దేవత మంచాలమ్మను దర్శించుకుని, రాఘవేంద్ర స్వామి మూల బందావనాన్ని దర్శించుకున్నారు. ప్రహ్లాద రాయులను, పల్లకి సేవ, కొయ్య, వెండి, బంగారు, నవరత్న రథోత్సవాలపై ఉంచి మఠం ప్రాకారంలో అశేష భక్తుల నడుమ ఘనంగా ఊరేగించారు. ఉత్సవ మూర్తికి ఉయ్యాల సేవ చేసి హారతి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రపతి అవార్డు గ్రహీత, పండిత కేసరి, డాక్టర్,, రాజా ఎస్ గిరియాచార్యులు, ఏఏఓ మాధవశెట్టి, మేనేజర్లు ఎస్కే శ్రీనివాస్ రావు, వెంకటేష్ జోషి, ధార్మిక ఇంచార్జి శ్రీ జి శ్రీపతి, సహాయ మేనేజర్ ఐపి నరసింహ మూర్తి, ప్రిన్సిపాల్ వాదిరాజాచార్, ఇంజనీర్ సురేష్ కోనాపూరు, ధార్మిక సిబ్బంది వ్యాసరాజాచార్, కుర్డి జయ తీర్థాచార్, జే. ప్రహ్లాద, గిరి స్వామి, విజయీంద్ర ఆచార్ తదితర మఠం అధికారులు, పండితులు, అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.

నేడు పూర్వారాధన:

సప్త రాథోత్సవాలలో భాగంగా మూడవ రోజు గురువారం పూర్వారాధన పురస్కరించుకొని రాఘవేంద్ర స్వామి మూల బందావనానికి విశేష అభిషేక పూజల నిర్వహిస్తారు . పూర్వరాధనకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ ముఖ్య అతిథులుగా హాజరుకానున్నారు. సాయంత్రం మంత్రాలయం చేరుకుని శ్రీ రాఘవేంద్ర స్వామి మూల బందావనాన్ని దర్శించుకోనున్నారు. యోగీంద్ర కళామంటపలో గవర్నర్ కు పీఠాధిపతి శ్రీ సుబుధేంద్ర తీర్థులు శ్రీ రాఘవేంద్ర అనుగ్రహ ప్రశస్తి అవార్డును ప్రధానం చేయనున్నారు. ఈ కార్యక్రమానికి జిల్లా నుంచి ప్రధాన అధికారులు వస్తున్నట్లు సమాచారం.

మత్తు పదార్థాల నివారణపై పకడ్బందీ చర్యలు

- జిల్లా ఇంఛార్జి కలెక్టర్ నారపురెడ్డి మౌర్య

కర్నూలు, ఆగస్టు 30, మనం న్యూస్ : మత్తుపదార్థాల నియంత్రణకు పకడ్బందీ చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను జిల్లా ఇంఛార్జి కలెక్టర్ నారపురెడ్డి మౌర్య ఆదేశించారు.బుధవారం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాలులో మత్తుపదార్థాల నియంత్రణపై సెబ్ అదనపు ఎస్పీ కష్ణకాంత్ పటేల్‌తో కలిసి సంబంధిత అధికారులతో జిల్లా ఇంఛార్జి కలెక్టర్ నారపురెడ్డి మౌర్య సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా ఇంఛార్జి కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని ప్రాంతాల్లోని పాఠశాలలు, కళాశాలల్లో మత్తు పదార్థాల వల్ల కలిగే అనర్థాలపై విద్యార్థులకు పూర్తి అవగాహన కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని రెవెన్యూ, విద్యా శాఖ అధికారులను ఆదేశించారు..డిఈఓ వివరణ ఇస్తూ పాఠశాలలోని పిఈటిల ద్వారా ప్రతి శనివారం విద్యార్థులకు వారికి అవగాహన తరగతులను నిర్వహిస్తున్నామన్నారు. మెడికల్ షాపులలో డ్రగ్ కంటెంట్ ఉన్న మందులను డాక్టర్ల ప్రిస్క్రిప్షన్ మేరకే అమ్మకాలు జరపాలని జిల్లా ఇంఛార్జి కలెక్టర్ ఆదేశించారు. కర్నూలు రూరల్ డ్రగ్ ఇన్స్పెక్టర్ వివరణ ఇస్తూ డ్రగ్ కంటెంట్ ఉన్న మందుల విక్రయం చేసేటప్పుడు ఒక ప్రత్యేక రిజిస్టర్ నిర్వహించడం జరుగుతుందని, సంబంధిత రిజిస్టర్లను తనిఖీ చేయడంతో పాటు వెటర్నరీ షాపులను కూడా తనిఖీ చేయడం జరుగుతుందని, గత సమావేశం నుంచి ఇప్పటి వరకు 40కి పైగా మెడికల్ షాపులను తనిఖీ చేయడం జరిగిందని డ్రగ్ ఇన్స్పెక్టర్ తెలిపారు.. సంబంధిత తనిఖీ నివేదికను మరుసటి సమావేశంలో పొందుపరచాలని జిల్లా ఇంఛార్జి కలెక్టర్ ఆదేశించారు. ఆర్టీసీ బస్సులలో మత్తు పదార్థాల రవాణా తనిఖీల పట్ల డ్రైవర్లకు, కండక్టర్లకు పెద్ద ఎత్తున అవగాహన కల్పిస్తున్నామని ఆర్టీసీ ఆర్ఎం జిల్లా ఇంఛార్జి కలెక్టర్ కు తెలిపారు. కార్యక్రమంలో డిఆర్ఓ నాగేశ్వరరావు, డిఎఫ్ఓ పి.శివశంకర్ రెడ్డి, సిఐ గుణశేఖర్ బాబు, సాంఘిక సంక్షేమ శాఖ జేడీ లక్ష్మి దేవి, అదనపు జిల్లా వైద్యాధికారి డాక్టరు ఎల్.భాస్కర్, కర్నూలు రూరల్ డ్రగ్ ఇన్స్పెక్టర్ పర్వీన్, రవాణా శాఖ డిప్యూటీ కమీషనర్ శ్రీధర్, ఆర్టీసీ ఆర్ఎం రామం, డిఈఓ రంగారెడ్డి, కార్మిక శాఖ అధికారులు పాల్గొన్నారు.

వాల్మీకులు రాజకీయంగా ఎదగాలి

- మంత్రాలయంలో వాల్మీకి మహర్షి విగ్రహానికి రూ.1.50లక్షల విరాళం
- మాధవరం రాఘవేంద్ర రెడ్డి

మంత్రాలయం, ఆగస్టు 30, మనం న్యూస్: మంత్రాలయం నియోజకవర్గంలో వాల్మీకులు రాజకీయంగా ఎదగాలని దివంగత నేత మాజీ కేడిసిసి బ్యాంకు చైర్మన్ మాధవరం రామిరెడ్డి తనయులు రాఘవేంద్ర రెడ్డి, మాజీ సర్పంచ్ రఘునాథ్ రెడ్డి, రామకష్ణ రెడ్డిలు అన్నారు. బుధవారం మండల పరిధిలోని మాధవరం వారి స్వగహంలో మంత్రాలయంలో వాల్మీకి మహర్షి విగ్రహం ఏర్పాటుకు రూ. లక్ష 50 వేలు నగదును వాల్మీకి నాయకులకు విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజకవర్గంలో వాల్మీకులందరు ఐక్య మత్యంతో రాజకీయంగా ఎదగాలని కోరారు. వాల్మీకుల అభివద్ధికి తమ వంతు సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు .అనంతరం రామిరెడ్డి తనయులు రాఘవేంద్ర రెడ్డి, మాజీ సర్పంచ్ రఘునాథ్ రెడ్డి, రామకష్ణ రెడ్డిలను వాల్మీకి నాయకులు శాలువ కప్పి పూల మాలలతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ పులుకుక్కు రాఘవేంద్ర, ఎంపిటిసి సభ్యులు బోయ వెంకటేష్, డీసి తిమ్మప్ప, కాశీం, మిడిగలదిన్నే రామాంజీ, మేకల నర్సింహులు, వాల్మీకి నాయకులు ఉన్నారు.

ఎస్సీవర్గీకరణకై రాష్ట్ర ప్రభుత్వం తీర్మానం చేయాలి

- ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కోకన్వీనర్ వెంకటేశ్వర్లు మాదిగ

ఆలూరు ఆగస్టు 30 మనం న్యూస్: ఎస్సీ వర్గీకరణ రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక తీర్మానం చేయాలని ఎం ఆర్ పి ఎస్ రాష్ట్ర కోకన్వీనర్ వెంకటేశ్వర్లు మాదిగ అన్నారు . ఎస్సీ సామాజిక వర్గంలోనే మాదిగ మాదిగ ఉప కులాలకు విద్యా ఉద్యోగ ఆర్థిక రంగాలలో సామాజిక న్యాయం జరగాలంటే డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగ ఫలాలను సమానంగా దక్కాలంటే ఆర్టికల్ 341 రాజ్యాంగ సవరణ ద్వారా పార్లమెంటులో చట్టం చేసి ఎస్సి ఏ బి సి డి వర్గీకరణను చేయాలని అందుకు కేంద్ర ప్రభుత్వంపై రాష్ట్ర ప్రభుత్వం ఒత్తిడి తీసుకొచ్చే విధంగా ప్రత్యేక చొరవ చూపాలని డిమాండ్ చేశారు. 29 సంవత్సరాల నుండి ఏబీసిడి వర్గీకరణ కొరకు ఎన్నో ఉద్యమాలు చేస్తున్నప్పటికీ అటు కేంద్ర ప్రభుత్వం,రాష్ట్ర ప్రభుత్వము కానీ ఏ మాత్రం చొరవ చూపకుండా నిర్లక్ష్యం వహించడం సమంజసం కాదని విమర్శించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రాజకీయంగా సామాజికంగా అన్ని రంగాలలో జనాభా దామాషా ప్రకారంగా అన్ని రంగాలలో అవకాశాలు కల్పించాలని, లేనిపక్షంలో ఆధ్వర్యంలో చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ పులికొండ మాదిగ ,ఎంఇఎఫ్ రాష్ట్ర కోకన్వీనర్ శ్రీరాములు మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు మారెళ్ళ చిన్న అంజి మాదిగ, తదితరులు పాల్గొన్నారు.

తితిదే ఆధ్వర్యంలో సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతం

గోనెగండ్ల, ఆగస్టు 30, (మనం న్యూస్): నిజ శ్రావణమాస పూర్ణిమా సందర్భంగా, గురువారం ఉదయం 9-00 గంటలకు తిరుమల తిరుపతి దేవస్థానము ఆధ్వర్యంలో హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ ద్వారా గోనెగండ్ల మండలం,హెచ్. కైరవాడి గ్రామంలోని శ్రీ రామాలయం నందు సామూహిక శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతం ఏర్పాటు చేసినట్లు తిరుమల తిరుపతి దేవస్థానముల హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి తెలిపారు. ఇందుకు సంబంధించిన బ్యానర్‌ను శ్రీరామ భక్త సమాజంతో కలిసి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతంలో భక్తులు అందరూ పాల్గొని స్వామి వారి కపకు పత్రులై, స్వామి సేవ చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీరామాలయ కమిటీ అధ్యక్షులు కె.శ్రీనివాసులు రెడ్డి, కార్యదర్శి జయంతి సత్యనారాయణ శ్రేష్టి, అర్చకులు తరిమెళ్ళ జనార్దనయ్య, శంకరయ్య, రమణయ్య, ఆలయ కమిటీ సభ్యులు వెంకటేశ్వరాచారి, ధర్మజాగరణ ప్రముఖ్ డమాం జగదీష్, వి. నరసింహులు, కె. కౌలుట్ల, కె. కష్ణమూర్తి ఆచారి, సి.జయరాముడు, బి శ్రీనివాసులు, కె. శ్రీనివాసులు, బి దుర్గన్న, బి.దేవశర్మ, రంగారెడ్డి, కె.కాళిదాసాచారి, వి మల్లికార్జున, బి.శివరాముడు తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన రైతులకు బ్యాంకు రుణాలు

- సిసిఆర్సి కార్డులున్న కౌలు రైతులకు బ్యాంకుల నుండి త్వరితగతిన రుణాలు ఇప్పించే విధంగా చర్యలు చేపట్టండి
- జిల్లా ఇంఛార్జి కలెక్టర్ నారపురెడ్డి మౌర్య

కర్నూలు, ఆగస్ట్ 30, మనం న్యూస్ : సిసిఆర్సి కార్డులు ఉన్న కౌలు రైతులకు బ్యాంకుల నుండి త్వరితగతిన రుణాలు ఇప్పించే విధంగా చర్యలు చేపట్టాలని వ్యవసాయ శాఖ అధికారులను జిల్లా ఇంఛార్జి కలెక్టర్ నారపురెడ్డి మౌర్య అదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులతో జిల్లా ఇంఛార్జి కలెక్టర్ నారపురెడ్డి మౌర్య సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఇంఛార్జి కలెక్టర్ మాట్లాడుతూ సిసిఆర్సి కార్డ్స్ కి సంబంధించి అర్హత ఉన్న కౌలు రైతులకు రుణాలు ఇప్పించడంలో చాలా తక్కువ పురోగతి ఉందని బ్యాంకర్స్‌తో మాట్లాడి వారికి రుణాలు ఇప్పించే విధంగా చర్యలు చేపట్టాలని వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. వర్షపాతం నమోదు తక్కువగా కావడం వల్ల బెట్ట పరిస్థితులు ఏర్పడిన ప్రాంతాల్లో రైతు భరోసా కేంద్రాల ద్వారా 19- 19-19, పొటాషియం నైట్రేట్, యూరియా వాడకం పట్ల రైతులకు ఎక్కువగా అవగాహన కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా వ్యవసాయ శాఖ అధికారిని ఆదేశించారు. పిఎం కిసాన్‌కి సంబంధించి అర్హులైన కొంతమంది రైతులు వారి ఖాతా నెంబర్లకు ఆధార్ సీడింగ్ చేయించుకోలేదని, వారి జాబితాను తహసిల్దార్ కార్యాలయాలకు పంపించి వారితో సమన్వయం చేసుకొని ఆధార్ సీడింగ్ చేయించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇంకా అర్హులైన కౌలు రైతులు ఎవరైనా ఉంటే వారికి సిసిఆర్సి కార్డ్స్ ఇప్పించే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ క్రాప్ బుకింగ్ కి సంబంధించి ఇంతవరకు 37 శాతం చేశారని అందులో పురోగతి సాధించే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. వర్షాధార అభివద్ధి పథకం కింద జిల్లాకు 26 మిల్లెట్ ప్రాసెసింగ్ యూనిట్లు మంజూరయ్యాయని, వీటిని గైడ్లైన్స్ ప్రకారం గ్రౌండింగ్ చేయాలని ఇంఛార్జి కలెక్టర్ ఆదేశించారు . ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్‌కి సంబంధించి పత్తికొండ ప్రాంతంలో టమోటా ప్రాసెసింగ్ యూనిట్ కు స్థలాన్ని గుర్తించడం జరిగిందని అందుకు సంబంధించిన అడ్వాన్స్ పొసెషన్ సర్టిఫికెట్ తీసుకోవాలని ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటీ ఈడిని ఇంఛార్జి కలెక్టర్ ఆదేశించారు. పశుసంవర్ధక శాఖకు సంబంధించి పశు సంచార వాహనాల ద్వారా పశువులకు మెరుగైన వైద్య సేవలు అందే విధంగా చర్యలు తీసుకోవాలని పశుసంవర్ధక శాఖ అధికారిని ఇంఛార్జి కలెక్టర్ ఆదేశించారు. మార్కెటింగ్ శాఖకు సంబంధించి మల్టీ పర్పస్ ఫెసిలిటేషన్ సెంటర్ల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేసి సంబంధిత అధికారులకు హ్యాండ్ ఓవర్ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని మార్కెటింగ్ డిఈ ని ఇంఛార్జి కలెక్టర్ ఆదేశించారు. సమీక్షలో వ్యవసాయ శాఖ అధికారి వరలక్ష్మి, ఏపీఎంఐపీ పిడి ఉమాదేవి, పశుసంవర్ధక శాఖ అధికారి డా.రామచంద్రయ్య, ఉద్యాన శాఖ అధికారి రామాంజనేయులు, ఏ డి ఏ లు తదితరులు పాల్గొన్నారు.

పారదర్శకమైన ఓటర్ల జాబితాను రూపొందించండి

- ఇంటింటి ఓటర్ల పరిశీలన వంద శాతం జరగాలి
- ఈఆర్‌ఓలు,ఏఈఆర్వోలను ఆదేశించిన జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సమూన్

నంద్యాల, ఆగస్టు 30, మనం న్యూస్ : ఓటర్ల జాబితాలో ఎలాంటి తప్పులకు తావివ్వకుండా పారదర్శకమైన ఓటర్ల జాబితా రూపకల్పనకు ఎలక్ట్రోరల్ రిజిస్ట్రేషన్ అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సమూన్ ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో స్వచ్ఛమైన ఓటర్ల జాబితా రూపకల్పనపై ఈఆర్వో, ఏఈఆర్వోలు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి, డిఆర్ఓ పుల్లయ్య, అన్ని నియోజకవర్గాల ఈఆర్వో, ఏఈఆర్వోలు, కాంగ్రెస్ పార్టీ తరపున సయ్యద్ రియాజ్ భాష, తెలుగుదేశం పార్టీ తరపున శివరామిరెడ్డి, సిపిఐఎం ప్రతినిధి పూల నరసింహులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సమూన్ మాట్లాడుతూ భారత ఎన్నికల సంఘం నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం ఓటర్ల జాబితాలో ఎలాంటి తప్పులకు తావివ్వకుండా పారదర్శకమైన ఓటర్ల జాబితా రూపకల్పనకు ఈఆర్వో, ఏఈఆర్వోలు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆదేశించారు. బిఎల్ఓలు ఇంటింటికీ తిరిగి 100 శాతం ఓటర్ల వివరాలను పరిశీలించి తప్పులు లేని పారదర్శకమైన ఓటర్ల జాబితాను సిద్ధం చేయాలన్నారు. ఈ ప్రక్రియలో రాజకీయ పార్టీలు బూత్ స్థాయి ఏజెంట్లను భాగస్వామ్యం చేయాలన్నారు. జిల్లాలో ఇప్పటివరకు అన్ని రకాల ఫార్మ్ 6,7,8 లకు సంబంధించి 1,20,078 దరఖాస్తులు స్వీకరించామని పెండింగులో వున్న 68,954 ఫార్మ్ లను పకడ్బందీ ఇంటి పరిశీలన చేయాలన్నారు. ఒక పోలింగ్ స్టేషన్ లో 2 శాతం ఓట్ల తొలగింపులు, 4 శాతం ఓట్ల చేర్పులు ఉంటే ఈఆర్ఓలు నిశితంగా పరిశీలించి ఇందుకు సంబంధించిన కారణాలను పేర్కొనాలన్నారు. ఓట్ల తొలగింపుకు సెప్టెంబర్ 2 లోపు నివేదికలు ఇవ్వాలని కలెక్టర్ ఆదేశించారు. ఎన్జీవోస్ కాలనీ, రైతునగర్ లలో డబుల్ ఓట్లు ఉన్నట్లు రాజకీయ పక్షాలు లేవనెత్తిన నేపథ్యంలో పూర్తిస్థాయిలో విచారించాలని కలెక్టర్ సంబంధిత ఈఆర్వో, ఏఈఆర్వోలను ఆదేశించారు. జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ జాబితాలో ఓటర్లను ఏ కారణం చేత తొలగిస్తున్నమో సంబంధిత వివరాలను బియల్ఓల దగ్గర నుండి తీసుకొని స్పష్టంగా పేర్కొనాలన్నారు. ఎన్నికలకు సంబంధించి భౌతికంగా అన్ని రికార్డులు మైంటైన్ చేయాలని ఈఆర్వో, ఏఈఆర్వోలను ఆదేశించారు.

రాహుల్ గాంధీని ప్రధాని చేయడమే మన లక్ష్యం

- జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు ఎం సుధాకర్ బాబు

కర్నూలు, ఆగస్టు 30, మనం న్యూస్ : వచ్చే సార్వత్రిక ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీని అత్యధిక మెజార్టీతో గెలిపించి రాహుల్ గాంధీని ప్రధాని చేయడమే ప్రతి కార్యకర్త లక్ష్యమని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు ఎం సుధాకర్ బాబు బుధవారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన మంత్రాలయం నియోజకవర్గం పెద్దకడబూరు,కోసిగి మండలాల నుంచి తెలుగుదేశం, వైసిపి పార్టీల నుంచి టి. మల్లేష్ మరియు లోకేష్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన సందర్భంగా వారిని ఉద్దేశించి ప్రసంగించారు. ముందుగా వారికి కాంగ్రెస్ కండువాలు వేసి పార్టీలోనికి ఆహ్వానించారు. అనంతరం మంత్రాలయం నియోజకవర్గ ఇన్చార్జి కే బాబురావు సూచన మేరకు ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గిడుగు రుద్రరాజు ఆదేశాల మేరకు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు యం. సుధాకర్ బాబు మంత్రాలయం నియోజకవర్గ వర్కింగ్ కమిటీ ప్రెసిడెంట్‌గా టి. లోకేష్‌ని, పెద్దకడబూరు మండల కాంగ్రెస్ అధ్యక్షులుగా బి. ఆనందరాజుని నియమించి వారికి ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. నూతనంగా పదవులు చేపట్టిన వారు యం. సుధాకర్ బాబుకి కే. బాబురావుకి మర్యాదపూర్వకంగా పూలమాలతో సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ మా మీద నమ్మకంతో మాకు పదవులు ఇచ్చినందుకు ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గిడుగు రుద్రరాజుకి మరియు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు ఎం సుధాకర్ బాబుకి మంత్రాలయం ఇన్చార్జి కే. బాబురావుకి కతజ్ఞతలు తెలియ జేస్తున్నామని కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి పని చేస్తామని మంత్రాలయం నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపునకు కషిచేసి రాహుల్ గాంధీ ని ప్రధాని చేయడమే లక్ష్యంగా పని చేస్తామని హామీ ఇచ్చారు. పార్టీలో చేరిన వారు బి ఆనందరాజు జయ లక్ష్మన్న ఇమ్మానియేల్ బిఆర్ ఆంజనేయ ఎం లాజర్ ఎస్ బాబు కే మల్లేష్ బి భాష పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో మంత్రాలయం ఇన్చార్జ్ కె.బాబురావు ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు ఎన్ సి హెచ్ బజారన్న ఓబీసీ సెల్ కోసిగి జిలాని మైనార్టీ సెల్ సిటీ అధ్యక్షులు షేక్ ఖాజా హుస్సేన్ మహిళ కాంగ్రెస్ సిటీ అధ్యక్షురాలు ఎస్ ప్రమీల డిసిసి కార్యదర్శి ఏజాస్ మొదలగు మొదలగు వారు పాల్గొన్నారు.

అక్రమాలు చేయాలంటే తెలుగుదేశం పార్టీ నాయకులకే సాధ్యం

- ఎమ్మెల్యే బాలనాగిరెడ్డిపై టీడీపీ నాయకులు చేసిన ఆరోపణలు పచ్చి అబద్ధం
- మైనింగ్, విజిలెన్స్ అధికారుల ఆధ్వర్యంలో ఇసుక రీచ్ ఉంటుంది.
- నియోజకవర్గం అభివద్ధే ఎమ్మెల్యే ధ్యేయం

కోసిగి, ఆగస్టు 30, (మనం న్యూస్) : మంత్రాలయం ఎమ్మెల్యే బాలనాగిరెడ్డిపై టీడీపీ ఇంఛార్జ్ తిక్కరెడ్డి మరియు టీడీపీ నాయకులు చేస్తున్న ఆరోపణల్లో ఎటువంటి వాస్తవం లేదని,పచ్చి అబద్ధమని కోసిగి మండలం వైసీపీ నాయకులు బెట్టప్ప గౌడ్, శ్రీనివాసరెడ్డి, లవకుశ ఈరన్న, మహంతేస్ స్వామి, నాగరాజు తదితరులు మండి పడ్డారు.బుదవారం నాడు వారు కోసిగిలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టీడీపీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు రాష్ట్రంలో ఇసుక రీచ్‌ల దగ్గర టీడీపీ నాయకులు నిరసన తెలపడం జరిగింది.ఇందులోభాగంగా మంత్రాలయం నియోజకవర్గ ము పరిధిలోని పాతగుడికాంబలి దగ్గర గల ఇసుక రిచ్‌ను టీడీపీ నాయకులు సందర్శించి నిరసన తెలపడం జరిగింది.ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే బాలనాగి రెడ్డి అక్రమంగా ఇసుకను అమ్ముకుంటు కోట్లు గడిస్తున్నదని, అలాగే ముఖ్యమంత్రి జగన్ కూడా కోట్ల రూపాయలు ఇస్తున్నాడని ఆరోపించడం జరిగిందన్నారు. పచ్చ కామెర్లు ఉన్న వానికి అంతా పచ్చగానే కనిపిస్తుందనట్లు,టీడీపీ ప్రభుత్వంలో ఇసుకను అమ్ముకొని కోట్లు గడించిన నాయకులకు అలాగే కనిపిస్తుందని ఎద్దేవా చేశారు.వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఇసుక రావాణకు సంబంధించి ప్రభుత్వం ఒక పాలసీ తెచ్చిందని, అపాలసిని విజిలెన్స్, మైనింగ్ అధికారుల అధీనం లో ఉంటుందని వారు అన్నారు.ఇందులో ఎటువంటి రాజకీయ, జోక్యం కాని, ఎమ్మెల్యేలు అధికారం చెలాయించడం ఉండదన్నారు. ఎటువంటి ఆధారాలు లేకుండా ప్రజలను తప్పుదారి పట్టించేందుకే టీడీపీ నాయకులు ఇసుక వ్యాపారంలో బాలనాగిరెడ్డి కోట్లు గడిస్తున్నాడని దిక్కు మాలిన ఆరోపణలు చేస్తున్నడన్నారు. ఎమ్మెల్యే కుటుంబం అంతా తరతరాలుగా ప్రజా సేవకే అంకితమైన కుటుంబమని,ఒకే తల్లికి పుట్టిన బిడ్డలు ఐదుమందిలో ముగ్గురు ఎమ్మెల్యే లుకాగా, ఒకరు ఎమ్మెల్సీ, మరొకరు టీటీడీ దేవాలయం సభ్యులుగా ఉన్నారన్నారు. మంత్రాలయం అభివద్ధి కోసం నిరంతరం కషి చేసి వ్యక్తి ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి అని ప్రజల అభిమానం ఉన్నంత వరకు భీమా కుటుంబాన్ని ఎవరు ఏమిచేయలేరని, 2024 ఎన్నికల్లో సైతం బాలనాగిరెడ్డి భారీ మెజార్టీతో గెలువనున్నారన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఆర్మీ జవాన్ మృతి

దేవనకొండ,ఆగస్టు 30, మనం న్యూస్ : పెళ్లికి వెళ్లి స్వగహానికి వస్తుండగా ఆర్మీ జవాన్ రోడ్డు ప్రమాదంలో మత్యువు కబలించింది ఈ ఘటన దేవనకొండ మండలంలో చోటుచేసుకుంది. మంగళవారం రాత్రి ఆర్మీ జవాన్ నరేష్ దేవనకొండ కు వస్తుండగా మద్దికేర సమీపంలో రెండు బైకులు ఎదురెదురుగా ఢీకొన్న ఘటనలో ఆర్మీ జవాన్ మతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

నగర పంచాయతీలో సర్వసభ్య సమావేశం

- పట్టణంలో జరుగుతున్న అభివద్ధి తెలిపిన చైర్మన్ సిహెచ్ చలం రెడ్డి

బేతంచర్ల,ఆగస్టు 30, మనం న్యూస్ : నగర పంచాయతీ కార్యాలయంలో సర్వసభ్య సమావేశం నగర పంచాయతీ కమిషనర్ రమేష్ బాబు నగర పంచాయతీ చైర్మన్ సిహెచ్ చలం రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు పట్టణంలో జరుగుతున్న అభివద్ధి పనులు పై 20 వార్డుల కౌన్సిలర్లతో సమీక్ష నిర్వహించారు రాష్ట్రం ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి కోట్లతో పట్టణంలో అభివద్ధి పనులు చేస్తున్నారని తెలిపారు ప్రజలకు అవసరమైన నీరు అంది ఇవ్వడానికి గోరకల్లు రిజర్వాయర్ నుండి పైపులైన్లు ద్వారా నీటినీ అంది ఇవ్వడానికి కోట్లతో పనులు చేస్తున్నారని త్వరలో ప్రజలకు ఇంటింటికి కొళాయి ఏర్పాటు చేస్తామని అన్నారు ఈ సమావేశంలో కౌన్సిలర్లు సిబ్బంది ఇంజనీరింగ్ అసిస్టెంట్ టౌన్ ప్లానింగ్ అంజాద్ సీనియర్ అసిస్టెంట్ మల్లికార్జున మెప్మా శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

నారాయణ స్కూల్‌లో ఘనంగా రాఖీ పండుగ వేడుకలు

కర్నూలు, ఆగస్టు 30, మనం న్యూస్: రాఖీ పౌర్ణమిని పురస్కరించుకుని స్థానిక మాధవ నగర్‌లోని నారాయణ పాఠశాలలో ఎజిఎం రమేష్ కుమార్ ఆదేశాల మేరకు బుధవారం ప్రిన్సిపాల్ మహమ్మద్ అల్తాఫ్ అధ్వర్యంలో రక్షా బంధన్ పండుగను ఘనంగా నిర్వహించారు. ప్రాంతాల వారిగా పిలుచుకునే వేడుక అన్నాచెల్లెళ్లు లేదా అక్కాతమ్ముళ్ల మధ్యన ప్రేమా నురాగాలకు సూచకగా సంబరాలు చేసు కుంటారని ప్రిన్సిపాల్ తెలిపారు. ప్రేమకు సూచకంగా సోదరి కట్టే రాఖీ ప్రతిగా విద్యార్థులు అన్నా చెల్లెల్లు ప్రేమను తెలుపుకున్నారు. రక్షణ బంధగా అక్కా తమ్ముళ్ళు జరుపు కునే మెత్తరమైన పండుగ చెల్లి తన అన్నయ్య మెన్నత శిఖరాలకు ఎదగాలని కోరుకుంటూరని రాఖీ పండుగను జరుపుకుంటారని అన్నారు. కర్యక్రమంలో దుర్గాలక్ష్మి, వైస్ ప్రిన్సిపాల్ నాగేశ్వరి, రాధ పాల్గొన్నారు.

ప్రతి గడపలో సంతోషం ప్రతి గడపలో చిరునవ్వు

- ఎమ్మెల్యే హఫీజ్‌ఖాన్

కర్నూలు, ఆగస్టు 30, మనం న్యూస్ : బుధవారం సాయంత్రం 46వ వార్డ్ అశోక్ నగర్ పాలకొట్టాలు విధిల్లో 120వ సచివాలయం పరిధిలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో కర్నూలు ఎమ్మెల్యే హఫీజ్‌ఖాన్ పాల్గొని మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో ప్రతి గడపలో సంతోషం వెల్లివిరుస్తుందన్నారు. 46వ వార్డుల్లో మున్సిపల్, సచివాలయ సిబ్బందితో కలిసి గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అశోక్ నగర్, పాల కొట్టాల ప్రాంతంలో ఇంటింటికి వెళ్లి సమస్యలు అడిగి తెలుసుకున్నారు.వాటిని పరిష్కరించాలని అక్కడికక్కడే అధికారులకు ఆదేశించారు.పేదల బతుకుల్లో వెలుగు నింపేందుకు ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్ మోహన్ రెడ్డి ఎన్నో పథకాలు తీసుకొచ్చారని చెప్పారు. వీటిని సచివాలయ, వలంటీర్ వ్యవస్థల ద్వారా అర్హత ఉన్న ప్రతి గడపకు చేర్చామన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక 46వ వార్డ్ కార్పొరేటర్ వాసు, యూసుఫ్, భాస్కర్ రెడ్డి మల్లి, హసీనా, ఆంజనేయులు, చందు, సురేష్, దావూద్, మౌలాలి సజ్జద్, జహీర్, రషీద్ ఇంతియాజ్ ఖాతున్, సచివాలయం సిబ్బంది, వార్డ్ ముఖ్య నాయకులు, కన్వీనర్లుపాల్గొన్నారు.

శ్రీశైలంలో అన్నదానానికి రూ.లక్ష విరాళం

మంత్రాలయం, ఆగస్టు 30, మనం న్యూస్) : ప్రసిద్ధ శైవ క్షేత్రమైన శ్రీశైలం భ్రమరాంబికా మల్లికార్జున స్వామి ఆలయంలో అన్నదానం కొరకు ఎమ్మిగనూరుకు చెందిన భక్తులు పద్మిని మల్లికార్జున కుటుంబ సభ్యులు రూ. లక్షలు విరాళం చెక్కును ఆలయ అధికారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు వారికి స్వామి వారి ప్రసాదాలను అందించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే చక్రపాణి రెడ్డి, బోర్డు చైర్మన్ రెడ్డి వారి చక్రపాణి రెడ్డి, ఆలయ ఏఓ లవన్న, బోర్డు సభ్యులు మంత్రాలయం సుజాత శంకర్ తదితర సభ్యులు పాల్గొన్నారు.

ఆరాధన మహోత్సవాల సందర్భంగా..

- గవర్నర్ రాకకు భారీ బందోబస్తు

మంత్రాలయం, ఆగస్టు 30, (మనం న్యూస్): శ్రీ రాఘవేంద్ర స్వామి 352 వ సప్త ఆరాధన మెత్సవాలు సందర్భంగా భారీ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు ఎమ్మిగనూరు డీఎస్పీ సీతారామయ్య తెలిపారు. బుధవారం ఏర్పాటు చేసిన పోలీసుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, శ్రీ రాఘవేంద్ర స్వామి 352 వ సప్త ఆరాధన మెత్సవాలు పురస్కరించుకుని, నేడు (గురువారం) పూర్వారాధన సందర్భంగా, రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ వస్తున్నారని, ఆయన రాక సందర్భంగా, భక్తులు రద్దీ ధష్యా మంత్రాలయం నందు ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా 30.08.2023వ తేదీ నుండి, 02.09.2023వ తేదీ వరకు, మంత్రాలయం మీదుగా వెళ్ళేవారు ఈ రూట్ లలో తమ వాహనాలతో పాటు వెళ్ళి భక్తులకు, పోలీసులకు సహకరించవలసిందిగా కొరడమైనది. రాయచూరు వైపు నుండి ప్రయాణించు వారు తమ వాహనాలను మాధవరం నుండి వయా మాలపల్లి, కంభాలదీన్నే,జాలవాడి మీదగా ఎమ్మిగనూర్ కు వెళ్లవలెను. ఎమ్మిగనూరు వైపు నుండి ప్రయాణించే వారు తమ వాహనాలను కమిటీ సర్కిల్ నుండి వయా జాలవాడి,కంభాలదీన్నే మాలపల్లి, మీదగా రాయచూరుకు వెళ్లవలెను. రాయచూరు వైపు నుండి మంత్రాలయంకు వచ్చేవారు తమ వాహనాలను హెలిప్యాడు గ్రౌండ్ యందు పార్కింగ్ చేయవలెను. ఎమ్మిగనూర్ వైపు నుండి మంత్రాలయంకు వచ్చే వాహనాలను ఆర్టీసీ బస్ స్టాండ్, హైస్కూల్ గ్రౌండ్ యందు పార్కింగ్ చేయవలెను. నాగలదీన్నే వైపు నుండి మంత్రాలయంకు వచ్చే తమ వాహనాలను మఠం పార్కింగ్ స్థలం యందు పార్కింగ్ చేయవలెను. భక్తులు తమ వాహనాలను ఎట్టి పరిస్థితులలో మంత్రాలయం లోపలికి తీసుకొని రాకూడదు. మంత్రాలయం సర్కిల్ యందు వాహనాలను పార్కింగ్ చేయరాదు. మంత్రాలయం ఆరాధన సందర్భంగా ఆం.ప్ర, గవర్నర్ బందోబస్త్ యొక్క సిబ్బంది వివరాలు ఇలా. కర్నూల్ జిల్లా సూపరింటెండెంట్ అయిన జి.కష్ణకాంత్, ఐపీఎస్ ఆదేశాల మేరకు, ఎమ్మిగనూర్ డీఎస్పీ సీతారామయ్య అధ్వర్యంలో, అడిషనల్ ఎస్పీ 1, డీఎస్పీ 4, సీఐలు 14, ఎస్సైలు 20,పోలీసులు 200,రె గార్డులు 100, ఆర్మీ 100, ఏపీ ఎస్పీ ఫోర్స్ 2 ప్లటూన్స్, బాంబ్ స్క్వాడ్ -2 టీమ్స్, డాగ్ స్క్వాడ్ 2 టీమ్స్, మొత్తం 500 మంది సిబ్బందితో భక్తులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా బందోబస్త్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.

శ్రీశైలంలో ట్రస్ట్ బోర్డు సమావేశం

శ్రీశైలం,ఆగస్టు 30, మనం న్యూస్ : శ్రీశైల దేవస్థానం పరిపాలన భవనంలో ఆలయ ట్రస్టు బోర్డు 18వ సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ సమావేశంలో 46 అంశాలు ప్రతిపాదించగా 36 అంశాలను ఆమోదించాం 10 అజెండాలు పెండింగ్లో పెట్టిన ఆలయ చైర్మన్ రెడ్డి వారి చక్రపారెడ్డి ఈ ట్రస్ట్ బోర్డు సమావేశంలో స్వామి అమ్మవారా ఆలయం వెనుక భాగాన ఉన్న మల్లమ్మ ఆలయం నుండి వేస్టేజీ వేసే డంపింగ్ యార్డ్ వరకు 4 కోట్లతో రోడ్ల నిర్మిస్తున్నామని, శ్రీశైలంలో ఆలయ పరిసరాల ప్రాంతాల్లో సిసి రోడ్ల నిర్మాణం కోసం 5 కోట్ల శాంక్షన్ చేశారు అలాగే శ్రీశైలానికి అనుసంధానమైన సిద్ధవటం టెంపుల్‌కి 40 లక్షల రూపాయలతో అభివద్ధి పనులు చేసి ఆలయాన్ని అభివద్ధి చేయాలని రెడ్డివారి చక్రపాణి రెడ్డి అన్నారు,శ్రీశైలంలో అడివిశాఖ నుంచి స్వాధీనం చేసుకున్న భూమి నుండి 1000 ఎకరాల్లో 150 ఏ గ్రేడ్ కాటేజీలు, 50 కమ్యూనిటీ సత్రాలు, మిగతా ప్రదేశాల్లో పార్కింగ్ ప్లేసులు, విశాలమైన రోడ్లు నిర్మిస్తామని అలాగే పాతాళ గంగ నుండి నీటినిపైకి తెచ్చేందుకు 2 కోట్ల 80 లక్షల రూపాయలను ప్రపోజ్ పెట్టాము త్వరలో అది కూడా శాంక్షన్ చేస్తామని అన్నారు, భక్తులు దర్శనానికి వెళ్లే క్యూలైన్లలో డొనేషన్ కౌంటర్ వద్ద స్టీల్ అండ్ బ్రాస్‌తో నిర్మించాలని 40 లక్షలు రూపాయలతో ఆమోదించామని, శ్రీశైలానికి 5 కిలోమీటర్ల దూరంలో ఉన్న హటకేశ్వరం ఆలయం వద్ద ఐదు లక్షలతో నూతనంగా వాటర్ ట్యాంక్‌ని నిర్మించేందుకు ఆమోదించామని ఆలయ చైర్మన్ రెడ్డి వారి చక్రపాణి రెడ్డి అన్నారు.

ఫాస్టెస్ట్ సెంచరీ క్లబ్‌లో ఇఫ్తికార్ అహ్మద్

మిగతా ముగ్గురు ఎవరంటే..?

ఆసియా కప్లో పాకిస్థాన్ బ్యాటర్ ఇఫ్తికార్ అహ్మద్ అరుదైన ఫీట్ సాధించాడు. ఈ టోర్నీలో వేగవంతమైన శతకం బాదిన నాలుగో క్రికెటర్గా రికార్డు సృష్టించాడు. జరిగిన ఆరంభ మ్యాచ్లో ఈ మిడిలార్డర్ బ్యాటర్ నేపాల్ బౌలర్లపై విరుచుకు పడ్డాడు. కేవలం 67 బంతుల్లోనే ఇఫ్తికార్ వందకు చేరువయ్యాడు. దాంతో, భారత మాజీ ఆల్రౌండర్ సురేశ్ రైనా తర్వాతి స్థానంలో నిలిచాడు. 2008లో పసికూన హాంకాంగ్పై రైనా 66 బంతుల్లో శతకం బాదాడు. ఈ టోర్నీలో వేగవంతమైన సెంచరీ రికార్డు పాక్ దిగ్గజ ఆల్రౌండర్ షాహిద్ ఆఫ్రీదీ పేరిట ఉంది. విధ్వంసక బ్యాటర్ అయిన ఆఫ్రీది 2010లో బంగ్లాదేశ్పై 53 బంతుల్లోనే వంద కొట్టాడు. ఇది అతడి కెరీర్లోని గొప్ప ఇన్నింగ్స్లో ఒకటిగా నిలిచిపోయింది. శ్రీలంక లెజెండ్ సనత్ జయసూర్య ఈ జాబితాలో రెండో స్థానంలో ఉన్నాడు. ఈ మాజీ లెఫ్ట్ హ్యాండర్ 2008లో బంగ్లాదేశ్పై 55 బంతుల్లో సెంచరీ సాధించాడు. ఆసియా కప్ ఆరంభ మ్యాచ్లో టాస్ గెలిచిన పాకిస్థాన్ బ్యాటింగ్ తీసుకుంది. నేపాల్ బౌలర్లను ఉతికారేసిన ఇఫ్తికార్ అహ్మద్ (109 నాటౌట్: 71 బంతుల్లో 11 ఫోర్లు, 4 సిక్సు) జట్టు భారీ స్కోర్ చేయడంలో కీలక పాత్ర పోషించాడు. కెప్టెన్ బాబర్ ఆజం(151 : 131 బంతుల్లో 14 ఫోర్లు, 4 సిక్సు)తో కలిసి 214 పరుగుల భాగస్వామ్యం నిర్మించాడు. దాంతో, నిర్ణీత ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 342 పరుగులు చేసింది.

మాజీ చాంపియన్ అరుదైన రికార్డు..

21 ఏళ్ల తర్వాత అతనొక్కడే

యూఎస్ ఓపెన్లో మాజీ చాంపియన్ స్టాన్ వావ్రింకా అరుదైన రికార్డు నెలకొల్పాడు. తొలి రౌండ్ విజయంతో 21 ఏళ్ల తర్వాత ఈ ఫీట్ సాధించిన తొలి ఆటగాడిగా నిలిచాడు. దాంతో 1992 తర్వాత ఈ టోర్నీలో గెలుపొందిన అతి పెద్ద వయస్కుడిగా వావ్రింక గుర్తింపు తెచ్చుకున్నాడు. ప్రస్తుతం అతడి వయసు 38 ఏళ్ల ఐదు నెలలు. 1992లో అమెరికా స్టార్ జిమ్మీ కొరన్స్ 40 ఏళ్ల వయసులో యూఎస్ ఓపెన్లో గెలిచాడు. ఆ తర్వాత అతను మళ్లీ ఈ టోర్నీలో ఆడలేదు. అప్పటి నుంచి ఇప్పటివరకూ ఎవరూ అతడి రికార్డు బ్రేక్ చేయలేదు. స్విట్జర్లాండ్కు చెందిన వావ్రింకా తొలి రౌండ్లో జపాన్ ఆటగాడు యొషిహిటో నిషియోకపై విజయం సాధించాడు.

పసికూనపై సెంచరీతో విరుచుకుపడిన పాక్ బ్యాటర్లు..

నేపాల్ ముందు కొండంత లక్ష్యం

ఆసియా కప్ ఆరంభ మ్యాచ్లో పాకిస్థాన్ భారీ స్కోర్ చేసింది. పసికూన నేపాల్ నిర్ణీత ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 342 పరుగులు చేసింది. కెప్టెన్ బాబర్ ఆజం(151 : 131 బంతుల్లో 14 ఫోర్లు, 4 సిక్సు), ఇఫ్తికార్ అహ్మద్(109 నాటౌట్ : 71 బంతుల్లో 11 ఫోర్లు, 4 సిక్సు) సెంచరీలతో కదం తొక్కారు. దాంతో, ఆతిథ్య జట్టు నేపాల్ ముందు కొండంత లక్ష్యాన్ని ఉంచింది. నేపాల్ బౌలర్లలో సోంపల్ కమీ ఒక్కడే రెండు వికెట్లు పడగొట్టాడు. టాస్ గెలిచిన బాబర్ మరో ఆలోచన లేకుండా బ్యాటింగ్ తీసుకున్నాడు. అయితే.. ఓపెనర్లు ఫఖర్ జమాన్(14), ఇమాముల్ హక్(5) వెంట వెంటనే ఔటయ్యారు. ఆ తర్వాత మహ్మద్ రిజ్వాన్తో జత కలిసిన బాబర్ స్కోర్ బోర్డును పరుగెత్తించాడు. అయితే.. 44 పరుగులు రిజ్వాన్ అనుకోకుండా రనౌటయ్యాడు.ఆ తర్వాత ఇఫ్తికార్ అహ్మద్(109 నాటౌట్)తో బాబర్ మరో కీలక భాగస్వామ్యం నిర్మించాడు. 42వ ఓవర్లో పాక్ కెప్టెన్ సెంచరీకి చేరువయ్యాడు. వన్డేల్లో 19వ శతకం సాధించిన బాబర్ వెస్టిండీస్ లెజెండ్ బ్రియాన్ లారా, శ్రీలంక వెటరన్ మహేల జయవర్దనే, ఆస్ట్రేలియా డాషింగ్ ఓపెనర్ డేవిడ్ వార్నర్తో సమానంగా నిలిచాడు. అంతేకాదు పాకిస్థాన్ తరపున వన్డేల్లో అత్యధిక సెంచరీలు బాదిన రెండో క్రికెటర్గా గుర్తింపు సాధించాడు. ప్రస్తుతానికి సయీద్ అన్వర్ 20 సెంచరీలతో అగ్ర స్థానంలో ఉన్నాడు.

రెచ్చిపోయిన ఈస్ట్ బెంగాల్ ఫ్యాన్స్..

ప్రత్యర్థి మద్దతుదారులపై ఇటుకలతో దాడి

డ్యూరాండ్ కప్లో కోల్కతాకు చెందిన ఈస్ట్ బెంగాల్ ఫుట్బాల్ క్లబ్ ఫ్యాన్స్ రెచ్చిపోయారు. నార్త్ ఈస్ట్ యునైటెడ్ ఫుట్బాల్ క్లబ్ అభిమానులపై ఇటుకలు విసిరేశారు. అంతేకాదు వాళ్లను ఉద్దేశిస్తూ జాతి వివక్ష పూరిత వ్యాఖ్యలు చేశారు. ఈస్ట్ బెంగాల్ ఫుట్బాల్ క్లబ్ సెమీఫైనల్లో విజయం సాధించిన అనంతరం ఈ సంఘటన జరిగింది. చివరి వరకు హోరాహోరీగా జరిగిన ఈ మ్యాచ్లో ఈస్ట్ బెంగాల్ జట్టు పెనాల్టీ షూటౌట్లో గెలుపొందింది. తమ క్లబ్ గెలవడంతో సంబురాల్లో మునిగిపోయిన ఫ్యాన్స్ ప్రత్యర్థి జట్టు అభిమానులపై దాడికి పాల్పడ్డారు. ఇటుకులు విసరడమే కాకుండా వాళ్లను జాతి వివక్షపూరిత పదాలతో దూషించారు. దాంతో, అక్కడి వాతావరణం ఒక్కసారిగా ఉద్రిక్తంగా మారింది. పరిస్థితిని గమనించిన పోలీసులు అప్రమత్తంగా వ్యవహరించి నార్త్ ఈస్ట్ క్లబ్ అభిమానులను అక్కడి నుంచి సురక్షితంగా బయటకు పంపించారు. అంతేకాదు ఆందోళనకు కారణమైన వాళ్లను అదుపులోకి తీసుకున్నారు. అయితే ఈ మొత్తం వ్యవహారానికి రాజా గుహ అనే ఈస్ట్ బెంగాల్ అభిమాని కారణమని తెలుస్తోంది. రెండో సెమీఫైనల్లో ఎఫ్సీ గోవా, మోహన్ బగన్ సూపర్ జెయింట్ జట్లు తలపడనున్నాయి.

గుడుంబా శంకర్ నాకు చాలా స్పెషల్..

రీ రిలీజ్‌పై హీరోయిన్ మీరాజాస్మిన్

సెప్టెంబర్ 2న పవన్ కల్యాణ్ పవన్ కల్యాణ్ పుట్టినరోజు జరిపేందుకు అభిమానులు రెడీ అవుతున్నారు. బర్త్ డే సందర్భంగా పవర్ స్టార్ కెరీర్లో స్పెషల్ సినిమాగా నిలిచిన గుడుంబా శంకర్ను రీరిలీజ్ చేస్తున్నారని తెలిసిందే. ఈ చిత్రం ఆగస్టు 31 న రీరిలీజ్ కాబోతుందని ఇప్పటికే నిర్మాత నాగబాబు వెల్లడించారు. తాజా అప్డేట్ ప్రకారం సెప్టెంబర్ 2 వరకు స్పెషల్ షోలు ఉండబోతున్నాయి. ఈ సందర్భంగా హీరోయిన్ మీరాజాస్మిన్ తన ఎక్జయిట్మెంట్ను అభిమానులతో షేర్ చేసుకుంది.'అందరికీ నమస్కారం.. మన పవన్ కల్యాణ్ బర్త్ డే సందర్భంగా గుడుంబా శంకర్ మూవీ రీరిలీజ్ చేస్తున్నారు. గుడుంబా శంకర్ నాకు చాలా ప్రత్యేకమైన సినిమా. పవన్ కల్యాణ్తో పనిచేయడం అద్భుతమైన అనుభవం. కామెడీ, సాంగ్స్ షూట్ చేసినప్పుడు చాలా ఎంజాయ్ చేశాం. చాలా సంతృప్తిగా ఉంది. ఇన్నేళ్ల తర్వాత కూడా మళ్లీ అంతే ప్రేమను అందిస్తున్నారు. 20 ఏండ్లు అవుతుందంటే ఇది నిజంగా నమ్మశక్యంగా అనిపించడం లేదు. అభిమానులందరికీ ధన్యవాదాలు. ఆగస్టు 31న నిర్మాత నాగబాబు, డైరెక్టర్ వీరశంకర్, చిత్రయూనిట్ అందరికీ మంచి విజయాన్ని అందించాలని ఆశిస్తున్నా.

మనం సినిమా
manamcinema

'సైంధవ్' లో ఆర్య ఫస్ట్ లుక్ రివీల్



టాలీవుడ్ స్టార్ నటుల్లో ఒకరైన విక్టరీ వెంకటేష్ హీరోగా యువ దర్శకుడు శైలేష్ కొలను దర్శకత్వంలో తెరకెక్కుతున్న లేటెస్ట్ థ్రిల్లింగ్ యాక్షన్ ఎంటర్టైనర్ మూవీ సైంధవ్. ప్రారంభం నాటి నుండి అందరిలో భారీ అంచనాలు కలిగిన ఈ మూవీ వెంకటేష్ కెరీర్ 75వ మూవీ గా రూపొందుతుండగా దీనిని నిహారిక ఎంటర్టైన్మెంట్ బ్యానర్ పై వెంకట్ బోయిన్ పల్లి గ్రాండ్ లెవెల్లో పాన్ ఇండియన్ రేంజ్ లో నిర్మిస్తున్నారు.అనౌన్స్ మెంట్ గ్లింప్స్ తో అందరినీ ఆకట్టుకున్న సైంధవ్ లో శ్రద్ధ శ్రీనాథ్ హీరోయిన్గా నటిస్తుండగా కీలక పాత్రల్లో రుహానీ శర్మ, ఆండ్రియా జెర్మియా, బాలీవుడ్ నటుడు నవాజుద్దీన్ సిద్దిఖీ నటిస్తున్నారు. అయితే మ్యాటర్ ఏమిటంటే ఈ మూవీలో ప్రధానమైన మానస్ పాత్రలో కోలీవుడ్ యువ నటుడు ఆర్య నటిస్తుండగా ఆయన ఫస్ట్ లుక్ ని నేడు మేకర్స్ రివీల్ చేసారు. చేతిలో గన్ పట్టుకుని పవర్ఫుల్ గా ఆర్య నడిచి వస్తున్న ఈ లుక్ అందరినీ ఆకట్టుకుంటోంది. కాగా ఈ మూవీని అన్ని కార్యక్రమాలు ముగించి డిసెంబర్ 22న గ్రాండ్ గా పలు భాషల ఆడియన్స్ ముందుకి తీసుకురానున్నారు.

తెలుగులోకి 'కాంతార' భామ

కాంతర ఇండియా మొత్తం ఆడింది. నిజమైన పాన్ ఇండియా సక్సెస్ ఆ మూవీదే. ఆ చిత్రంలో హీరోయిన్గా నటించిన సప్తమి గౌడని హీరోయిన్గా తీసుకోవాలని పలువురు తెలుగు దర్శకులు అనుకున్నారు. కానీ ఇప్పటివరకు కుదరలేదు. మొత్తానికి ఆ కన్నడ కస్తూరి ఇప్పుడు తెలుగులో ఒక సినిమా సైన్ చేసింది అని టాక్. నితిన్ హీరోగా ఇటీవలే 'తమ్ముడు' అనే చిత్రం లాంఛనంగా ప్రారంభం అయింది. ఇందులో ఈ భామ ఒక హీరోయిన్ గా నటించనుంది. అభినయానికి ప్రాధాన్యం ఉన్న పాత్ర కావడంతో ఆమెని తీసుకున్నారు అని అంటున్నారు. మెయిన్ హీరోయిన్ ఇంకా ఫైనల్ కాలేదంట.నితిన్ ప్రస్తుతం చాలా సినిమాలు చేస్తున్నాడు. కానీ తమ్ముడు సినిమా పవన్ కళ్యాణ్ చిత్రం టైటిల్ కావడంతో ఆసక్తి ఏర్పడింది.

నవ్వులు చిందిస్తోన్న మృణాల్ ఠాకూర్..

సీతారామంతో తెలుగు ప్రేక్షకులను ఫిదా చేసిన బ్యూటీ మృణాల్ ఠాకూర్. బాలీవుడ్ లోనూ తనకంటూ మంచి గుర్తింపు తెచ్చుకున్న మృణాల్ సోషల్ మీడియాలో ఎప్పుడూ యాక్టివ్ గా ఉంటుంది. ఈ మధ్యనే మృణాల్ మెర్సిడెస్-బెంజ్-ఎస్ క్లాస్ సెడాన్ లగ్జరీ కారును కొన్నట్లు తెలుస్తోంది. మామూలుగా ఈ కారును పెద్ద పెద్ద వ్యాపార వేత్తలు కొనుగోలు చేస్తారట. ఇక ఈ కారు ప్రత్యేకతల గురించి వస్తే.. ఇక మృణాల్ సినిమాల విషయానికి వస్తే.. సీతారామం సినిమా తర్వాత మృణాల్ తెలుగులో నాని సరసన 'హాయ్ నాన్న' అనే ప్యాన్ ఇండియా సినిమా చేస్తోంది. ఈ సినిమా డిసెంబర్ 21న గ్రాండ్గా విడుదల కానుంది. మరోవైపు విజయ్ దేవరకొండ, పరశురామ్ సినిమాలో కూడా ఈ భామనే హీరోయిన్గా నటిస్తోంది. ఈ రకంగా తెలుగులో వరుస అవకాశాలతో దూసుకుపోతుంది. మృణాలో తెలుగులో సీనియర్ హీరో నాగార్జున నటిస్తోన్న 'నా సామి రంగ'లో మృణాల్ నే హీరోయిన్గా తీసుకున్నట్టు సమాచారం. దీనిపై అధికారిక సమాచారం రావాల్సింది. ఈ సినిమాను విజయ్ బిన్ని డైరెక్ట్ చేస్తున్నారు. సీతా రామం సక్సెస్ తర్వాత మృణాల్ ఠాకూర్ రెమ్యునరేషన్ను డబుల్ చేశారని అయినా కూడా ఆఫర్స్ వస్తున్నాయని సమాచారం.



Printed and Published by VUPPARI RAMESH KUMAR on behalf of Navatharam Publications Private Limited, Printed at Akshara Printers, Jana chaitanya Colony, Plot No.47, Tiruchanoor Road, Tirupathi (AP), And Published at H.No. 23-3-46, 1st Floor, Katamaraju vari Veedhi, Amaravathi Road, Naidupet, Guntur (District), AP-522002. CHIEF EDITOR: VUPPARI RAMESH KUMAR. RNI Reg No.APTEL/2016/73939. Phone No.040-27819999. E-mail Id: editor@manamnews.com.